ఆగస్టు - 2019 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు





మున్సిపల్ సమస్యలపై మంత్రికి ప్రాతినిధ్యం ఇస్తున్న యుటిఎఫ్ మరియు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు



మున్సిపల్ సమస్యలపై డిఎంఎ కు ప్రాతినిధ్యం




ఎస్‌టిఎఫ్ఐ సెక్రటేరియేట్ జాతీయ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు షేక్ సాబ్జీ




యుటిఎఫ్ విస్తృత కార్యవర్గ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ

## ఎస్ఇఆర్‌టి సమావేశం



విద్యాశాఖామంత్రి ఆదిమూలపు సురేష్



పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం



ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు




యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి



ఇ.హెచ్.ఎస్. సిఇఓతో జెఏసి నాయకులు చర్చలు



విద్యా సంస్కరణల కమిటీ సమావేశంలో యుటిఎఫ్ నాయకత్వం

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

ఆగష్టు - 2019

సంపుటి-45 సంచిక : 08



సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు

ప్రధాన సంపాదకులు

పి.బాబురెడ్డి సంపాదకవర్గ సభ్యులు

షేక్ సాబ్జీ సంపాదకవర్గ సభ్యులు

కె.సంజీవరెడ్డి సంపాదకవర్గ సభ్యులు

యం.వెంకటేశ్వరరెడ్డి సంపాదకవర్గ సభ్యులు


ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 04 |
| పాఠశాల విద్య - జాతీయ విద్యా విధానం | - 05 |
| బడిని గుడిగా మార్చారు.... | - 07 |
| యుటియఫ్ ప్రస్తానం | - 09 |
| ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత భీమా పథకం | - 11 |
| జాతీయ ఉపాధ్యాయ ఉద్యమ నేతృత్వం | - 13 |
| పిడిఎఫ్ ప్రాతినిధ్యాలు | - 14 |
| ప్రాథమిక విద్యారంగం బలోపేతం కావాలి | - 15 |
| విద్యా విధానం - సంస్కరణలా?.... | - 17 |
| క్విట్ ఇండియా స్ఫూర్తితో .... | - 18 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 21 |
| సదస్సులు - సమావేశాలు | - 22 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 30 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 34 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

Union Bank online
A/c No.346402010025027
IFSC Code : UBIN0534641



ఐక్య ఉపాధ్యాయ

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి

గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 9494112533

: 0866-2973763

Website : www.aputf.org.

E-mail : ikyopadhyaya1975@gmail.com


# ఉద్యమ దిక్సూచి యుటియఫ్

ఆగష్టు మాసము పర్వదినాల మాసము. ఆగష్టు 10 యుటియఫ్, ఆగష్టు 12 ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవములు ఆగష్టు 15 భారత స్వాతంత్ర్య దినోత్సవం. ఈ మూడు వేడుకగా జరుపుకొనవలసినవి పర్వదినాలే.

ప్రాంతీయ అడ్డుగోడలను, మేనేజ్‌మెంట్ అంతరాలను, క్యాడర్ వైరుధ్యాలను బద్దలు కొట్టి అన్ని ప్రాంతాల, మేనేజ్‌మెంట్ల, అన్ని కేడర్లను సమైక్యపరుస్తూ చారిత్రక అవసరంగా 1974 ఆగష్టు 10న యుటియఫ్ ఆవిర్భవించింది. 45 సం॥లు నిండి 46వ సంవత్సరంలోకి అడుగిడింది. అమరజీవి చెన్నుపాటి ఆశయాల మార్గంలో ప్రయాణిస్తోంది. అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి వంటి మహనీయుల నేతృత్వంలో అగ్రగామి సంస్థగా రూపుదిద్దుకొంది. ఆవిర్భావంలోనే ఎమర్జెన్సీవంటి నిర్భంధాలను ఎదుర్కొని నిలబడిన ఈ సంస్థ సమస్యల పరిష్కారంలో పోరాట పంథాను ఏనాడూ వదలలేదు. ఈ ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్ళను అధిగమించింది. రీగ్రూపింగ్ స్కేల్స్, బదిలీలలో కౌన్సిలింగ్, అప్రెంటీస్ రద్దు వంటి విజయాలలో కీలకపాత్ర పోషించింది. ఈ క్రమంలో ఎన్నో సమరశీల పోరాటాలను నడిపింది. ఒంటరిగా పోరాటాలు చేస్తూనే, ఐక్య ఉద్యమాలను నిర్మించి, నడిపించడంలో అగ్రభాగాన నిలిచింది. వేర్పాటు ఉద్యమాలు జరిగిన సమయంలో కూడా సూత్రబద్ధమైన వైఖరితో ముందడుగు వేసింది. గత కొన్ని సంవత్సరాలుగా సిపిఎస్ రద్దుకోసం యుటియఫ్‌గా, ఫ్యాప్టోగా అనేక పోరాట కార్యక్రమాలను నిర్వహించింది. ఈ రాష్ట్రంలోని మెజార్టీ ఉపాధ్యాయ సంఘాలను ఒక త్రాటిపైకి తీసుకొచ్చి ఫ్యాప్టోగా పోరాటాలు నడపడంలో కీలకంగా వ్యవహరించింది.

ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టపరుస్తామనే ప్రభుత్వాల ప్రకటనలు కేవలం మాటలకే పరిమితమయ్యాయి. ఆర్భాటంగా పథకాలు ప్రకటించడం, బడ్జెట్ కేటాయించకపోవడం పరిపాటిగా మారింది. 'అమ్మఒడి'లాంటి పథకాలు ప్రభుత్వ విద్యారంగానికి సవాళ్ళు విసురుతున్నాయి. కార్పోరేట్ విద్యా సంస్థల పట్ల నియంత్రణ లేకుండాపోయింది. ఎయిడెడ్ విద్యా సంస్థలు నానాటికి కునారిల్లిపోతున్నాయి. వాటిపట్ల, వాటిలో చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రభుత్వాలు తీవ్ర వివక్షను ప్రదర్శిస్తున్నాయి. మున్సిపల్, పంచాయితీరాజ్, గురుకుల, ఆదర్శ పాఠశాలలలో అనేక సమస్యలు ఎన్ని ప్రభుత్వాలు మారినా పరిష్కారానికి నోచుకోవడం లేదు. నిరంతరం అనేక రకాలైన యాప్‌లతో ఉపాధ్యాయులు బోధనేతర కార్యక్రమాలవైపు నెట్టివేయబడుతున్నారు.

రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం 2000 ఆగష్టు 12న ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భవించింది. వివిధ రాష్ట్రాలలోని 17 సంఘాలతో కలిపి జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వ విద్యారంగ వ్యతిరేక విధానలను తిప్పికొట్టడంలో ప్రముఖపాత్ర పోషిస్తోంది.

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జాతీయ విద్యా విధానం ముసాయిదా లౌకిక వాద విలువలకు తిలోదకాలిచ్చే విధంగా ఉంది. కొన్ని సానుకూల అంశాలున్నా అనేక లోపభూయిష్ట మైన అంశాలు కూడా ఈ ముసాయిదాలో వున్నాయి.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 72 సం॥లు అయింది. భగత్‌సింగ్ లాంటి ఎందరో దేశభక్తుల త్యాగంతో స్వాతంత్ర్యం లభించింది. కాని ప్రస్తుత ప్రభుత్వాలు స్వాతంత్ర్య లక్ష్యాలవైపు పయనించడం లేదు. గమ్యంలేని పయనాన్ని సాగిస్తున్నాయి. 'మేకిన్ ఇండియా' వంటివి నినాదాలకే పరిమితమయ్యాయి. సావలంబన దిశగా పటిష్టమైన చర్యలు లేవు. మతతత్వ ధోరణులు పెచ్చు మీరుతున్నాయి. ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిచ్చి ఫెడరల్ వ్యవస్థకు తూట్లు పొడుస్తూ జమిలీ ఎన్నికలు తీసుకురావాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్రాలకు నిధుల కోసం కేంద్రం దయాదాక్షిణ్యాలమీద ఆధారపడే విధంగా వ్యవహరిస్తున్నారు.

ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణకు, దేశ సమగ్రతను కాపాడుకోటానికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి యుటియఫ్ బాధ్యతతో పనిచేస్తుంది. వాటిని కాపాడటంలో జరిగే ఉద్యమాలకు దిక్సూచిగా ఉంటుంది. యుటియఫ్ కార్యకర్తలందరూ ఈ కర్తవ్యంలో భాగస్వాములు కావాలని కోరుకుంటుంది. ☯

# జాతీయం అంతర్జాతీయం

### జాతీయ విద్యా విధానం డ్రాఫ్ట్‌పై అభ్యంతరాలు

ఇటీవల విడుదల చేసిన విద్యా విధానం డ్రాఫ్ట్ మీద దేశవ్యాప్తంగా మేధావులు, రాజకీయ పార్టీలు అనేక అభ్యంతరాలను, ఆందోళనలను వ్యక్తం చేస్తున్నాయి. 77వేల లేఖలు ఇప్పటికే డ్రాఫ్ట్ కమిటీకి అందినట్లు సమాచారం. 1986 తర్వాత 33 ఏళ్ల కు ప్రకటించిన జాతీయ విద్యా విధానం డ్రాఫ్టు నీతి వాక్యాల వల్లింపుగా ఉందే తప్ప,గత జాతీయ విద్యా విధానం విజయాలని, వైఫల్యాల్ని ఏ మాత్రం సమీక్ష చేయలేదు. 30 కోట్ల నిరక్షరాస్యులున్న నేటిస్థితిలో నేషనల్ లిటరసీ మిషన్ (NLM) ఏం చేసింది, ఏం చేయలేదు గాని 2009 నుండి అమలులోకి వచ్చిన విద్యాహక్కు చట్టం గురించిగాని నేషనల్ కరిక్యులం ఫ్రేమ్ వర్క్ గురించి గానీ ఏ సమీక్షా లేదు. అనేక సర్వేలు, సంస్థలు కోడై కూస్తున్న నాసిరకం చదువుల పట్ల దానికి గల కారణాలు పట్ల రివ్యూ చేసింది కూడా ఏమీలేదు.

స్కూళ్ల అనుసంధానంతో ఒక లక్ష 50 వేలు స్కూళ్లు అదృశ్యం కానున్నాయి. 30 లోపు విద్యార్థులు ఉన్న స్కూళ్లను విలీనం చేయడం వల్ల దేశంలో 60 శాతం గ్రామాల్లో స్కూళ్లే ఉండవని ఆందోళన వ్యక్తమవుతోంది. డ్రాపౌట్లకు పరిష్కారం సామాజిక ఆర్థిక కారణాలను, బడి పరిస్థితులను చక్కదిద్దడం కాకుండా PEER TEACHER (క్లాసులో తెలివిగా ఉన్న పిల్లవాడిని టీచరుగా) PARA TEACHER (గ్రామంలో ఉన్న వారిని నియమించు కోవడం)తో పరిష్కరించుకోవాలని డ్రాఫ్ట్ చెబుతోంది. స్కూళ్ల బహుళత్వం ప్రతిపాదన వల్ల మతతత్వ సంస్థలు, కార్పొరేట్ సంస్థలు నడిపే స్కూళ్లు అవతరించబోతున్నాయి. ఫిబ్రవరి 19న కేంద్ర ప్రభుత్వం రాందేవ్ కు సంబంధించిన భారతీయ శిక్ష బోర్డు (BSB) కు అనుమతి ఇవ్వడం ఈ ప్రతిపాదనలో భాగమా? 1968 జాతీయ విద్యా విధానం త్రిభాషా విధానం సెకండరీ స్థాయి నుండి ప్రతిపాదిస్తే, ఈ డ్రాఫ్టు ఫౌండేషన్ కోర్సు నుంచే ఉండాలంటోంది. ప్రతిభ ఆధారిత ప్రమోషన్ల ప్రతిపాదన టీచర్లకు కష్టకాలమే. రాష్ట్రీయ శిక్షా అయోగ్ (RSA) ద్వారా విద్యలో ఫెడరల్ లక్షణాన్ని తొలగించి పాలసీ నిర్ణయాల్లో కేంద్ర ఆధిపత్యం ఈ నూతన విద్యావిధానం ద్వారా రానున్నదని ఆందోళన వ్యక్తం అవుతోంది.

### లేఖల యుద్ధం

జైశ్రీరామ్ ఇప్పుడు యుద్ధ నినాదం గా ఉందంటూ జూలై 23న 49మంది సెలబ్రిటీలు ప్రధానమంత్రికి లేఖ రాశారు. అందులో అపర్ణాసేన్, ఆదూరు గోపాలకృష్ణ, అనురాగ్ కశ్యప్, మణిరత్నం, కొంకణాసేన్ శర్మ, రామచంద్ర గుహ, ఆశిష్ నంది, బినాయక్ సీన్ తదితరులు ఉన్నారు. "ముస్లింలు, దళితులు, మైనార్టీలను కొట్టి చంపడాన్ని వెంటనే ఆపాలి. ప్రధాని గారూ! మీరు పార్ల మెంటులో కొట్టి చంపడం గురించి విమర్శిస్తున్నారు. అది చాలదు. ఈ అఘాయిత్యాల మీద మీరు ఏ చర్య గైకొన్నారు. భిన్న స్వరం లేని ప్రజా స్వామ్యం ఉండదు. ప్రభుత్వాన్ని విమర్శించే వారిని దేశద్రోహులుగా,



**సిహెచ్.శ్రీహరి**
రాష్ట్ర కార్యదర్శి

అర్బన్ నక్సల్స్ గా ముద్రవేయడం తగదు" అంటూ లేఖ రాశారు." "మతవిద్వేష నేరాల్లో 2009-18 మధ్యకాలంలో 91 మంది చనిపోగా 579 మంది గాయపడ్డారు. ఈ నేరాల్లో 90 శాతం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగినవే" అంటూ ఈ లేఖలో ప్రస్తావించారు.

ఈ లేఖ రాసిన వారిపై కేసులు నమోదయ్యాయి. కంగనా రౌనత్,ప్రసూన్ జోషి తదితరులు 62 మందితో 49 మంది రాసిన లేఖకు కౌంటర్ గా మరొక లేఖ విడుదలైంది. సెలబ్రిటీల పేరుతో 49 మంది అంతర్జాతీయంగా దేశ పరువును దిగజారుస్తున్నారు అంటూ వీరు పేర్కొన్నారు. తమకు తాము సంస్కృతి పరిరక్షకుల మంటూ చెప్పుకునే వారు చేస్తున్న పని ఇది అని విమర్శించారు.

### ప్రైవేట్ పర్వం - రైల్వేలు

నీతి అయోగ్ వందరోజుల ప్రణాళికలో భాగంగా 46 ప్రభుత్వరంగ సంస్థలని అమ్మడమో లేదా మూసేయడమో చేయాలని ప్రకటించింది. ఇందులో ప్రధానమైనది రైల్వే వ్యవస్థ కాబోతున్నది. రైల్వే మంత్రిత్వ శాఖ వంద రోజుల్లో ప్రైవేట్ ప్యాసింజర్ రైలు నడుస్తాయి అంటూ ప్రకటించడం దీనికి సంకేతం. ముఖ్యమైన నగరాలను కలుపుతూ రద్దీగా ఉన్న రూట్లలో ఇవి నడవ పోతున్నాయి. రాజధాని, శతాబ్ది ఎక్స్ ప్రెస్ లను ప్రైవేట్ ఆపరేటర్లకు అందివ్వడానికి త్వరలో టెండర్లు పిలవ బోతున్నారు. గత ప్రభుత్వ హయాంలోనే కొన్ని రైల్వేస్టేషన్ల ను ప్రైవేట్ పార్టీలకి అప్పగించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా ప్రొడక్షన్ యూనిట్లను, వర్క్ షాప్ లను కూడా ప్రవేట్ కంపెనీలకు ఇవ్వడానికి కసరత్తులు మొదలైనాయి.

69,182 కిలోమీటర్ల నెట్వర్క్‌తో దేశం నలుమూలల ప్రజలను కలిపే, తక్కువ ఖర్చు రవాణా సౌకర్యంగా పేద ప్రజలకి ఆసరాగా ఉండే ఇండియన్ రైల్వేస్ ను సర్వనాశనం చేయబోతు న్నారు. రైల్వేస్ ప్రైవేట్ వాళ్ళ చేతుల్లో కి వెళితే వృద్ధులు, పేద ప్రజలు ఇబ్బందులు పడతారు. ఫ్రాన్స్ లాంటి యూరప్ దేశాల్లో రైల్వేలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నాయి. ప్రవేట్ కప్పగించిన బ్రిటన్లో రైల్వేలను ప్రభుత్వమే నడపాలని 77 శాతం మంది ప్రజానీకం ఆ దేశ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాయబరేలీ కోచ్ ఫ్యాక్టరీ, వారణాసి లోకోమోటివ్ వర్క్ షాప్ కార్మికులు కార్పొరేటీకరణ కు వ్యతిరేకంగా సమ్మెలు చేస్తున్నారు.

# పాఠశాల విద్య
# జాతీయ విద్యా విధానం ముసాయిదా




**ప్రొ॥ సచ్చిదానంద సిన్హా**
(సంక్షిప్త అనుసరణ )
(వ్యాసకర్త జెఎన్‌యు ఆచార్యులు)


**ఇప్పుడీ 'జాతీయ విద్యా విధాన ముసాయిదా' ఆ అంతరాలను తగ్గించడం పోయి మరింత పెంచే దిశగా సిఫార్సులు చేసింది. అతి కొద్దిమంది 'సమర్థులు', 'రోబో'లను తయారు చేసే వారుగా తయారవుతారు. చాలా ఎక్కువ మంది చౌకగా ప్రపంచ మార్కెట్లో అమ్ముడు పోయే శ్రామికులుగా శిక్షణ పొందుతారు! విద్యా హక్కు చట్టాన్ని పునఃసమీక్ష చేయాలని కూడా ఈ ముసాయిదా చెప్తోంది. ఆ చట్టంలో ఉన్న పరిమిత హక్కులు సైతం నీరుగార్చడమే జరుగుతుంది తప్ప అందుకు భిన్నంగా జరుగుతుందని ఆశించలేము.**

జా జాతీయ విద్యా విధానం ముసాయిదా పాఠశాలల విద్యకు సంబంధించి చేసిన ప్రతిపాదనలలో ముఖ్యమైనది ఇది. ప్రస్తుతం అమలులో ఉన్న 10+2 విధానం స్థానంలో 5+3+3+4 విధానాన్ని ప్రవేశ పెట్టాలి. ఇప్పుడు 5 సంవత్సరాల ప్రాథమిక విద్య, మూడేళ్ల మాధ్యమిక విద్య, రెండేళ్ల సెకండరీ విద్య, మరో రెండేళ్ల హయ్యర్ సెకండరీ విద్య మొత్తం 12 సంవత్సరాలు అమలులో వుంది. దీనికి బదులు ప్రతిపాదిస్తున్న కొత్త విధానంలో మొదటి అయిదేళ్ల లోనూ మూడేళ్ల ప్రీ-ప్రైమరీ చదువు, రెండేళ్ల ప్రాథమిక విద్య కలిసి వుంటాయి. తర్వాత మూడేళ్లలో మిగిలిన 3,4,5 తరగతులు, ఆ తర్వాత మూడేళ్ల మాధ్యమిక విద్య (6,7,8 తరగతులు) ఉంటాయి. చివరి నాలుగేళ్లూ కలిసి సెకండరీ విద్యగా ఉంటాయి. 10వ తరగతికి, 12వ తరగతికి బోర్డు పరీక్షలు ఉంటాయి.

హయ్యర్ సెకండరీ స్థాయిలో (ఇంటర్) ఇప్పుడు సైన్స్, ఆర్ట్స్, కామర్స్-ఇలా వేరు వేరు గ్రూపులు ఉన్నాయి. కొత్త ప్రతిపాదనలో ఇలా విడివిడిగా గ్రూపులు ఉండవు. అన్నీ కలగలిసే వుంటాయి. అదనంగా ఆరో తరగతి నుండీ వొకేషనల్ సబ్జెక్టులు, రకరకాల వృత్తి నైపుణ్య శిక్షణ కూడా ఉంటాయి.

ప్రీ ప్రైమరీ దశలో చదువు అనే ప్రతిపాదన స్వాగతించదగ్గది. ప్రైవేటు విద్యా సంస్థల్లో కిండర్ గార్టెన్, ఎల్‌కెజి, యుకెజి పేర్లతో ఇది అమలులో వుంది. ప్రభుత్వ రంగంలో అంగన్‌వాడీ వ్యవస్థ ఉండడంతో ఈ ప్రీ-ప్రైమరీ చదువు విషయంలో ముందడుగు పడలేదు. అయితే ఇప్పుడు అంగన్వాడీ సెంటర్లను ప్రైమరీ స్కూళ్లల్లో విలీనం చేస్తారా లేక, ఒకటి, రెండు తరగతులను అంగన్‌వాడీలకు బదలాయిస్తారా అన్న విషయంలో ముసాయిదా స్పష్టంగా ఏమీ చెప్పలేదు. నా అభిప్రాయంలో అంగన్‌వాడీ సెంటర్లను ప్రైమరీ పాఠశాలలో విలీనం చేయడమే సరైన చర్య అవుతుంది. ఏదిఏమైనా ఇటువంటి ముఖ్యమైన ప్రతిపాదనను ఏవిధంగా ఆచరణలోకి తేవాలనే విషయంలో ముసాయిదా రూపకర్తలకు స్పష్టత లేకపోవడం శోచనీయం.

### స్కూళ్ల మూసివేత

పాఠశాల విద్యా రంగాన్ని విస్తరింప జేయాలని, బలోపేతం చేయాలని, ఇందుకు అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని ముసాయిదా లో పేర్కొన్నారు. అయితే అదే సమయంలో 30 మంది కంటే తక్కువ మంది విద్యార్థు లుండే పాఠశాలలను మూసివేసి సమీపంలో ఉండే పెద్ద స్కూళ్లతో విలీనం చెయ్యాలని ఇందులో సూచించారు. దీని లోతు పాతులను మనం చూడాల్సి వుంది.

పాఠశాల విద్యకు సంబంధించి క్రోడీకరించ బడిన జిల్లా వారీ సమాచారాన్ని గనుక పరిశీలిస్తే దేశం మొత్తం మీద ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో 30 మంది కంటే తక్కువ విద్యార్థులున్నవి ఏకంగా 40 శాతం ఉన్నాయి. ఒకే గ్రామంలో 30 మంది కంటే తక్కువ మంది ఉన్న స్కూళ్లు రెండు గాని, మూడు గాని ఉంటే వాటిని విలీనం చేసి ఒక స్కూలుగా నడపవచ్చును. అయితే ఆ గ్రామంలో సామాజిక వివక్షత, అంతరాలు ఏ మోతాదులో ఉన్నాయనేది కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి వుంటుంది.

ఇంకో కోణం నుంచి కూడా మనం పరిశీలించాల్సి వుంటుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 2000 మంది లోపు జనాభా వున్న గ్రామాలు దేశంలో 70 శాతం. వెయ్యి లోపు జనాభా ఉన్నవి 59.5 శాతం. 500 లోపు ఉన్నవి 37.5 శాతం. 30 మంది లోపు పిల్లలు ఉన్న స్కూళ్లను గనుక మూసేస్తే దాదాపు 60 శాతం గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలే లేకుండా పోతాయి. 3 నుండి 8 ఏళ్ల వయస్సు పిల్లలు జనాభాలో 12 శాతం ఉన్నారు. వెయ్యి జనాభా ఉంటే స్కూలుకు సరిపడా పిల్లలు ఉంటారు. అయితే చిన్న సంఖ్యలో జనాభా వుండే గ్రామాల మాటేంటి? ఇవన్నీ కొండల్లో, మారుమూల ప్రాంతాలలో గిరిజన ప్రాంతంలో ఉండేవే. ఎటువంటి రవాణా సౌకర్యానికీ నోచుకోనివే ఎక్కువ. ఈ ప్రాంతాల్లో స్కూలుకు 30 మంది పిల్లలు ఉండరు. ముసాయిదా చెప్పినట్లు ఈ స్కూళ్లను మూసేస్తే పక్క ఊరికి పంపడం కూడా సాధ్యం కాదు. అంటే ఎవరికి చదువు అత్యంత అవశ్యమో ఆ వెనకబడిన ప్రాంతాల, తరగతుల పిల్లలకు చదువు లేకుండా చేయడమే!

### బోధనలో నాణ్యత

బోధనలో నాణ్యత పెరగాలని ముసాయిదా చెప్తోంది. మంచిదే. ఈ మాటనే కొఠారి కమిషన్ చెప్పింది. 1986 విద్యా విధానమూ చెప్పింది. అయితే బోధనలో నాణ్యత ఎందుకు కొరవడుతోందో ఆ కారణాల జోలికి మాత్రం ముసాయిదా పోలేదు. చిన్న స్కూళ్లను మూసెయ్యాలన్న యావే తప్ప మన ప్రాథమిక పాఠశాలల్లో మూడింట రెండొంతుల్లో టీచర్ల సంఖ్య స్కూలుకు 3 కంటే తక్కువగా ఉందన్న వాస్తవాన్ని ముసాయిదా పట్టించుకోలేదు.

ఒక ప్రైవేటు ప్రైమరీ స్కూలులో సగటున 8 మంది టీచర్లు

ఉన్నారు. అప్పర్ ప్రైమరీ స్కూలులో ప్రైమరీతో కలిపి సగటున 12 మంది ఉన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో టీచర్ల సంఖ్య కన్నా ఇది చాలా ఎక్కువ. ప్రభుత్వ స్కూళ్లలో ఏకోపాధ్యాయ స్కూళ్లలోను, ఇద్దరే టీచర్లు ఉన్న స్కూళ్లలోను పిల్లల హాజరు శాతం తక్కువగా ఉంటోంది. అదే ముగ్గురు, ఆపైన గనుక టీచర్లు ఉంటే పిల్లల హాజరు శాతం మెరుగ్గా ఉంటోంది. దీనినిబట్టి తగినంత సంఖ్యలో టీచర్లను నియమించడం బోధనా నాణ్యతలో మొదటి చర్య అని అర్థం కావడం లేదా?

నేను 2010లో పంజాబ్ లోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లను పరిశీలించినపుడు మెరుగైన మౌలిక వసతులు, ఆరుగురు కన్నా ఎక్కువ మంది టీచర్లు ఉన్న ప్రైవేటు స్కూలు కంటే అయిదుగురు టీచర్లున్న ప్రభుత్వ స్కూళ్లల్లో బోధనా నాణ్యత మెరుగ్గా ఉండడం గమనించాను. కనుక ఈ అంశాన్ని దాటవెయ్యకూడదు.

**డిటెన్షన్ పాలసీ**

విద్యా హక్కు చట్టం ప్రకారం 10వ తరగతి వరకూ డిటెన్షన్ ఉండకూడదు. అయితే ఈ ముసాయిదా మాత్రం 3,5,8వ తరగతులలో విద్యార్థుల స్థాయిని గణించే పరీక్షలను నిర్వహించాలని ప్రతిపాదిస్తోంది. ప్రస్తుతం 10వ తరగతి వరకూ డిటెన్షన్ లేకపోయినా, విద్యార్థి సమగ్ర వికాసాన్ని సమగ్ర నిరంతర మూల్యాంకనం (సిసిఇ) పద్ధతిన పెంపొందించే విధానం ఉంది. ఈ సిసిఇ పద్ధతి అమలు సక్రమంగా లేదు. దాని వలన డిటెన్షన్ ఉండకూడదన్న విధానం విద్యార్థుల నాణ్యతను పలుచన చేస్తోందన్నది నిజమే. కాని దీనికి ముసాయిదా చెప్పిన విద్యార్థుల స్థాయిని గణించే పరీక్ష విధానం పరిష్కారం కాజాలదు. నిజానికి ఇటువంటి అనాలోచిత విధానం పేద, వెనకబడిన తరగతుల పిల్లలను ప్రాథమిక దశలోనే చదువుకు దూరం చేస్తుంది.

'సార్వత్రిక ప్రాథమిక విద్య' ప్రస్తుతం హక్కుగా ఉంది. ఉన్నత విద్యనూ సార్వత్రికం చేయాలన్న లక్ష్యాన్ని ఇప్పుడు ప్రకటిస్తున్నారు. దీనిని ఏవిధంగా సాధిస్తారు? ప్రతి 100 ప్రైమరీ స్కూళ్లకు 50 అప్పర్ ప్రైమరీ, 20 సెకండరీ, 8 హయ్యర్ సెకండరీ స్కూళ్లు ఇప్పుడు ఉన్నాయి. అందరూ ఉన్నత విద్యా స్థాయికి చేరుకోవాలంటే ప్రైమరీ స్కూళ్లలో చేరిన పిల్లలందరినీ ఇముడ్చుకోగలిగినన్ని సెకండరీ, హయ్యర్ సెకండరీ స్కూళ్లు ఉండాలి కదా? అయితే ముసాయిదా రూపకర్తలు దీనిని తిరగేసి చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న సెకండరీ, హయ్యర్ సెకండరీ స్కూళ్లకు సరిపడా విద్యార్థులను అందించేలా ప్రైమరీ స్కూళ్లను కొనసాగించి తక్కినవి మూసివేసే సూచన చేశారు కదా!

స్వాతంత్ర్యానంతరం నెహ్రూ, మౌలానా ఆజాద్ నేతృత్వంలో అమలులోకి వచ్చిన విద్యా విధానం కేవలం సాంకేతికాభివృద్ధి సాధించడానికి దోహదపడటమే గాక సామాజిక అసమానతలను, అంతరాలను తగ్గించడానికి కూడా తోడ్పడింది. వెట్టి చాకిరీ నుండి, సాంప్రదాయ బంధనాల నుండి అట్టడుగు వర్గాల ప్రజలు విముక్తి పొందడానికి అవసరమైన ప్రేరణ కల్పించింది. 1960, 1970 దశకాల నాటికి ఈ మార్పు ప్రస్ఫుటంగా కనపడింది.

అయితే విద్యను సాంప్రదాయంగా తమ పెత్తనం కింద ఉంచుకున్న సామాజిక తరగతులు, సంపన్న వర్గాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, సైనికోద్యోగులు నాణ్యత లేమిని కారణంగా చూపించి తమ తమ సెక్షన్లకు ప్రత్యేక పాఠశాలలను డిమాండ్ చేసి సాధించుకున్నారు. దాంతో మోడల్ స్కూళ్లు, సెంట్రల్ స్కూళ్లు, సైనిక స్కూళ్లు, రైల్వే స్కూళ్లు వచ్చాయి. తర్వాత నవోదయ పాఠశాలలు వచ్చాయి. ఇక ఆ తర్వాత ప్రైవేటు రంగంలో హెచ్చు ఫీజులు వసూలు చేసే స్కూళ్లు పుట్టుకొచ్చాయి. చివరికి ప్రభుత్వ స్కూళ్లు అంటే ఎటువంటి సౌకర్యాలూ ఉండని తగినంత సిబ్బంది ఉండని స్కూళ్లుగా సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన తరగతుల పిల్లలకే పరిమితం అయ్యే స్కూళ్లుగా మిగిలాయి. స్వాతంత్ర్యం రాక మునుపు ఉన్న సామాజిక అంతరాలు, వివక్ష విద్యా రంగంలో పెరగడానికి 1960, 70 వరకు సాధించిన కొద్దిపాటి పురోగతిని కూడా తిరగదోడడానికి ఈ మార్పులు దారితీశాయి.

ఇప్పుడీ 'జాతీయ విద్యా విధాన ముసాయిదా' ఆ అంతరాలను తగ్గించడం పోయి మరింత పెంచే దిశగా సిఫార్సులు చేసింది. అతి కొద్దిమంది 'సమర్థులు', 'రోబో'లను తయారు చేసే వారుగా తయారవుతారు. చాలా ఎక్కువ మంది చౌకగా ప్రపంచ మార్కెట్లో అమ్ముడు పోయే శ్రామికులుగా శిక్షణ పొందుతారు!

విద్యా హక్కు చట్టాన్ని పునఃసమీక్ష చేయాలని కూడా ఈ ముసాయిదా చెప్తోంది. ఆ చట్టంలో ఉన్న పరిమిత హక్కులు సైతం నీరుగార్చడమే జరుగుతుంది తప్ప అందుకు భిన్నంగా జరుగుతుందని ఆశించలేము.

మొత్తంగా చూస్తే ఈ ముసాయిదాలో కొత్తదనం ఏమీ లేదు సరికదా కునారిల్లుతున్న మన విద్యా విధానాన్ని మరింత వెనక్కి నెట్టడానికే తోడ్పడేదిగా ఉంది.

– ప్రజాశక్తి సౌజన్యంతో

### కేంద్ర మాజీమంత్రి
## జైపాల్ రెడ్డి అస్తమయం



కేంద్ర మాజీమంత్రి, ఉత్తమ పార్లమెంటరియన్ ఎస్.జైపాల్‌రెడ్డి (77) జులై 28న అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. జైపాల్‌రెడ్డి 1942 జనవరి 16న జన్మించారు. విద్యార్థి దశనుండే రాజకీయాలలో చురుకుగా ఉండే వారు. పలుసార్లు లోకసభ, రాజ్య సభ సభ్యునిగా ఎన్నికైనారు. కేంద్ర సమాచార శాఖమంత్రిగా పనిచేశారు. చిన్న వయసులో పోలియో కారణంగా అంగవైకల్యానికి గురైనా, ఆత్మ విశ్వాసంతో అంచెలం చెలుగా ఎదిగి దేశ రాజకీయాలలో కీలక వ్యక్తిగా వ్యవహరించారు. జైపాల్‌రెడ్డి మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) సంతాపం తెలియజేస్తుంది.

## సకాలంలో వార్తలు పంపండి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు.

– సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ

# బడిని గుడిగా మార్చారు.... ప్రజల మనసు గెలిచారు....



ఉపాధ్యాయులు తలచుకుంటే ఏదైనా సాధించగలరు. ప్రజల సహకారం ఉంటే అద్భుతాలు సాధించవచ్చు. ఆదర్శాలు మాటల్లో కాదు చేతల్లో చూపగలం అంటూ ముందుకొచ్చిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలలపై ప్రజలకున్న భ్రమలను తొలగించి పల్లెబడిని గుడిగా మార్చారు.



పి.బాబురెడ్డి

ఫీజులు కట్టి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపడం విన్నారా? చూశారా? కులాలను ఓట్ల బ్యాంకులుగా చూస్తున్న నేటి రోజుల్లో సామాజిక వర్గాలను ఏకంచేసి ఊరిబడిని నిలబెట్టిన ఉపాధ్యాయులు వున్నారు.

అది నెల్లూరు జిల్లా చేజర్ల మండలం. ఆ మండలంలో ప్రతి గ్రామం నుండి విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు బస్సుల్లో వెళుతున్నారు. గ్రామ పాఠశాలల్లో చదివి డిఎస్‌సిలో ర్యాంకులు సాధించి ఉపాధ్యాయులుగా నియమితులైన యువ ఉపాధ్యాయుల్లో అంతర్మథనం మొదలైంది. తమ కళ్ళముందే తమ గ్రామం నుండి ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళుతున్న పిల్లల్ని ఆపాలనే తపన మొదలైంది.

2001 డిఎస్‌సిలో జిల్లాస్థాయిలో 2వ ర్యాంకర్‌గా సెలక్టు అయిన ఎం.రవిబాబు అందులో ఒకరు. 2009లో చేజర్ల మండలం బిల్లు పాడు ప్రాథమికోన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా నియమితులయ్యే నాటికి ఆ బడిలో 45మంది విద్యార్థులు 5మంది ఉపాధ్యాయులు ఉన్నారు. కాని ఆ గ్రామంలో సగంమంది పిల్లలు 10 కి.మీ. దూరంలో గల కలువాయిలోని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళేవారు. అది చూసి సహించలేక తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటుచేసి అందరు పిల్లల్ని ఊరిబడికి పంపాలని కోరారు. ఆ సమావేశంలో పాల్గొన్న తల్లి దండ్రులు అడిగిన ప్రశ్న మా పిల్లలకు ఇంగ్లీషు చెబుతారాని అడిగారు. ఇంగ్లీషు పట్ల తల్లిదండ్రుల్లో ఉన్న బలమైన ఆకాంక్షను గమనించిన ఉపాధ్యాయులు ఇంగ్లీషు బోధిస్తామని హామీ ఇచ్చారు. రవిబాబు స్వంత ఖర్చులతో విద్యార్థులకు టై, బెల్టు, ఐ.డి.కార్డులు ఏర్పాటు చేయడంతో మరో 10మంది విద్యార్థులు పెరిగారు. అక్కడితో ఆగలేదు. గ్రామస్తులను, దాతలను ఒప్పించి పాఠశాలకు బెంచీలు, ఎల్ఇడి టీవీ, మినరల్ వాటర్, జాతీయ నాయకుల రంగురంగు చిత్రాలతో పాఠశాలను ఆకర్షణీయంగా మార్చారు. దాతల సహకారంతో ఒక వాలంటీర్‌ను నియమించారు.

2014-15 సం॥లో తెలుగు మీడియంతోపాటు ఇంగ్లీషు మీడియం ప్రారంభించారు. రవిబాబు మాష్టారు తన ఇద్దరు పిల్లలను అదే బడిలో చేర్చారు. దాంతో గ్రామ ప్రజల్లో చర్చ జరిగింది. బడిపట్ల ఉపాధ్యాయుల పట్ల నమ్మకం కుదిరింది. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 100కుపైగా పెరిగింది. 2 కి.మీ.లో ఉన్న యనమదల; 3 కి.మీ. ఉన్న కాకివాయి, 7 కి.మీ. ఉన్న చింతలాత్మ కూరు నుండి పిల్లలు ఆటోలు ఏర్పాటు చేసుకొని ఈ పాఠశాలకు రావడం మొదలైంది.

2017-18 విద్యా సంవత్సరం నాటికి ప్రాథమిక పాఠశాలకు 5గురు ఎస్‌జిటిలు, యుపి తరగతులకు ఇద్దరు పండితులు, స్కూల్ అసిస్టెంట్ రావడం జరిగింది. 6,7 తరగతుల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించారు. వేసవి సెలవుల్లో క్యాంపెయిన్, పిల్లలు రాసిన పరీక్ష పత్రాలు తల్లిదండ్రులకు చూపడం, ఘనంగా వార్షికోత్సవాలు, తల్లిదండ్రుల సమావేశాలు రెగ్యులర్‌గా నడపడంతో బడిని గ్రామస్థులు స్వంతం చేసుకున్నారు. గత 3 సం॥ల నుండి తల్లి దండ్రులు, దాతలు తామే జీతాలు ఇచ్చి వాలంటీర్లను ఏర్పాటు చేశారు. 2 లక్షలతో ఆట స్థలం కొనుగోలు చేసి 50వేలతో చదును చేయించుకున్నారు. ఈ పాఠశాలలో ప్రతి తరగతికి బెంచీలు, రంగురంగుల బొమ్మలతో ఆకర్షణీయమైన గదులు, కరెంట్, కంప్యూటర్, ప్రింటర్, మైక్ సెట్, కూలింగ్ వాటర్ మిషన్, స్పోర్ట్స్ యూనిఫాం, నోట్సులు ఉచితం. గ్రామం నుండి ఒక్క విద్యార్థి కూడా ప్రైవేట్ పాఠశాలకు వెళ్ళడం లేదు. ఇతర గ్రామాల నుండి వస్తున్నారు. ఇది ఎలా సాధ్యమైంది. రవిబాబు తన ఉపాధ్యాయ బృందంతో కలిసి తల్లిదండ్రులకు ఇచ్చిన హామీ మేరకు నాణ్యమైన విద్య అందించడంతో ప్రజల్లో ఓ నమ్మకం కల్గించగలిగారు. ప్రజలు, దాతలు బడిని స్వంతం చేసుకునేలా చేయ గలిగారు.

ఇది అక్కడితో ఆగలేదు. బిల్లుపాడు ఉపాధ్యాయుల స్ఫూర్తితో చేజర్ల మండలంలోని 7 గ్రామాల్లో ఉపాధ్యాయులు వారి పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారు. ఒక్కొక్క పాఠశాలలో ఒక్కో అనుభవం.

## మరో పాఠశాల ఓబులాయపల్లె (హెచ్‌డబ్ల్యు)

ఓబులాయపల్లె గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాల, హరిజన వాడలో ఒక పాఠశాల మొత్తం రెండు ఉన్నాయి. గ్రామంలోని విద్యార్థులంతా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళిపోయారు. 2009లో మెయిన్ పాఠశాల మూతబడింది. ఓబులాయపల్లె (హెచ్‌డబ్ల్యు) పాఠశాల మాత్రం కె.ఎస్.ప్రసాద్ ఏకోపాధ్యాయుడుగా (మరో పోస్టు ఖాళీ) 32మంది విద్యార్థులతో నడుస్తోంది. అది కూడా ఒకే గదిలో. కెఎస్ ప్రసాద్ తన స్వంత ఖర్చుతో ఒక వాలంటీర్‌ని నియమించు కున్నాడు. 2017- 18 సం॥లో వచ్చిన కెఎస్ ప్రసాద్ గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్ళి తల్లిదండ్రులను కలిసి పిల్లల్ని మా బడికి పంపాలని కోరారు. మొదట్లో గ్రామస్థులు పిల్లల్ని పంపడానికి అంగీకరించలేదు. పట్టువదలని ప్రసాదు తల్లిదండ్రుల సమావేశాలు ప్రతినెలా జరపడం విద్యార్థుల్లో ప్రమాణాలు పెరిగేలా చదివించడం గ్రామస్థుల్లో ఆ బడిపట్ల ఓ నమ్మకం కల్గించింది. ప్రసాదు పట్టుదలతో గ్రామస్థులలో కొంత మందిని ఒప్పించగలిగారు. అయితే ఒక గదిలో అయిదు తరగతులు ఎలా?

వెంటనే గ్రామంలో ఖాళీగా ఉన్న కమ్యూనిటీ హాలులో 1,2 తరగతులు, హరిజనవాడలో 3,4,5 తరగతులు నిర్వహించేందుకు తల్లిదండ్రులను ఏకగ్రీవంగా ఒప్పించగలిగారు. ఎల్‌కెజి, యుకెజికి వెళుతున్న పిల్లల్ని గ్రామంలోని అంగన్వాడీలో చేర్పించి వారికి ప్రత్యేకంగా ఒక వాలంటీర్‌ని ఏర్పాటు చేశారు. 2018-19 ప్రారంభంలో ఓబులాయపల్లె నుండి ప్రైవేట్ పాఠశాలలకు వెళు తున్న విద్యార్థులంతా టి.సి.లు తెచ్చుకొని ఓబులాయపల్లె (హెచ్‌డబ్ల్యు)లో చేరారు.

గ్రామస్థులంతా ఏకమై గ్రామంలో ఒక్కొక్కరు రూ.5000/-లు హరిజనవాడలో రూ.2000/-లు వంతున చందాలు వేసుకొని 5 తరగతులకు 5మంది వాలంటీర్లను నియమించుకున్నారు. తల్లి దండ్రులు కోరినమేరకు ఆంగ్ల మాధ్యమం ప్రారంభించారు. ప్రభుత్వం ఇచ్చే యూనిఫాం కాకుండా ప్రత్యేకంగా యూనిఫాం కుట్టించారు.

విద్యార్థులు 52కి చేరారు. ఇప్పుడు సమస్య భవనాలు లేకపోవడం. వెంటనే గ్రామస్థులందరూ ఒక్కటై రాజకీయాలకు అతీతంగా భవనం నిర్మించాలని తీర్మానించుకున్నారు. వెంటనే ఎంఆర్ఓ ద్వారా ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం సహకారంతో గ్రామ నడిబొడ్డులో 40 సెంట్ల భూమిని సేకరించారు. తరగతికి ఒక గది ఉండాలని 4 లక్షల రూపాయలు దాతల నుండి ప్రోగుచేసి భవన నిర్మాణం ప్రారంభిం చారు. రాబోయే విద్యా సంవత్సరంలో నూతన భవనంలో పాఠశాలను ప్రారంభిం చేందుకు సిద్ధం చేస్తున్నారు. భవనానికి ప్రహరీ, మంచినీటి వసతి, టాయిలెట్స్ నిర్మించి ఉపా ధ్యాయులను నియమించాలని అధికారులను కోరతున్నారు.

సామాజిక వర్గాలకు అతీతంగా గ్రామంలో పిల్లల్ని ఒక చోటికి చేర్చి, నూతన భవన నిర్మాణానికి కెఎస్ ప్రసాద్ మాస్టారు చేసిన కృషి, ఆయన లక్ష్యం నెరవేరే దశలో ఉంది. ఇంతలో గత నెలలో ఉపాధ్యాయులు ప్రమోషన్స్ వచ్చాయి. మన ప్రసాద్‌కు కూడా స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ వచ్చింది. ఊరిబడిని ఉమ్మడిబడిగా మార్పు చేయాలనే తన లక్ష్యం నెరవేరేలోగా ఓబులాయపల్లె వదిలి వెళ్ళా లంటే ఇష్టంలేదు. ఏంచేయాలి? తన ప్రాజెక్టు మధ్యలో ఆగిపోరాదు అనుకున్న ప్రసాద్ వెంటనే తన ప్రమోషన్ వదులుకుని బడిలో కొనసాగడానికి నిర్ణయం తీసుకున్నారు. కౌన్సిలింగ్‌కి వెళ్ళకుండా ప్రమోషన్ నిరాకరించారు.

స్వప్రయోజనాలకోసం ఎవరినైనా విమర్శించే నేటి రోజుల్లో కె.ఎస్.ప్రసాద్ లాంటి ఉపాధ్యాయులు మనలో ఎందరు?

## ఊరిబడిలో తనబిడ్డను చేర్చిన ఎన్ఆర్ఐ




అదే మండలంలో పెన్నానదికి ఆనుకుని ఉన్న మరో చిన్న గ్రామం నడిగడ్డ అగ్రహారం. 6మంది పిల్లలు. రెండు పోస్టులున్నా పనిచేసేది ఒక్క టీచరే. ఈ దశలో 2014-15 సం॥ నవంబర్‌లో బదిలీపై వచ్చింది రాధమ్మ టీచర్. బడిలో కేవలం 6మంది పిల్లలు. బడి ఆవరణలో మేకలు, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంగణం. 6మంది తప్ప మిగిలిన పిల్లలు అందరూ తన కళ్ళఎదుటే ప్రైవేట్ పాఠశాలల బస్సులెక్కి వెళుతున్నారు. ఏం చేయాలి? గ్రామంలో ఇంటింటికి వెళ్ళింది. అందరు వ్యవసాయ దారులూ, చిన్నచిన్న వృత్తిదారులూ. అయినా ఫీజులు కట్టి ప్రైవేట్ స్కూల్‌కి పంపుతున్నారు ఎందుకు అని ప్రశ్నించింది? అందరి నుండి ఒకే సమాధానం మీ బడిలో మంచి చదువు అందిస్తారా? ఇంగ్లీషు చెబుతారా? మేం పనుల నుండి వచ్చేవరకు రక్షణ ఏది? ఉపాధ్యాయురాలు వెంటనే తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటుచేసి 'మీ పిల్లల బాధ్యత నాది' బడికి పంపండి అని భరోసా ఇచ్చింది. గ్రామంలో పూర్వ విద్యార్థులను సమావేశపరిచింది. గ్రామంలో ఉద్యోగులుగా ఉన్న అందరి సహకారం కోరింది.

బడిపట్ల టీచర్ ఆసక్తి, తపన చూసిన ఎన్ఆర్ఐ బత్తల గణపతి రెడ్డి స్పందించి పాఠశాల ఆవరణం బాగుచేయడానికి కావలసిన డబ్బులు ఇవ్వడానికి ముందుకు వచ్చాడు. గ్రామస్థులు, ఉద్యోగులు కలిసి స్కూల్‌కు పెయింటింగ్స్, కరెంట్, వగైరాలు రిపేరు చేసి అందంగా తీర్చిదిద్దారు. దాంతో ప్రజల్లో నమ్మకం కలిగి గ్రామంలో అందరు పిల్లల్ని ఊరిబడికి పంపడానికి నిర్ణయించారు. కాని అయిదు తరగతుల బోధన, ఇంగ్లీషు మీడియం కోసం టీచర్లు అవసరం ఏర్పడింది. అప్పటివరకు ప్రైవేట్ పాఠశాలకు చెల్లిస్తున్న ఫీజు ఊరిబడి అభివృద్ధికి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఆ నిధులతో ఎల్‌కెజి, యుకెజితో పాటు అన్ని తరగతుల బోధనకు విద్యా వాలంటీర్లను నియమించారు.



నాగుల వెల్లటూరు పాఠశాల వద్ద తల్లిదండ్రులతో

(తరువాయి 10వ పేజీ )

# యుటియఫ్ ఉద్యమ ప్రస్థానం



పి.బాబురెడ్డి

1974 ఆగస్టు 10న రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమంలో చరిత్రాత్మక మైన రోజు. అవకాశవాద రాజకీయాలు రెండు ప్రాంతాల తెలుగు ప్రజల మధ్యే ఏకత్వం సాధించాలనే విశాల భావానికి తూట్లు పొడిచాయి. ఉపాధ్యాయ ఉద్యమంపై దీని ప్రభావం తీవ్రంగా పడింది. పరిస్థితులు గమనించిన అభ్యుదయభావాలు గల కార్యకర్తలు యుటియఫ్‌ని స్థాపించి అన్ని ప్రాంతాలు, అన్ని మేనేజిమెంట్లు, అన్ని కేడర్‌ల ఉపాధ్యాయులను ఏకత్రాటిమీదకు తెచ్చేందుకు కృషి చేశారు.

సంఘం నడపడం సామాన్యమైన విషయం కాదు. నేడున్న సౌకర్యాలు ఆనాడులేవు. ఉద్యమంకోసం ఉద్యోగాలు వదులుకుని, జీవితాలు త్యాగం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఆనాటి నాయకులు అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి వారి పెన్షన్ సైతం సంఘానికి జమచేసి, సంఘం ఇచ్చిన అలవెన్స్‌తో జీవించిన ఆదర్శ మూర్తులు. చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయాలతో సంఘాన్ని ముందుకు నడిపించారు.

విద్యారంగాభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి సమరశీల పోరాటాలు చేశాం. అనేక విజయాలు సాధించాం. సంఘం స్థాపించిన రెండేళ్ళలోనే నెల్లూరు, చిత్తూరు నియోజక వర్గాలలో కీ॥శే॥ ఎం.మాధవ రావు, ఆ తర్వాత ఎం.జె.మాణిక్యరావు లాంటి మేధావులను ఎమ్మెల్సీ లుగా గెలిపించుకున్నాం. 1982లో రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న రామిరెడ్డి గారిని ఎమ్మెల్సీగా గెలిపించి యుటియఫ్ ప్రతిష్టను నిలబెట్టుకున్నాం. ఎమ్మెల్సీలుగా వారి నిబద్ధత, నిజాయితీ మండలిలో వారి ప్రవర్తన మన సంఘ స్థాయిని పెంచింది.

2007 తర్వాత నుండి నేటివరకు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నాయకుల్ని, మేధావుల్ని గెలిపించాం. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) టీమ్‌గా వారు శాసనమండలిలో ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలే కాదు ప్రజా సమస్యలపై గళం వినిపిస్తూ అన్ని పార్టీల వారిచే మన్ననలు పొందారు.

### సమస్యలపై పోరాటాలు – విజయాలు

యుటియఫ్ ఏర్పడిన తర్వాత సమస్యలపై స్వతంత్రంగా ఉద్య మాలు చేయడంతోపాటు ఐక్య ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించాం.

1982లో ఒక్కరోజు సమ్మెతో రీగ్రూపింగ్ స్కేల్సు సాధించాం. అనంతరం రీగ్రూపింగ్ స్కేల్సుపై ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ సాధించుకోవడం, ఉపాధ్యాయుల వేతనాలు పెరుగుదలలో అనూహ్యమైన మార్పులు వచ్చాయి. పండితులకు అప్‌గ్రేడేషన్ 330 జిఓ, ఎయిడెడ్ టీచర్లకు డైరెక్ట్ పేమెంట్ సాధించుకున్నాం. మున్సిపల్ టీచర్లకు కమీషనర్ జీతాలు చెల్లించే నాటి నుండి 010 జీతాలు సాధించుకున్నాం. ఐటిడిఏ టీచర్ల, సిఆర్‌టిల సమస్యలు పరిష్కారానికి కృషి చేశాం. రూ. 398/–లు వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్లను రెగ్యులర్ చేయిం చుకున్నాం. గ్రేడ్–2 పండితులు, పిఇటిలను సెకండరీ గ్రేడ్ పోస్టుల్లోకి మార్పించడం, తర్వాత ఖాళీలు వచ్చినప్పుడు మొత్తం సర్వీస్‌తో వారి కేడర్‌కి బదిలీ చేయడం, రాజకీయ నాయకుల దయదాక్షిణ్యాలతో ఉపాధ్యాయ బదిలీలు జరుగుతున్న కాలంలో ఉపాధ్యాయులకు బదిలీల కౌన్సిలింగ్ సాధించుకున్నాం. అప్రెంటీస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించుకోవడంతోపాటు అప్రెంటీస్ విధానమే రద్దు అయ్యేవరకు పోరాటం సాగించాం. స్పెషల్ విద్యా వాలంటీర్లను రెగ్యులర్ చేయడం, పెన్షన్ సౌకర్యం కల్పించడంలో ప్రధాన పాత్ర పోషించాం.

ఉద్యమపరంగా విస్తరించాం. నవ్యాంధ్ర ప్రదేశ్‌లో లక్షపైగా సభ్యత్వంతో, 5గురు ఎమ్మెల్సీలను గెలిపించు కుని, ఫ్యాప్టో, జెఏసి ఐక్య ఉద్య మాల్లో ప్రధాన భూమిక పోషించాం.

### నేటి పరిస్థితులు – పరిణామాలు

నయా ఉదారవాద విధానాలు, సరళీకరణ ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత పాలకుల విధానాలు మారాయి. విద్యారంగంలో అనేక మార్పులు వచ్చాయి. పోరాడి సాధించుకున్న సౌకర్యాలు ఒక్కొక్కటి రద్దు చేస్తున్నారు. అందులో భాగంగా పాత పెన్షన్ పోయి సిపిఎస్ వచ్చింది.

విద్యారంగంలో చేసిన ప్రయోగాల వల్ల ప్రాథమిక విద్య బలహీన పడి, ప్రజల విశ్వాసం కోల్పోయింది. విద్య మార్కెట్‌లో సరుకుగా మారింది. విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చెందింది. ప్రభుత్వాలు తమ బాధ్యత నుండి తప్పుకుని డబ్బులు ఇస్తాం ఎక్కడైనా చదివించు కోండి అనే విధానంలోకి వచ్చాయి. తాజాగా కేంద్రం ప్రతిపాదించిన 'నూతన విద్యా విధానం–2019' ముసాయిదాలో విద్యను కేంద్రీ కరించే ప్రమాదాలు కనబడుతున్నాయి. కార్పొరేటీకరణతోపాటు కాషాయీకరణ అజెండాతో విద్యారంగంలో మార్పులు తెస్తున్నారు. రాష్ట్రాల హక్కులు ఒక్కొక్కటి కోల్పోతున్నాయి.

కార్మిక చట్టాలను రద్దుచేసి ఉద్యోగుల ప్రజాస్వామిక హక్కులు తొలగిస్తున్నారు. వేతన సవరణ కమిటీలు అవసరం లేదని ప్రతి పాదనలు వస్తున్నాయి. రైల్వేలో పని ఆధారంగా 57 సం॥ల వయస్సు లేదా 30 సం॥ల సర్వీస్‌కి రిటైర్మెంట్ ఇవ్వాలని చర్చిస్తున్నారు. ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ప్రకటిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఉద్యమాలు మరింత సంఘటితం కావాలి. ప్రజా స్వామిక హక్కులు కాపాడుకోవాలి. దీనికి భిన్నంగా సమస్యకో సంఘం పెట్టే పరిస్థితి నేడు వచ్చింది. ఉపాధ్యాయులు ఎన్ని ముక్కలుగా, వర్గాలుగా చీలిపోతే ప్రభుత్వాలకు అంత మేలు అనేది గమనించాలి. సమస్యలకు మూలమైన పాలకులను ప్రశ్నించడం మానేసి ఉపాధ్యా యులకు రక్షణగా వున్న సంఘాలను విమర్శించుకునే దాకా వచ్చాము. పాలకులు అనుకున్నవి అమలు చేసుకుంటూ పోతున్నారు. కార్పొరేట్ లకు అనుకూల చట్టాలు తెస్తున్నారు. విద్యా వ్యవస్థను బలహీనపరిచిన ప్రభుత్వమే మన పాఠశాలల్లో ప్రమాణాలు తగ్గిపోతున్నాయని, దీనికి కారణం ఉపాధ్యాయులే అని ప్రచారం చేస్తున్నారు.

నేడు ఉపాధ్యాయ ఉద్యమం ముందు అనేక సవాళ్ళు వున్నాయి. సమాజాభివృద్ధి, విద్యాభివృద్ధితో ముడిపడి ఉంది. అలాంటి విద్యను కార్పొరేటీ కరణ, కాషాయీకరణ చేస్తున్నారు. ఉపాధ్యాయుల సౌకర్యాలు రద్దు చేస్తున్నారు. ఉద్యమాలను నిర్వీర్యం చేస్తున్నారు.

యుటియఫ్ ఏర్పడిన నాటికి నేటికి పరిస్థితి భిన్నంగా ఉంది. ఈ ప్రమాద ఘంటికలను ఎదుర్కోవాలంటే ఉపాధ్యాయులు చైతన్య వంతులు కావాలి. సంఘటితం కావాలి. విశాల ఐక్యత ఏర్పడాలి. కోల్పోతున్న హక్కులు సాధించుకోవాలి. అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందించ గలిగే ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడు కోవాలి. **యుటియఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ మన ఆశయాలుగా, హక్కులు బాధ్యతలుగా రెండు నేత్రాలుగా గుర్తించి ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి నిరంతరం కృషి చేయడానికి పునఃరంకితమవుదాం.**

(8వ పేజీ తరువాయి)

బడి ప్రహరీ, చుట్టూ పెన్సింగ్, భోజన వసతి, స్వీపరు, ఆయాలను నియమించారు. విద్యార్థులు ఉదయం 8 గం॥ల నుండి సాయంత్రం 6 గం॥ల వరకు చదువు చెప్పేలా విద్యావాలంటీర్లు ఏర్పాటు చేశారు. ఊరిబడి అభివృద్ధికి ప్రోత్సాహం అందించిన బత్తుల గణపతిరెడ్డి కుమారుడు బత్తుల సౌర్యన్ అదే బడిలో రెండవ తరగతిలో చేర్పించారు. వారు నివాసం ఉన్న మాముడూరు గ్రామంనుండి 2 కి.మీ. దూరంలో ఉన్న అగ్రహారం. బడికి ఆ చిన్నారి సైకిల్‌పై వచ్చి చదువుకుంటు న్నాడు. ఎందుకలా అని ప్రశ్నిస్తే చిన్నారి చెప్పిన జవాబు ఈ బడిలో ఆట పాటలతో చదువు చెబుతున్నారు అని.

ఇదే స్ఫూర్తితో మాముడూరు మెయిన్ పాఠశాల ఉపాధ్యాయులు 40మంది ఉన్న పాఠశాలను 92మందికి చేర్చారు. ఇక్కడ గదులు లేవు, ఉపాధ్యాయులు లేరు, తల్లిదండ్రులే ఒక్కొక్కరు 3వేలు వంతున చెల్లించి వాలంటీర్లను ఏర్పాటు చేశారు.

గ్రామస్థుల సహకారంతో నిలిచిన నాగలవెల్లటూరు పాఠశాల



ఇక్కడ అనేక సమస్యలు, గ్రామంలో పిల్లలు ప్రైవేటు పాఠశాలకు వెళుతున్నారు. ఉపాధ్యాయులంతా ఏకమై తల్లిదండ్రుల సహకారం కోరారు. మంచి చదువు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆంగ్ల బోధనకు హామీ ఇచ్చారు. తమ పిల్లల్ని అదే బడిలో చేర్చారు. ప్రైవేట్ పాఠశాలలకు ఉదయం 7 గం॥లకు వెళ్ళిన పిల్లలు సాయంత్రం 7 గం॥ల వరకు తిరిగి వచ్చేవారు. ఫీజులు చెల్లించి, పిల్లలు ఇంటికి వచ్చేవరకు తల్లిదండ్రులు ఎదురు చూపులు చూసేవారు.

2017-18లో కేవలం 50మంది విద్యార్థులతో ఉన్నత పాఠశాల దాదాపు మూతబడేందుకు సిద్ధంగా ఉంది. ఈ దశలో కొత్తగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు ఏలూరు వెంకటేశ్వర్లు గారి చొరవతో ఉపాధ్యాయులు, గ్రామస్థులు, దాతల సహకారంతో తల్లిదండ్రులతో చర్చించి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళే పిల్లల్ని తమ పాఠశాలలో చేర్చాలని కోరారు. ఇక్కడ మా పిల్లలకు మంచి చదువు, ఇంగ్లీషు బోధన వుంటే పంపుతామని జవాబు వచ్చింది. ఉపాధ్యాయులు హామీ ఇచ్చారు. 25మంది విద్యార్థులతో ఏకోపాధ్యాయునితో నడుస్తున్న ప్రాథమిక పాఠశాలను హైస్కూల్ ప్రాంగణంలోకి మార్చారు. ఇక్కడ టీచర్ల కొరత ఏర్పడింది. తల్లిదండ్రులు స్థానిక యువకుల సహకారంతో 7మంది వాలంటీర్లను నియమించుకున్నారు. తల్లిదండ్రులే వారికి జీతాలు చెల్లిస్తున్నారు. ఇప్పుడు ప్రాథమిక పాఠశాలలో 85మంది, ఉన్నత పాఠశాలలో 96మంది విద్యార్థులు చేరారు. దాతల సహకారంతో సమీపప్రాంత గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు ఆటో సౌకర్యం కల్పించారు. విద్యార్థులకు ప్రత్యేక యూనిఫాం, బెల్టు, టై, నోట్స్‌పుస్తకాలు, స్కూల్ బ్యాగ్‌లు ఏర్పాటుచేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని గ్రామంలో ప్రతి ఇంటినుండి ఓ బస్తా ధాన్యం ఇచ్చి సన్న బియ్యంతో మంచి భోజనం అందిస్తున్నారు. అన్ని వసతులతో మంచి చదువుతో పిల్లలు తమకళ్ళముందే తమ గ్రామంలో చదువుకోవడం తల్లిదండ్రులకు ఆనందాన్ని ఇచ్చింది. అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను గ్రామస్థులను అభినందిస్తున్నారు.

ఇదే అనుభవాలు అనేక పాఠశాలల్లో ఉన్నాయి. వారికి కావలసిందల్లా ప్రోత్సాహం కాస్తంత అభినందన.

కోట్లాది రూపాయల బడ్జెట్ ఖర్చుచేసినా పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపట్ల ఒక విజన్ లేకుండా ప్రయోగాలు చేయడం, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు ఎక్కువగా కల్పించడంతోపాటు ప్రజల ఆకాంక్షలకు తగ్గట్లు మన బడులు లేకపోవడం నేటి పరిస్థితికి కారణం.

ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తూ ప్రజల సహకారం పొందిన చోట మంచి ఫలితాలు వస్తున్నాయి. చేజర్ల మండలంలోని ఉపాధ్యాయులు చేసిన కృషి ఆదర్శనీయం. వారిని మనమంతా అభినందించాలి.

అందరం అలా ఎందుకు చేయలేం? అని ఆలోచించాల్సిన సమయం....

ప్రభుత్వం డబ్బులు ఇచ్చేస్తాం ఎక్కడైనా చదువుకోండి అని చెప్పడం తమ బాధ్యత నుండి తప్పుకోవడమే. పాఠశాల విద్యను అందించే బాధ్యత ప్రభుత్వాలదే అని విద్యాహక్కు చట్టం చెప్పింది. ఎన్ని చట్టాలున్నా పాలకులు తమ ప్రయోజనాలను తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టించుకోరు. అందరి పిల్లలకీ సమానమైన, నాణ్యమైన విద్య అందాలంటే అది ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యం. అందుకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలి. ప్రజల సహకారం పొంద గలగాలి. ప్రభుత్వాలకు తమ బాధ్యతలు గుర్తు చేసేలా ఉద్యమించాలి. ☯

### మాజీ విదేశాంగమంత్రి
## సుష్మాస్వరాజ్ మృతి



కేంద్ర మాజీ విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ అస్వస్తతతో ఆగస్టు 6న మరణించారు. సుష్మాస్వరాజ్ 1952 ఫిబ్రవరి 14న (67) జన్మించారు. విదేశాంగ మంత్రితో పాటు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగా మరియు అనేక మంత్రిత్వశాఖలను కూడా ఆమె నిర్వర్తించారు. మంచి వక్తగా పేరుపొందారు. పార్లమెంట్‌లో తొలి మహిళా ప్రతిపక్షనేతగా పని చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా కూడా ఆమె పనిచేశారు. సుష్మాస్వరాజ్ మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) సంతాపం తెలియజేస్తుంది.




# ఆంధ్రప్రదేశ ప్రభుత్వ జీవిత భీమా పథకం

(గత సంచిక తరువాయి)




T.S.L.N. మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ
ప్రధానసంపాదకులు


గత సంచికలో ఏపిజిఎల్ఐకి సంబంధించిన నిబంధనలు, ప్రీమియం, దరఖాస్తు చేసేవిధానం, నామినీ, ఋణము పొందుట అంశాలను పేర్కొనడం జరిగింది. మరికొన్ని అంశాలను పరిశీలిద్దాం.

**బోనస్ :**

సాధారణ ఎల్ఐసి కంటే ఈ పథకంలో చెల్లించే బోనస్ ఎక్కువగా వుంటుంది. 1993-1996 కాలమునకు ప్రతి వెయ్యి రూపాయలకు రూ. 105/-లు బోనస్ చెల్లించేవారు. రూ. 5/-లు టర్మినల్ బోనస్ చెల్లించబడింది. 1-4-2002 నుండి బోనస్ ప్రతి వెయ్యి రూపాయలకు రూ. 110/-లు ఇవ్వబడుతుంది.

**సం॥కి బోనస్ (రూ.100కు) బాండు విలువపై**

| | |
|---|---|
| **01.04.1996 నుండి 31.03.2002 వరకు** | **10%** |
| **01.04.2002 నుండి 31.03.2005 వరకు** | **11%** |
| **01.04.2005 నుండి నేటివరకు** | **10%** |

**క్లెయిమ్‌ల పరిష్కారం :**

**ఎ). పదవీ విరమణ :** పదవీ విరమణ జరిగిన నెలలో రిఫండ్ ఫారం -1ను పూరించి, రశీదు, ఒరిజినల్ పట్టా జతచేసి డి.డి.ఓ ద్వారా జిల్లా ఇన్సురెన్సు అధికారికి దరఖాస్తు చేసికోని మెచ్యూరిటీ మొత్తాన్ని పొందవచ్చు. ఒరిజినల్ పట్టా లేకపోయినా 'డిక్లరేషన్ ఆఫ్ లాస్ ఆఫ్ పాలసీ' పూరించి దానిపై డి డి వో సంతకం చేసినా కూడా క్లెయిమ్‌లు చెల్లిస్తారు.

**బి). మరణ సందర్భము :**

1) ఉద్యోగి వారసులు మరణ, నిరభ్యంతర పత్రములను జిల్లా ఇన్సురెన్స్ అధికారికి పంపి క్లెయిమ్ ఫారాలు పొందాలి..

2) క్లెయిం ఫారం వారసులు పూరించి డి.డి.ఓ ద్వారా (1) మరణ పరిష్కార ప్రతిపాదనలు (2) క్లెయిం ఫారం నెం. 2 (3). రశీదు (4). మరణ ధృవీకరణ పత్రము ఫారం 19లో డిడిఓ పూరించాలి. (5). నిరభ్యంతర ధృవీకరణ పత్రం (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ) (6). యాక్సిడెంట్ కేసులలో పోలీసువారి ఎఫ్.ఐ.ఆర్ (7). ఒరిజనల్ బాండ్లు జతచేసి జిల్లా ఇన్సురెన్స్ ఆధికారికి పంపాలి. (8). ఉద్యోగి ఒక్కరికంటే ఎక్కువ మందికి నామినీలు ఇచ్చినయెడల వారిలో ఎవరికైనా ఒక్కరికి చెల్లించమని కోరినట్లయితే, మిగిలిన వారు 'విత్ డ్రాయల్' ఫారంపై సంతకం చేసి, దానిపై డిడివో ధృవీకరించిన ఒక్కరికే మొత్తం చెల్లిస్తారు.

**సి) ఉద్యోగి కనిపించకుండా పోతే :** ఉద్యోగి 1సం॥కనిపించకుండా పోతే అతని కుటుంబానికి నిబంధనలననుసరించి పాలసీ మొత్తం మరియు బోనస్ చెల్లిస్తారు.

**డి) ఉద్యోగి ఉద్యోగము మానుకుంటే:** ఉద్యోగి ఉద్యోగము మానివేసినా, రాజీనామా చేసినా, ఎపిజిఎల్ఐ స్కీము అమలులోలేని మరొక ఉద్యోగంలో చేరినా వాలంటరీ రిటైర్‌మెంట్ తీసికొన్నా ఉద్యోగి రిఫండ్ ఫారం -1ను పూరించి రశీదు, ఒరిజనల్ బాండ్‌లు పంపిన యెడల ఉద్యోగి కట్టిన డబ్బు మరియు సర్వీసును బట్టి సరెండరు మొత్తమును చెల్లిస్తారు.

**ఇ) అదనపు చెల్లింపుల సందర్భము :** ఉద్యోగి చెల్లించవలసిన దానికంటే అదనపు చెల్లింపులు చేసినట్లయితే, 55సం॥ దాటినవారు జరిపిన చెల్లింపులు వాటిని తిరిగి పొందుటకు రిఫండ్ ఫారం-1 పూరించి డిడిఓ ద్వారా జిల్లా ఇన్సూరెన్స్ అధికారికి పంపి అదనపు మొత్తమును తిరిగి పొందవచ్చు.

**ప్రీమియం తప్పుడు పద్దుకు జమ అయినప్పుడు**

ఎ.పి.జి.ఎల్.ఐ కు చెల్లించు మొత్తము జిఐఎస్, వృత్తిపన్ను, పి.ఎఫ్ మొదలయిన పద్దులకు కొన్ని సందర్భములలో జమ అవుతుంటాయి. అటువంటి సందర్భములో వాటిని తిరిగి ఎపిజిఎల్ఐ పద్దుకు జమ చేయించుకోవాలి. దానికి అట్రేషన్ మెమోరాండంను ఎస్‌టివో ద్వారా పూరించి అదే ఆర్థిక సంవత్సరంలో అయితే జిల్లా ఖజానాధికారి స్థాయిలో, ఆర్థిక సంవత్సరం గడిచిపోతే ఎజిఎపి హైదరాబాద్ వారికి పంపి తిరిగి ఎపిజిఎల్ఐ పద్దుకు జమ అయ్యేలా చూసుకోవాలి.

**ఉద్యోగి ఉద్యోగమునకు రాజీనామా చేసినా పాలసీ కంటిన్యూ చేయవచ్చు**

ఉద్యోగి ఉద్యోగము మానుకున్నా, రాజీనామా చేసినా, ఎపిజిఎల్ఐ స్కీము అమలులో గల జిల్లా ఇన్సురెన్స్ అధికారి వారికి తను తన పాలసీ కంటిన్యూ చేయదలచానని, ప్రీమియం ప్రతి 6నెలలకు ముందుగానే చెల్లిస్తానని 3నెలలోగా వ్రాతపూర్వకంగా తెలియపరచి వారి అనుమతి పొంది వారి సూచనలను అనుసరించి పాలసీని తుదివరకూ కొనసాగించి పాలసీ వలన కలుగు లాభాలన్నీ పొందవచ్చు.

**అంతరజిల్లా బదిలీ జరిగినపుడు**

ఉద్యోగి ప్రస్తుతం పనిచేయుచున్న వేరొక జిల్లాకు మారినా, స్కీము అమలులో ఉన్న వేరొక డిపార్టుమెంటుకు మారినా అదే పాలసీ నెంబరుతో ప్రీమియం చెల్లించవచ్చు. వారి పాలసీని పనిచేయుచున్న జిల్లాకు మార్చుకొనుటకు గతంలో పనిచేసిన జిల్లా ఇన్సూరెన్సు అధికారి లేదా ప్రస్తుతము పనిచేయుచున్న జిల్లా ఇన్సూరెన్స్ అధికారికి దరఖాస్తు చేసికుంటే వారి అభ్యర్థన మేరకు మార్పు చేస్తారు.

### సరియైన మొత్తానికి బాండు పొందుట
### సరైన జమలు చూసుకొనుట

1. ప్రీమియం పెంచిన ప్రతిసారి అదనపు మొత్తానికి ప్రతిపాదనలు పంపి,సదరు మొత్తానికి బాండు వచ్చినది లేనిది చూసుకోవాలి.
2. ప్రీమియం మన పాలసీలో జమ అగుచున్నది లేనిది www.apgli.ap.gov.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చును.
3. ప్రీమియం సరిగా జమకాని యెడల డ్రాయింగ్ ఆఫీసరు నుండి రికవరీ స్టేట్‌మెంట్ పొంది దానిని జిల్లా ఇన్సురెన్స్ కార్యాలయంలో చూపించి వెంటనే వారి ఖాతాలో జమ చేయించుకోవాలి.
4. చందాల నిలుపుదల బాండ్‌లలో సూచించిన విధంగా రిటైర్‌మెంట్ సంవత్సరంలో నిలుపదల చేసికోవాలి.
5. పాలసీ వివరములను ఉద్యోగి సర్వీసు రిజిస్టరులో తప్పని సరిగా నమోదు చేయించుకోవాలి.
6. ప్రీమియం మొత్తం నిరంతరాయంగా చెల్లించాలి. ప్రారంభించిన తరువాత మధ్యలో మానివేయరాదు.
7. ఎస్ జి టి గా పనిచేస్తూ ఎస్ ఎలుగా సెలెక్టు అయినవారు అప్రంటిస్ కాలంలో పాత నెంబరుపై ప్రీమియం చెల్లించవచ్చు.

### ఏపిజిఎల్ఐ వలన లాభాలు

1. జీతము నుంచి మినహాయించుట ద్వారా చెల్లించవచ్చు.
2. ఎటువంటి వైద్య పరీక్షలు లేకుండా 10 లక్షల వరకూ బీమా సదుపాయం పొందవచ్చు.
3. నామినేషన్ సౌకర్యం కలదు. నామినేషన్ కుటుంబ సభ్యులకు మాత్రమే ఇవ్వాలి.
4. సర్వీసులో సెలవుపెట్టి సదరుకాలంలో ప్రీమియం చెల్లించుటకు అవకాశం లేనట్లయితే పాలసీ మురిగిపోయే అవకాశం లేదు.
5. పాలసీ పై సులభంగా తక్కువ వడ్డీకి ఋణం పొందవచ్చు. సులభ వాయిదాలలో జీతం నుంచి మినహాయింపుల ద్వారా చెల్లించవచ్చు.
6. దీని ద్వారా పొందు మొత్తం కోర్టు జప్తుల పరిధిలోకి రాదు.
7. ఆదాయపు పన్ను రాయితీ గలదు.

### ఏపిజిఎల్ఐ పాలసీ తీసుకొన్న వారికి వచ్చు మొత్తమునకు ఉదాహరణ

30 సం॥ల వయస్సున్న వారు రూ. 1000 చెల్లించారనుకుంటే వారికి వచ్చు బీమా పాలసీ విలువ రూ. 2,53,300/- రిటైర్‌మెంట్ రోజున వచ్చు మొత్తం

| | |
|---|---|
| బోనస్ 1సం॥నకు 10%వంతున | రూ. 25,330/- |
| 30 సం॥ల బోనస్ | రూ. 7,59,900/- |
| పాలసీ విలువ | రూ. 2,53,000/- |
| **మొత్తం** | **రూ. 10,12,900/-** |

రిటైర్‌మెంట్ రోజున 10,12,900/- వచ్చును. పాలసీ పొందిన వ్యక్తి పాలసీ అమలులో ఉన్నప్పుడు మరణిస్తే బీమా విలువ రూ. 2,53,000/-తోపాటు చెల్లించిన కాలమునకు బోనస్ వారి వారసులకు చెల్లిస్తారు.

## ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా బిశ్వభూషణ్



ఆంధ్రప్రదేశ్‌కు కొత్త గవర్నరుగా ఒడిశాకు చెందిన బిజెపి సీనియర్ నేత, ఆ రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ బిశ్వ భూషణ్ హరి చందన్ ను నియమిస్తూ రాష్ట్ర పతి భవన్ ఉత్తర్వులు జారీ చేసింది. బిశ్వ భూషణ్ హరి చందన్ ఆగస్టు 3, 1934న జన్మించారు. తండ్రి పేరు పరుశురామ్ హరిచందన్. ఆయన 5సార్లు ఎమ్మెల్యేగా, ఒడిశా రాష్ట్ర న్యాయశాఖ మంత్రిగా, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు గవర్నరుగా నియమితులైన శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహాన్ ఇప్పటివరకు నూతన ఆంధ్రప్రదేశ్‌కు గవర్నర్‌గా కొనసాగుతూ వచ్చారు. ఇక నుండి నరసింహాన్ తెలంగాణకు మాత్రమే గవర్నర్‌గా కొనసాగుతారు. 24.07.2019న విజయ వాడలోని రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్‌తో రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్ కుమార్ గారితో ప్రమాణస్వీకారం చేయించారు. ఆంధ్రప్రదేశ్‌కు కొత్త గవర్నర్‌గా నియమితులైన బిశ్వభూషణ్ హరిచందన్‌ను ముఖ్య మంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి గారి అభినందించారు.

### పాలసీ మొత్తమును నిర్ణయించు పట్టిక
## APGLI PREMIUM - BOND
**BOND VALUE PER RUPEES 100**
**w.e.f. From 01.04.2016**

| వయస్సు | బ్యాండ్ వాల్యూ | వయస్సు | బ్యాండ్ వాల్యూ |
|---|---|---|---|
| 21 | 40170 | 39 | 15558 |
| 22 | 38191 | 40 | 14690 |
| 23 | 36304 | 41 | 13855 |
| 24 | 34506 | 42 | 13052 |
| 25 | 32791 | 43 | 12278 |
| 26 | 34455 | 44 | 11529 |
| 27 | 29595 | 45 | 10805 |
| 28 | 28106 | 46 | 10101 |
| 29 | 26685 | 47 | 9415 |
| 30 | 25330 | 48 | 8744 |
| 31 | 24036 | 49 | 8086 |
| 32 | 22802 | 50 | 7436 |
| 33 | 21623 | 51 | 6791 |
| 34 | 20496 | 52 | 6145 |
| 35 | 19420 | 53 | 5494 |
| 36 | 18391 | 54 | 4832 |
| 37 | 17406 | 55 | 4150 |
| 38 | 16462 | | |

# జాతీయ ఉపాధ్యాయ ఉద్యమ నేతృత్వం

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (యస్‌టిఎఫ్‌ఐ) ఆవిర్భవించి 12, ఆగస్ట్ 2019 నాటికి 19 సం॥ పూర్తి అవుతుంది. ఈ తరం ఉపాధ్యాయులకు యస్‌టిఎఫ్‌ఐ ఏ లక్ష్యాలతో ఏర్పడిందో వివరించి ఆ లక్ష్యాల సాధనకు సిద్ధం చేయాలనే ప్రయత్నం ఈ వ్యాసం. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి వివిధ రాష్ట్రాలలో ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల సమస్యలపైన ప్రధానంగాను, విద్యావిధానం పైన పరిమితంగాను, పని చేస్తూవచ్చాయి. పలు రాష్ట్రాలలో కొంత హెచ్చుతగ్గులతో ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల వృత్తి భద్రతకు కృషి చేశాయి. కొన్ని ఫలితాలు సాధించాయి. మన దేశానికి అవసరమైన విద్యావిధానం కోసం, ఉపా ధ్యాయుల స్థితిగతులు మెరుగు పరచటం కోసం అఖిలభారత స్థాయి ఉపాధ్యాయ సంఘం నిర్మాణం కోసం 1954లో ఆలిండియాప్రైమరి స్కూలు టీచర్స్ ఫెడరేషన్ (ఏఐపిటిఎఫ్), 1961లో ఆలిండియా సెకండరీ టీచర్స్ ఫెడరేషన్ (ఏఐయస్‌టిఎఫ్) స్థాపించబడ్డాయి. 1961లో ఉన్నత విద్యారంగంలోని కాలేజీ లెక్చరర్లు, యూనివర్సిటీ టీచర్లతో 'ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటి అండ్ కాలేజ్ టీచర్స్ ఆర్గనైజేషన్' (ఏఐఎఫ్‌యుసిటిఓ) స్థాపించబడింది. ఏఐయస్‌టిఎఫ్ విద్యారంగ సమస్యలపై కొంత కృషి చేసింది. 1974 ఆగస్ట్ 10న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని క్యాడర్లు, యాజమాన్యాల ఉపాధ్యాయుల్ని సంఘటితం చేస్తూ రాష్ట్ర స్థాయి సంఘంగా ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఏపియుటిఎఫ్) 1990లో ఏఐయస్‌టిఎఫ్‌లో సభ్య సంఘంగా చేరింది. ఏఐయస్‌టిఎఫ్ ఉద్యమాల బాట నుండి సెమినార్లు, మహాసభలకు పరిమితం కావటంతో అభ్యుదయ భావాలు కలిగి మిలిటెంట్‌గా ఉపాధ్యాయుల్ని కదలించి పని చేసే జాతీయ స్థాయి సంస్థ ఏర్పాటు అవసరమని భావించి మన రాష్ట్ర మహాసభల కు వివిధ రాష్ట్రాల నుండి హాజరైన సౌహార్ద ప్రతినిధులతో యుటిఎఫ్ నాయకత్వం చర్చలు జరిపి జాతీయ స్థాయిలో పోరాట పటిమగల ఉపాధ్యాయ సంఘ నిర్మాణానికి కృషి చేసింది. ఆ కృషి ఫలితంగా 1997 మార్చి 15,16 తేదీలలో చెన్నైలో ఆల్ ఇండియా టీచర్స్ కన్వెన్షన్ జరిగింది. ఈ కన్వెన్షన్‌లో 8 రాష్ట్రాల నుండి 7 లక్షల మంది ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహిస్తున్న 11 ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు 300 మంది హాజరయ్యారు. కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ స్కూల్ టీచర్స్ ఆర్గనైజేషన్ (సిసియస్‌టిఓ) ఏర్పడింది. సిసియస్‌టిఓ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం 1997 నుండి 2000 వరకూ అనేక కార్యక్రమాలు చేపట్టింది. దేశ వ్యాప్తంగా 5 లక్షల మంది ఉపా ధ్యాయుల నుండి విద్యారంగ సమస్యలు పరిష్కరించమని భారత రాష్ట్రపతికి మెమోరాండం సమర్పించడం, ఆలిండియా డిమాండ్స్ డే పాటించటం వంటి కార్యక్రమాలు నిర్వహించింది.



**యం.ఎ.కె.దత్**
యుటియఫ్ సీనియర్ నాయకులు

3 సంవత్సరాలు నిర్వహించిన కార్యక్రమాల అనుభవంతో జాతీయ స్థాయిలో పూర్తిస్థాయి ఉపాధ్యాయ సంఘం నిర్మించాలని 2000 ఆగస్ట్ 11, 12, 13 తేదీలలో కలకత్తాలో సాల్ట్‌లేక్ స్టేడియంలో ప్రథమ మహాసభలు నిర్వహిం చారు. ఆమహాసభలలో ఆగస్ట్ 12న శ్రీ అజిత్‌బాగ్ అధ్యక్షులుగా, శ్రీ డి.రామిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా "స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా" (యస్‌టిఎఫ్‌ఐ) ఆవిర్భవించింది. 2018లో ఒడిషాలో నిర్వహించిన 7వ మహాసభల నాటికి 16 రాష్ట్రాల నుండి 29 ఉపాధ్యాయ సంఘాలు యస్‌టిఎఫ్‌ఐలో భాగస్వాములయ్యాయి.


దేశంలో అందరికీ విద్యను ఉచితంగా అందించా లన్న రాజ్యాంగ నిర్దేశాన్ని సాధించటం, ఉపాధ్యాయుల స్థాయిని పెంచటం, విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్ళను, సామాజిక సమస్యలను ఉపాధ్యాయులకు వివరించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్మించి వాటిలో ఉపాధ్యాయుల్ని భాగస్వాములను చేయటం యస్‌టిఎఫ్‌ఐ లక్ష్యం. దీనిలో భాగంగా గుజరాత్ మతోన్మాద మారణకాండకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, సమ్మె హక్కుకోసం చలో పార్ల మెంట్, సార్వత్రిక సమ్మె, పెన్షన్ ప్రైవేటీకరణ బిల్లుకు వ్యతిరేకంగా మార్చ్‌టు పార్లమెంట్, రాష్ట్ర, జిల్లా కేంద్రాలలో ధర్నాలు, సార్వత్రిక సమ్మె, నూతన పెన్షన్ విధానం రద్దు, పిఎఫ్‌ఆర్‌డిఏ బిల్లు ఉపసంహరణ, కనీస వేతనం కోసం చలో ఢిల్లీ కార్యక్రమం, విద్యాహక్కుచట్టం బలోపేతంచేసి సక్రమంగా అమలుచేయాలని జాతీయ సదస్సు నిర్వహణ, ఆదాయపు పన్ను పరిమితి 5 లక్షలకు పెంచాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరుతూ దేశవ్యాప్త సంతకాల సేకరణ, సిపియస్ రద్దు-పాతపెన్షన్ కొనసాగించాలని 10 వేల మందితో చలో పార్లమెంట్, కోటి సంతకాలతో ఆర్థిక మంత్రికి మెమోరాండం సమర్పణ వంటి కార్యక్రమాలు యస్‌టిఎఫ్‌ఐ నిర్వహించింది. వేలాది మంది ఉపా ధ్యాయుల్ని కదిలించగలిగింది. ఈ కార్యక్రమాలన్నింటిలో ఏపి యుటియఫ్ ముందు భాగంలో వుంది.

**11వ పిఆర్‌సిలో ఐ.ఆర్. ఏప్రిల్ నుండి అమలు చేయాలి**

11వ పిఆర్‌సికి సంబంధించి ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇంటిరిమ్ రిలీఫ్ ఏప్రిల్ నుండే అమలు చేయాలని, మూడు నెలల ఆర్థిక ప్రయోజనం రద్దు చేయడం వలన ఆ మూడు నెలల్లో పదవీ విరమణ చేసిన వారు పిఆర్‌సి ప్రయోజనాలు నష్టపోతారని, పిఆర్‌సి అమలు తేదీ కీలకమైనదని కావున ఏప్రిల్ నుండే ఐ.ఆర్. ఆర్థిక ప్రయోజనం వర్తింప చేయాలని ప్రత్యేక ప్రస్తావన ద్వారాను, బడ్జెట్ ప్రసంగం ద్వారాను, ఆర్థిక మంత్రితోను ప్రాతినిధ్యం చేయడమైనది.

**- ఐ.వెంకటేశ్వరరావు,** ఎమ్మెల్సీ

# పిడిఎఫ్ ప్రాతినిధ్యాలు



**ఐ.వెంకటేశ్వరరావు**
**శాసనమండలి సభ్యులు**

విద్యాశాఖామంత్రితో పలు దఫాలుగా ఉపాధ్యాయుల బదిలీలకు షెడ్యూలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశాము. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సభ్యుల శిక్షణా తరగతుల సందర్భంగా ముఖ్యమంత్రిగారికి ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని విజ్ఞప్తి చేశాము. విద్యా సంవత్సరం ప్రారంభ మైంది కావున రాబోయే సంవత్సరం చేద్దామని సిఎం అభిప్రాయం వెలిబుచ్చారు. స్వల్ప వ్యవధి షెడ్యూల్ ఇచ్చి తప్పనిసరిగా బదిలీలు చేయాలని గట్టిగా చెప్పినా ప్రభుత్వం నేటికీ స్పందించలేదు.

మున్సిపల్ ఉపాధ్యాయుల ముఖ్యమైన సమస్యలపై మున్సిపల్ ఆవాసాలలో అవసరమైన చోట నూతనంగా పాఠశాలలు తెరవాలని, ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, హైస్కూళ్ళలో ఎస్‌జిటి పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని, మున్సిపల్ డైరెక్టరేట్‌లోను, కార్పొరేషన్, మున్సిపాలిటీలో డిప్యుటేషన్‌పై ఉన్న ఉపాధ్యాయులను పాఠశాలలకు పంపించాలని ఇతర సమస్యలపై మున్సిపల్ శాఖామంత్రి బొత్స సత్యనారాయణకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం విజ్ఞప్తి చేయగా వెంటనే తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మున్సిపల్ పాఠశాలలను విద్యాశాఖలో విలీనం చేస్తే ఎలా ఉంటుందనే చర్చ జరిగింది.

పెన్షనర్లకు ఐ.ఆర్. ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రావత్‌కు విజ్ఞప్తి చేశాము.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఐ.ఆర్.ఉత్తర్వులు యిప్పించా లని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శికి విజ్ఞప్తి చేశాము. 010 హెడ్ ద్వారా జీతాలు, హెల్త్‌కార్డులు అమలు, సర్వీస్‌రూల్స్ సమస్యలు పరిష్కరించా లని విద్యాశాఖమంత్రికి విజ్ఞప్తి చేశాము.

సాంఘిక సంక్షేమ ముఖ్యకార్యదర్శి ఎం.రవిచంద్రను కలిసి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సిబ్బందికి ఐ.ఆర్.వర్తింప చేయాలని, వేజ్‌బోర్డు రద్దుచేయాలని, కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్లను రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేయగా ఐ.ఆర్. అమలుకు ప్రభుత్వానికి ఫైలు పంపుతున్నామని, రెగ్యులరైజేషన్ కొరకు ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు. గురుకుల పాఠశాలల సమస్యల మీద ఎమ్మెల్సీలు, సంఘాలతో ఒక సమావేశం నిర్వహించాలని కోరగా అందుకు అంగీకరించారు.

శానిటరీ కేర్ టేకర్స్‌కు గత 2 సం॥లుగా బకాయి ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శికి, విద్యాశాఖమంత్రికి, విద్యాశాఖ కార్యదర్శికి, వెలుగు, ఎస్‌పిడిలతో ప్రాతినిధ్యం చేశాము. జీతాలు వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

డిఎస్‌సి నియామకాలు వెంటనే చేయాలని, ఈలోగా ప్రమోషన్లు, పదవీ విరమణ వలన ఖాళీ అయిన స్థానాల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను వెంటనే నియమించాలని విద్యాశాఖమంత్రికి విజ్ఞప్తి చేశాము.

కర్ణాటక, పర్లా కమిటి సర్టిఫికెట్స్‌తో నియామకమైన 2002 డిఎస్‌సి హిందీ పండితులకు నోషనల్ సీనియార్టీ ఉత్తర్వులు యిప్పిం చాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 24 సం॥ల స్కేలు అమలుకు డిపార్టుమెంట్ పరీక్షలు మినహాయింపు వర్తింపజేస్తూ క్లారిఫికేషన్ యిప్పించాలని, ఇంటరు, డిగ్రీ, కాంట్రాక్టు అధ్యాపకులను రెన్యువల్ చేయాలని, కాంట్రాక్టు అధ్యాపకుల బదిలీలు నిలుపుదల చేయాలని, ఎయిడెడ్ డిగ్రీ కాలేజీ అధ్యాపకులకు హాఫ్ పే లీవు, ఎరండులీవు ఎన్‌క్యాష్ మెంట్ ఉత్తర్వులు యిప్పించాలని ప్రాతినిధ్యం చేశాము. హయ్యర్ ఎడ్యుకేషన్ కమీషనర్, ముఖ్య కార్య దర్శులకు ప్రాతినిధ్యం చేశాము.

పిడిఎఫ్ ప్రాతినిధ్యంతో ట్రిపుల్ ఐ.టి. విద్యార్థులకు 0.3 యాడ్ స్కోర్ అమలు జరిగింది. సిఎం కార్యాలయం, హయ్యర్ ఎడ్యుకేషన్ ముఖ్యకార్యదర్శులతో అనేక దఫాలుగా చేసిన ప్రాతినిధ్యం మేరకు గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మేలు జరిగింది.

రాష్ట్ర విభజన తర్వాత సొంత రాష్ట్రానికి రావాలని కోరుకొంటున్న సుమారు 452మంది ఉపాధ్యాయులను ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ ఉత్తర్వులు యిప్పించాలని, ఎస్‌టి, ఎస్‌సి అన్‌ట్రైన్డ్ ఉపాధ్యాయులకు ప్రమోషన్ అర్హతలు పొందడానికి ఆన్‌డ్యూటీపై శిక్షణ సదుపాయం యిప్పించాలని, 2017లో డిఎఎల్‌లో కాలిపోయిన మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని, డిపార్టుమెంట్ పరీక్షలలో నెగెటివ్ మార్కుల విధానాన్ని ఎత్తివేయాలని, మధ్యాహ్న భోజన పథకం అక్షయపాత్ర ఇతర ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించడాన్ని రద్దు చేయాలని, ఎయిడెడ్ విద్యా సంస్థలలో పనిచేసే సిబ్బందికి, గురుకులాలకు హెల్త్ కార్డులు యిప్పించాలని, 'బెస్ట్ అవైలబుల్ స్కూల్స్' పథకాన్ని రద్దు చేయాలని దీనిపై ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు సంవత్సరానికి 77 కోట్లు ధనం ప్రైవేట్ పాఠశాలకు ఖర్చు చేయడం ద్వారా దుర్వినియోగం జరుగుతోం దని రెసిడెన్షియల్ పాఠశాలను అభివృద్ధి చేయడం ద్వారా ఇంకా మెరుగైన విద్య అందించవచ్చని వంటి అంశాలు ప్రత్యేక ప్రస్తావన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడమైనది.

- ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు సుమారు 1,80,000 పెరిగారని, ప్రమోషన్లు, పదవీ విరమణ వలన ఏర్పడిన ఖాళీల భర్తీకి 2019 డిఎస్‌సి నోటిఫై చేయాలని
- ఎయిడెడ్ కాలేజీల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, ఫ్యాకల్టీలను కనీస వేతనం అమలు చేయాలని
- కస్తూరిబా పాఠశాలల ఉపాధ్యాయులందరికీ కనీస వేతనం ఉత్తర్వులు అమలు చేయాలని
- ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్ విద్యార్థులకు యిచ్చినట్లే ఎయిడెడ్ విద్యార్థులకు ఉచిత దుస్తులు, బూట్లు, శానటరీ నాప్‌కిన్స్ యిప్పించాలని
- జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నైట్‌బాచ్‌మెన్ నియామకాలు చేయాలని, పంచాయితీరాజ్ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేదికి విజ్ఞప్తి చేయడమైనది.
- ఉన్నత పాఠశాలల్లో గ్రంథాలయాల నిర్వహణకు లైబ్రేరియన్ నియామకాలు చేయాలని
- ఆన్‌లైన్‌లో డిఎస్‌సి పరీక్షలు నిర్వహించడం వలన చాలా మందికి అన్యాయం జరిగిందని, నార్మలైజేషన్ ద్వారా న్యాయం చేయాలని కోరుతున్నారని, కావున డిఎస్‌సి అభ్యర్థుల డిమాండ్ పరిష్కరించాలని
- పండిట్, పిఇటి అప్‌గ్రేడేషన్ పోస్టులకు ప్రమోషన్లు వెంటనే యిప్పించాలని విజ్ఞప్తి చేయడమైనది.
- డిఇఓ పూల్ టీచర్లను ఖాళీ పోస్టులలో నియామకాలు చేయాలి.

# ప్రాథమిక విద్యారంగం బలోపేతం కావాలి



ఎన్.కుమార్‌రాజా
రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు

రాష్ట్రంలో ప్రాథమిక విద్యారంగం బలోపేతం కావలసిన అవసరం ఉంది. ప్రాథమిక విద్యారంగం అభివృద్ధి చెందాలంటే ఇప్పటివరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, వాటిలో చదువు కుంటున్న పిల్లలు, వాటిలో చదువు చెబుతున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు కూలంకషంగా అధ్యయనం చేయాలి. చర్చించాలి. ప్రక్క రాష్ట్రాలలోని ప్రాథమిక పాఠశాలల అనుభవాలు పరిగణలోకి తీసుకోవాలి. గతకాలపు తప్పిదాలు సరిదిద్దుకుని అభివృద్ధికి చర్యలు చేపట్టాలి.

**ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పరిస్థితి ఏమిటి?**

రాష్ట్రంలో 1983కు పూర్వం సగానికిపైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉండేవి. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పదహారువేల స్పెషల్ టీచర్ పోస్టులను సృష్టించి ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చేసింది. 1991-92 ప్రాంతంలో కేంద్రం నుండి అదనపు పోస్టులు మంజూరు కావడంతో మరికొన్ని పాఠశాలలకు రెండు, మూడు పోస్టులు సమకూరాయి. ఆ సమయంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యాపథకం (అపెప్) ప్రారంభం అయింది. 1995లో దానిని జిల్లా ప్రాథమిక విద్యా పథకం (డిపెప్)గా మార్చారు. ఈ పథకాల క్రింద నూతన ఉపాధ్యాయుల పోస్టులు మంజూరు అయినప్పుడల్లా నూతన ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయడం ప్రారంభించారు.



అయితే ఈ నూతన ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించేటప్పుడు ఆవాస ప్రాంత జనాభా ఎంత? బడిఈడు గల పిల్లలు ఎంతమంది? ప్రక్కనున్న ప్రాథమిక పాఠశాలకు ఎంత దూరంలో ఉంది అనే అంశాలు పరిగణలోకి తీసుకొనకుండా ఒకే గ్రామంలో రెండు, మూడు ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించారు. దీనితో ప్రతి ప్రాథమిక పాఠశాల ఒకటి లేదా రెండు గదులు, తరగతులు మాత్రం ఐదు ఉండేలా ఏర్పడ్డాయి. ఇక ఒక ఉపాధ్యాయుడు సెలవు లేదా ప్రభుత్వ శిక్షణా తరగతులకు, కాంప్లెక్సు సమావేశాలకు వెళితే ఆ రోజు ఒక ఉపాధ్యాయుడితోనే పాఠశాల నడిచేవి. ఇద్దరు ఉన్న ప్రాథమిక పాఠశాలలు సగం పని దినాలు ఒక్క ఉపాధ్యాయుడితోనే నడిచేవి. ఇటువంటి పాఠశాలలు నేటికి రాష్ట్రంలో అధిక శాతం వున్నాయి.

కాని మన పొరుగున ఉన్న తమిళనాడు, కేరళ రాష్ట్రాలు ఇందుకు భిన్నంగా కేంద్ర, రాష్ట్ర పథకాలు వినియోగించుకున్నారు. నూతన ఉపాధ్యాయ పోస్టులు మంజూరు అయినప్పుడల్లా నూతన పాఠశాలలు ప్రారంభించలేదు. అప్పటికే ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయ సంఖ్యను క్రమంగా పెంచారు. తరగతి గదుల సంఖ్యను క్రమంగా పెంచగా తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక గది వుండేలా ప్రాథమిక పాఠశాలను తీర్చిదిద్దారు. మన రాష్ట్రంలో ఈ ఆలోచన లేకపోవడం వలన ప్రాథమిక పాఠశాల విద్య ప్రజలకు పనికిరాకుండా పోయింది.

తర్వాతకాలంలో సమాచార సాంకేతిక రంగం వేగవంతం కావడంతో ఇంగ్లీషు మీడియంపై మోజు పెరిగింది. ఇంగ్లీషు మీడియం చదివితేనే ఉద్యోగాలు వస్తాయనే భ్రమలు ప్రజల్లో ఏర్పడ్డాయి. దానితో ప్రాథమిక విద్యలో కూడా ఇంగ్లీషు మీడియంపట్ల ఆదరణ పెరిగింది. ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం లేకపోవడంతో అధిక శాతం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు కాన్వెంటులకు పంపడం ప్రారంభించారు. దీనితో 2000 సం।। నుండి క్రమంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు తగ్గడం ప్రారంభం అయింది. మరొక వైపు పట్టణీకరణ ప్రభావం పెరగడం, కౌన్సిలింగ్ విధానం రావడంతో అత్యధిక ఉపాధ్యాయులు తమ నివాసాలను పట్టణాలకు మార్చారు.

పాఠశాల విద్యార్థుల తల్లి దండ్రులు, ప్రజల ఆకాంక్షల మేరకు ఉపాధ్యాయులు ఒక గంటముందుగా పాఠశాలకు రావడం లేదా సాయంత్రం ఒక గంట అదనంగా ఉండటానికి ఇబ్బంది ఏర్పడింది. ఇది కూడా ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పడిపోవడానికి ఒక కారణం అయింది.

అంతేకాకుండా 2000 సం॥ వరకు అపెప్, డిపెప్ వంటి పథకాలు ప్రాథమిక విద్యలో అమలు అయ్యాయి. ఉపాధ్యాయులకు అనేక శిక్షణా కార్యక్రమాలు అమలు చేయబడ్డాయి. తర్వాతకాలంలో వాటి స్థానంలో కొత్త ప్రయోగాలు ప్రారంభం అయ్యాయి. రకరాల పేర్లతో వృత్యాంతర శిక్షణలు ఉపాధ్యాయులకు ఇవ్వబడ్డాయి. కృత్యాధార బోధన అమలు జరిగింది. వేలకోట్ల రూపాయలు వీటికి ఖర్చు చేశారు. కాని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేకపోవడం, ఇద్దరు లేదా ముగ్గురు ఉన్నచోట శిక్షణ పేరిట ఉపాధ్యాయులు వెళితే ఆ పాఠశాల ఒక ఉపాధ్యాయుడితోనే నిర్వహించబడటం తదితర కారణాలతో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకర్షించలేకపోయాయి. తర్వాత కాలంలో మండలంలో మోడల్ ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించినా ప్రయోజనంలేకపోయింది.

ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రైవేట్ విద్యా సంస్థలు పుట్టుకొచ్చాయి. తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించుకున్నారు. కనీస అర్హతలు లేనివారితో బోధన ప్రారంభించారు. ఎల్‌కెజీ, యుకెజి పేరుతో మూడు సం॥లు నిండిన పిల్లలను ప్రాథమిక పాఠశాలల్లో చేర్చుకున్నారు. ఒకసారి పాఠశాలలో చేరితే బయటకు వెళ్ళనివ్వ కుండా అదే పాఠశాలలో కొనసాగేలా ప్రయత్నించారు. ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించారు. ఇటువంటి చర్యలతో పాఠశాల విద్యాశాఖ ఉదాశీన వైఖరితో రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో క్రమంగా విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతూ ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడ్డాయి. ప్రాథమిక విద్య నిర్వీర్యమయింది.

**ఇప్పుడు ప్రభుత్వం ఏమి చేయాలి?**

అస్తవ్యస్తంగా ఉన్న ప్రాథమిక విద్యారంగాన్ని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమీషన్‌ను నియమించాలి. పర్యవేక్షణా వ్యవస్థను కట్టుదిట్టం చేయాలి. గ్రామ, పట్టణ ప్రాంతాలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో తెలుగు మీడియంకు సమాంతరంగా ఇంగ్లీషు మీడియంలో తరగతులు ప్రారంభించాలి. తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ప్రాథమిక పాఠశాలను నిర్వహించాలి. కామన్ స్కూల్ విధానాన్ని తీసుకురావాలి. పాఠశాల నిర్వహణకు ప్రధానోపాధ్యాయుణ్ణి నియమించాలి. పాఠశాల వసతికి తగిన భవనాలు నిర్మించి సౌకర్యాలు కల్పించాలి. మంచినీటి వసతి, టాయిలెట్స్ నిర్వహణ బాధ్యత స్థానిక సంస్థలకు అప్పగించాలి. మధ్యాహ్న భోజన పథక బాధ్యతల నుండి ఉపాధ్యాయులను తప్పించాలి. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించాలి. బోధనకే పరిమితం చేయాలి.

పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. ఇందుకు అంగన్వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చెయ్యాలి. నగర శివారలు, పట్టణాలు, గ్రామాల్లో నూతనంగా ఏర్పడిన కాలనీలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాలి. పాఠశాల యాజమాన్య కమిటీల భాగస్వామ్యం పెంచాలి. తల్లిదండ్రుల కమిటీలను పనిచేయించాలి. ప్రైవేట్ పాఠశాలలను నియంత్రించాలి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు 3 నుండి 5 కి.మీ. పరిధిలో ప్రైవేట్ పాఠశాలల ఏర్పాటుకు అనుమతి నిరాకరించాలి. ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజలకు సరైన అవగాహన కల్పించేలా ప్రోత్సహించాలి.

**ఉపాధ్యాయులుగా మనమేం చేయాలి?**

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడానికి మన పని విధానం మరింతగా మెరుగుపరుచుకోవాలి. ప్రజలు పిల్లల తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా మనమూ మారాలి. పాఠశాల సమాజంలో భాగంకావాలి. ప్రజలకు, పిల్లల తల్లిదండ్రులకు దగ్గర కావాలి. మీ పిల్లలను మా ప్రభుత్వ బడులకు పంపండి మంచిగా చదువు చెబుతామనే భరోసా కలిగించాలి. మన నివాసాలకు, పనిచేసే పాఠశాలకు మధ్య దూరాన్ని తగ్గించాలి. పాఠశాలల పనివేళల అనంతరం అదనపు సమయం కొంత కేటాయించగలగాలి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న వసతులు, విద్యాస్థాయి, కార్యక్రమాలు, అవసరాలు తల్లిదండ్రులు గుర్తించేలా చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయండి మావంతు కృషికి సిద్ధమని ప్రజాప్రతినిధులకు తెలియజెప్పాలి.

ప్రభుత్వం, అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో ప్రభుత్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయవచ్చు. విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తూ ఉచిత ప్రాథమిక విద్యను బడిఈడు గల బాల బాలికలకు అందిస్తే ప్రాథమిక విద్య బలోపేతం కాగలదు.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **–సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**– సంపాదకవర్గం**

# విద్యా విధానం – సంస్కరణలా? సమూల మార్పులా?

**కేతు విశ్వనాథ రెడ్డి**
సాహితీవేత్త, బహుభాషాకోవిందుడు
విమర్శకుడు – కథా రచయిత

**భా**రత దేశంలో విద్యా విధానంలోని విరుద్ధలక్ష్యాలు పంతొమ్మిదో శతాబ్దిలోనే ఒక రూపాన్ని తీసుకున్నాయని చెప్పవచ్చు. అనుచారంగా వస్తున్న సంస్కృత విద్యా సంస్కృతి ప్రధానమైన సంప్రదాయక విద్య స్థానంలో, బ్రిటీష్ వలస ప్రభుత్వ విద్యా విధానం చోటుచేసుకున్నది పంతొమ్మిదో శతాబ్దిలోనే. సాంస్కృతిక పునరుజ్జీవనంలో భాగంగా ఆ విద్యను వ్యతిరేకించినదీ, ఆ విద్యలోని ధనాంశను జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా మార్చుకోవాలని బుద్ధిజీవులు అభిలషించినదీ ఆ శతాబ్దిలోనే. సాంస్కృతిక పునరుద్ధరణ ప్రయత్నంలో జాతీయ దురహంకార ధోరణికి, మత లక్ష్యాలకూ అనుగుణంగా విద్యా విధానం వుండాలని కోరడం ఆరంభమైందీ ఈ శతాబ్దిలోనే. ఈ విరుద్ధ లక్ష్యాలు మన సంస్కరణోద్యమంలోనూ, జాతీయోద్యమం లోనూ చోటు చేసుకున్నాయి.

విద్యా విధానంలో హేతువాద దృష్టినీ, పరిజ్ఞానాన్నీ సంస్కరణోద్యమం ప్రోత్సహించింది. మూఢవిశ్వాసాలను వ్యతిరేకించింది. కానీ మత భావాలను సంపూర్ణంగా తిరస్కరించ లేదు. జాతీయోద్యమ రాజకీయ కార్యక్రమంలో భాగంగా వెలసిన జాతీయ కళాశాలల్లో వృత్తి విద్యలకు ప్రోత్సాహం లభించింది. ఈ కార్యక్రమం దీర్ఘకాలిక సామాజికావసరాలనూ, ఆకాంక్షలనూ పరిగణనలోకి తీసుకోక పోవడంవల్ల నిలదొక్కుకోలేకపోయింది.

స్వాతంత్ర్యానంతరం కాలంలోని విద్యా విధానంలో వలసవాద లక్షణాలు కొనసాగాయి. అంతేకాదు. పాశ్చాత్య విద్యా విధానాలను విచక్షణారహితంగా అంటుగట్టే జాడ్యం వదల్లేదు. విద్యా వ్యవస్థకు అవసరమైన సిద్ధాంతాన్ని రూపొందించటంలో, దాని నిర్మాణం, స్వరూపంలో నిర్దిష్ట సామాజిక లక్ష్యాలకుగానీ, జాతీయ ప్రయోజనాలకుగానీ ప్రభుత్వం ఏనాడూ కట్టుబడలేదు. ఉదాహరణకు పాఠ్యాం శాలను నిర్ణయించడాన్నే తీసుకుందాం. ఒక ప్రాంతంలోని స్థితిగతులను, లేదా జాతీయ పరిస్థితులను దృష్టిలో వుంచు కోకుండా భాషా సాహిత్య పాఠ్యాంశాలూ, విజ్ఞాన సాంకేతిక శాస్త్రాల పాఠ్యాంశాలు, సామాజిక శాస్త్రాల పాఠ్యాంశాలు అన్ని స్థాయిలలోనూ రూపొందిస్తున్నారు. బోధనా మాధ్యమ సమస్య విషయంలోగానీ, ప్రాంతీయ భాషల్లో విద్యా బోధన విషయమైగానీ ఇంతవరకు ఒక అంగీకృత జాతీయ విధానం లేదు. తెలుగులో అయితే గ్రాంధిక, వ్యావహారిక శైలులు కూడా ఇప్పటికీ ఒక సమస్యే.

ప్రభుత్వ విద్యా విధానంలో ఏ లక్ష్యాలూ లేవు. అవి గాలివాటం లక్ష్యాలు కాబట్టి ఎన్‌సిఇఆర్‌టి మాధ్యమిక పాఠశాలలకోసం తయారు చేసిన చరిత్ర పాఠ్యగ్రంథాల విషయంలో జనతా ప్రభుత్వ హయాంలో జరిగిన గొడవలు అందరికీ గుర్తువుండే వుంటుంది. అలాగని కేంద్రంలో అంతుకుముందున్న ప్రభుత్వంగానీ, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వంగానీ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలుగానీ ప్రజాస్వామ్య ధోరణులకు విద్యలో పట్టం కట్టాయని కాదు అర్థం. **ఏ శక్తులు ఏ సమయంలో బలాన్ని ప్రదర్శిస్తాయో, వాటి ప్రభావాలు ప్రత్యక్షంగానో పరోక్షంగానో మన విద్యా విధానంమీద పడుతున్నాయనేదే ఇక్కడ పాయింటు,** అందుకే గాలివాటం విద్యా విధానం. ఈ మధ్య విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కూడా ఈ విధానం ఫలితమే.

మరి ఇప్పుడు మన విద్యా విధానం మీద ప్రభావం నెరపుతున్న శక్తులేమి? పర్యవసానాలేమి? అన్న ప్రశ్నలు సహజంగానే తలయెత్తుతాయి. వాటి ప్రభావాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తున్నాయా అనే ప్రశ్న కూడా సహజంగానే తలయెత్తుతుంది.

**అటు మత దురహంకారంలో జాతీయతను దర్శించేవాళ్ళు, ప్రాచీన సంప్రదాయంలో సకల సామాజిక ధర్మాలనూ, సాంస్కృతిక విలువలనూ అవగాహన చేసేవాళ్ళు వున్నారు. ఇటు శాస్త్ర సాంకేతిక విజ్ఞానంలోనూ, సహజ జీవితంలోనూ, ప్రజా జీవితంలోనూ విద్యా లక్ష్యాలనూ, ప్రయోజనాలనూ చూసేవాళ్ళున్నారు. వీళ్ళలో కొందరు ఇప్పటి విద్యా విధానానికి పునాది అయిన భౌతిక జీవితం సమూలంగా మారితే తప్ప మోక్షం లేదంటున్నారు. 'మార్పుకోసం విద్యావిధానం'కాక మారే విధానం మీద దృష్టివున్న ప్రభుత్వం రెండు పోకడల మధ్యన వుంది.**

**అందువల్లనే** మన విద్యా విధానం శాస్త్రీయ, **అశాస్త్రీయ కుహనా వైజ్ఞానిక పునరుద్ధరణ, విజ్ఞాన వికాస వ్యతిరేక ధోరణుల అపవిత్ర కూటమిగా తయారయింది. దాని ప్రభావం వల్ల విద్యార్థికి చదువుకోవడానికి తగిన వాతావరణాన్ని కల్పించడంలోనూ (వసతి, ఉపాధ్యాయ : విద్యార్థుల నిష్పత్తి), చదువుపట్ల ప్రేరణ కల్పించడం లోనూ, పాఠ్య ప్రణాళికల్ని రూపొందించడంలోనూ, పరీక్షా విధానాల్లో నూ, సమాజ వ్యక్తి సంస్కారాన్ని వికసింపచేయడంలోనూ, భవిష్యత్తు పట్ల విశ్వాసాన్ని కల్గించడంలోనూ, ప్రజానుకూలమైన సాంస్కృతిక విలువలను యేర్పచడంలోను ఒక అస్తవ్యస్తత ఏర్పడింది. ఈ అస్తవ్యస్తత కారణంగానే ఏనాడు ఇంతగా లేని పరాఙ్ముఖత్వం అనే సామాజిక రోగం విద్యార్థిలోకంలో చోటు చేసుకుంది. సకల స్థాయిల్లోనూ చోటు చేసుకుంది. పాఠశాలలో అడుగుపెట్టినప్పటి నుంచీ చోటుచేసుకుంది. సకల మానవతా విలువల పట్ల నిరాసక్తతను పెంచుతోంది. కాయకష్టానికీ, మేధో శ్రమకు మధ్య అగాధాన్ని సృష్టిస్తోంది. జ్ఞానం, అవగాహన, ఆచరణ – వీటి మధ్య సమన్వయం లేకుండా చేస్తోంది.**


ఈ పరాఙ్ముఖత్వం మన సామాజిక జీవిత స్థితికి దృష్టాంతం కావచ్చు. మన సామాజిక రంగాలన్నిటా చోటుచేసుకున్నందుకు తార్కాణం కావచ్చు.

ఈ రోగం తొలగిపోయే మార్గం లేదా? ప్రజా సాంస్కృతిక విలువల పట్ల మన విద్యాతరాలను సుముఖం చేసే మార్గాలు లేవా? ఇవి ఈనాటి బుద్ధిజీవులు పట్టించుకోవలసిన ప్రధాన సమస్యలు.

**(తరువాయి 19వ పేజీ )**

# క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ ప్రపంచీకరణ పోరాటం

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి అమెరికా మధ్యవర్తిత్వాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ కోరారని వార్త; భీమారంగంలో 100% విదేశీ పెట్టుబడులు; పరిశోధన కోసం విదేశీ యూనివర్సిటీలకు ఆహ్వానం; మన వ్యవసాయాన్ని ప్రపంచ మార్కెట్టుతో అనుసంధానం; దేశీయ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం; సరిగ్గా 77 సం॥ల క్రితం విదేశీ పాలన, విదేశీ పెత్తనం, విదేశీ పాలకులు దేశం విడిచిపోవాలని కొన్ని వేలమంది భారతీయులు ఆత్మత్యాగం, లక్షలాదిమంది పోరాటం చేసిన ''క్విట్ ఇండియా'' నినాదం; ఈ పోరాటాన్ని కించపరుస్తూ నీరు కార్చుతూ స్వదేశీ ముసుగులో విదేశీయులను రెడ్ కార్పెట్‌తో ఆహ్వానిస్తున్న తీరు "క్విట్ ఇండియా" స్ఫూర్తి మనోభావాల రావణకాష్టంలో కాలిపోతుందా? ప్రస్తుత పరిస్థితి చూస్తే అవుననే అనిపిస్తుంది.



**ఎన్.వెంకటేశ్వర్లు**
**యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు**

### క్విట్ ఇండియా పూర్వరంగం

పెట్టుబడులకు మార్కెట్ కోసం సామ్రాజ్యవాద దేశాల మధ్య ప్రారంభమయిన యుద్ధం, క్రమేపీ ఫాసిజం, నాజీయిజం పైచేయి సాధించి ప్రపంచాన్ని కబళించే యుద్ధంగా మారి, ప్రపంచ పేద ప్రజల ఆశాకిరణం సోవియట్ సామ్యవాదాన్ని మొగ్గలోనే తుంచాలనే ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజలే సైనికులుగా మారి భూమి మీద ప్రజల స్వర్గ ధామాన్ని రక్షించుకొనే సోవియట్ ప్రజలు ఒకవైపు; జాతి అహం కారంతో లక్షలాదిమందిని ఊచకోతకోస్తూ భయానక వాతావరణాన్ని, ప్రదర్శిస్తున్న పాలకులు ఒకవైపు; వ్యాపారం కోసం భారతదేశం వచ్చి అనైక్యతలను సృష్టించి, పరిపాలకులుగా మారి దేశ సంపదను యావత్తూ దోపిడీచేస్తున్న బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా భారత ప్రజలు చేస్తున్న పోరాటం. సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ఇండియాలో జరుగుతున్న పోరాటం; విదేశీ వస్త్రాల బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, శాసనోల్లంఘున, లాంటి ఉద్యమాలు ప్రజలను కదిలించినా, అంతర్జాతీయంగా ఫాసిజం పై జరుగుతున్న సమరశీల పోరాటం, భారత ప్రజలలో అసంతృప్తి అనివార్యంగా జాతీయ కాంగ్రెస్ గాని, జాతీయ ఉద్యమ నాయకులుగాని మిలటెంట్ పోరాటానికి పిలుపు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకే విజయమో వీరస్వర్గమో "డూ ఆర్‌డై" పిలుపు 1942 ఆగస్టు 8న ఇచ్చారు.

### క్విట్ ఇండియా పోరాటం

క్విట్ ఇండియా పోరాటం దేశంలోని సాధారణ ప్రజలను కదిలించింది. సమరశీల పోరాటాలు చేశారు. 1942 ఆగస్టు 9వ తేదీ తెల్లవారు జామునే అగ్రనాయకత్వాన్ని అరెస్టు చేశారు. ఐనా ప్రజలు ప్రతి ఒక్కరూ సాయుధులై పోరాటాన్ని కొనసాగించారు. 10వేల మంది కార్యకర్తలు అమరులైనారు. ప్రభుత్వం అత్యంత పాచివికంగా ఉద్యమాన్ని అణిచివేసింది. అంతర్జాతీయంగా ఫాసిజంపై జరుగుతున్న యుద్ధం, ప్రజా యుద్ధంగా మారిన పరిస్థితిని జాతీయ ఉద్యమ నాయకత్వం అంచనా వేయలేకపోయింది. ఏమైనా ప్రజల సమరశీల పోరాటం. ప్రపంచయుద్ధంలో ఫాసిజం ఓడిపోవటం, సామ్రాజ్యవాదం బలహీనపడటం అనివార్యంగా బ్రిటీష్ వారు భారతదేశంకి స్వాతంత్ర్యం ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అందుకే క్విట్ ఇండియా పోరాటం ఆగస్టు విప్లవంగా మనం భావిస్తున్నాం.

### నాడు దొంగ – నేడు దొర

సామ్రాజ్యవాది బ్రిటీష్‌వారు మన సంపదను దోచుకు పోయే దొంగ. అలాంటి విదేశీపాలన నుండి విముక్తి కోసం ప్రజలందరు పోరాడాలి. అహింసా పద్ధతి, అవసరమైతే క్విట్ ఇండియాలాంటి మిలటెంట్ పోరాటం చేసైనా విదేశీపాలన అంతంచేసి సార్వభౌమత్వ కలిగిన స్వతంత్ర భారతాన్ని సాధించుకొందాం అని జాతీయ ఉద్యమ నాయకులు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం సిద్ధించి 72 సం॥ల అనంతరం క్విట్ ఇండియా పిలుపు ద్వారా విదేశీలయాలను గడగడలాడించిన భారతావనికి వారసులుగా చెప్పబడే పాలకులు, నేడు విదేశీ నిధులు లేకుండా అభివృద్ధి ఎలా సాధ్యం అని ప్రశ్నిస్తున్నారు. విదేశీ నిధులు రావడానికి ఎలాంటి ఆటంకాలు లేని చట్టాలను తయారు చేస్తున్నారు. కార్మికుల హక్కులపై దాడి, పారిశ్రామికుల హక్కులకు భంగం కలగకుండా చూడడానికి ప్రయత్నిస్తున్నారు. లౌకికత్వం, ఏకత్వంలో భిన్నత్వ భావనలకి విరుద్ధమైన ఆలోచనలు నేటి పాలకవర్గాలు చేస్తూ, నాటి దొంగను దొరగా పొగుడుతూ ప్రజల సమస్యలను ఒప్పించేస్తున్నారు.

1991-92 నుండి 2018-19వరకు 4,32,439 కోట్ల ప్రభుత్వరంగ సంస్థల వాటాలను అమ్మివేశారు. 2019-20 సం॥లో 1.05లక్షల కోట్లు వాటాలను అమ్మాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. విదేశీ పెట్టుబడులు అన్ని రంగాలలోకి ఆహ్వానిస్తున్నారు. భీమా రంగంలో 100% విదేశీ నిధులకు అనుమతి, రైల్వేల ప్రైవేటీకరణ, విమానయానరంగం ప్రైవేటీకరణ, 9.4 లక్షలకోట్లు బడా సంస్థల మొండి బకాయిలు రాబట్టలేక, 2019-20 బడ్జెట్‌లో ప్రభుత్వరంగ బ్యాంకులకు పెట్టుబడి క్రింద 70 వేలకోట్లు కేటాయింపు. బ్యాంకుల జాతీయకరణ ప్రజల అభివృద్ధికి, పరిశ్రమల అభివృద్ధి ద్వారా ఉద్యోగాల సంఖ్య కల్పనకు ఉపయోగపడిందా? రూపాయి కూడా

**(తరువాయి 20వ పేజీ )**

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ:**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు**
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న :** నేను 24 సం॥ల స్కేలు తీసుకున్న తర్వాత ఎస్‌జిటి నుండి ఎస్ఏగా పదోన్నతి పొందాను. నాకు ఇంకా 13 సం॥ల సర్వీసువుంది. పదోన్నతి పోస్టులో 6 సం॥లు 12 సం॥ల స్కేళ్ళు ఇస్తారా?

**-బి.డి.ఆర్.ప్రసాద్, చల్లపల్లి**

**జవాబు :** జిఓ ఎంఎస్ నం.68 ఆర్థిక; తేది.12.06.2015 ప్రకారం 24 సం॥ల స్కేలు పొందిన తర్వాత పదోన్నతి పొందితే పదోన్నతి పోస్టులో ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీంకి అర్హత ఉండదు. అంటే 6,12 తదితర స్కేళ్ళు మంజూరు చేయబడవు.

**ప్రశ్న :** ఎస్‌జిటిగా 24 సం॥ల స్కేలు పొందిన ఉపాధ్యాయుడు ఎస్ఏగా పదోన్నతి పొందితే అతని ఇంక్రిమెంట్ కొన సాగుతుందా?

**- బి.ఎస్.మూర్తి, విశాఖపట్నం**

**జవాబు :** 24 సం॥ల స్కేలు పొందిన తర్వాత పదోన్నతి పొంది నప్పుడు అతని వేతనం ఎఫ్ఆర్ 22ఎ(1) ప్రకారం నిర్ణయించబడుతుంది. క్రింది పోస్టులో ఇంక్రిమెంట్ తేదీనాడు ఎఫ్ఆర్ 31(2) ప్రకారం వేతన పునస్థీకరణ చేయబడుతుంది. అనగా క్రింది కేడర్‌లో ఇంక్రిమెంట్ తేదీ కొనసాగుతుంది.

**ప్రశ్న :** 18 సం॥ల ఇంక్రిమెంట్ పొందిన తరువాత ప్రమోషన్ వస్తే పదోన్నతి పోస్టులో ఏఏ స్కేళ్ళకు అర్హత ఉంటుంది.

**- పి.నందివర్ధనం, గుంటూరు**

**జవాబు :** ఆర్థికశాఖ లేఖ సంఖ్య 14531/140/పిసి-2/2008 -2; తేది.18.02.2009 ప్రకారం అర్హతలుంటే పదోన్నతి పొందిన పోస్టులో అన్ని రకాల ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళని పొందవచ్చు.

**ప్రశ్న :** నేను స్పెషల్ టీచర్‌గా రూ.398/-ల వేతనంపై 15.11. 1990నుండి 07.03.1990 వరకు పనిచేశాను. జిఓ 28; తేది.01.03.2019 నాకు వర్తిస్తుందా?

**- ఎస్.ఎస్.ఆనంద్, తిరువూరు**

**జవాబు :** వర్తిస్తుంది.

**ప్రశ్న :** డిపార్ట్‌మెంట్ టెస్టులు పాస్‌కాకపోయినా 24 సం॥ల స్కేలు మంజూరు చేశారు. తదుపరి పదోన్నతి పొందగా ఎఫ్ఆర్ 22ఎ(1) ప్రకారం వేతన నిర్ణయం చేశారు. 24 సం॥ల స్కేలు రద్దుచేసి 22(బి) ప్రకారం వేతన నిర్ణయం చేయ వచ్చా?

**- కేశవులు, నెల్లూరు**

**జవాబు :** మీకు అర్హత లేకుండా మంజూరు చేసిన 24 సం॥ల స్కేలు రద్దు చేయాలి. అనంతరము ఎఫ్ఆర్ 22(బి) ప్రకారం వేతన నిర్ణయం చేయవచ్చు.

**ప్రశ్న :** మున్సిపల్ పాఠశాలలో పదోన్నతి పొందినప్పుడు హాజరు పట్టీలో ఎవరిపేరు ముందు రావాలి?

**- ఎం.నాగేశ్వరరావు, గూడూరు**

**జవాబు :** పదోన్నతి జాబితాలో ముందున్న వారే సీనియర్ అవుతారు. కాబట్టి ఆ ప్రకారమే హాజరు పట్టీలో పేర్లు రాయవలసి వుంటుంది.

**ప్రశ్న :** ఒక ఉపాధ్యాయుడు రిఫరల్ కంటి ఆసుపత్రిలో కాటరాక్ట్ చేయించుకొన్నారు. మెడికల్ రీయింబర్స్ మెంట్‌కు దరఖాస్తు చేయగా రీయింబర్స్‌మెంట్ వర్తించదని అంటు న్నారు. వాస్తవమేనా?

**- పి.నాగుల్‌మీరా, కర్నూలు**

**జవాబు :** వాస్తవమే. జిఓ ఆర్‌టి నం.345 హెల్త్& ఫ్యామిలీ డిపార్ట్‌మెంట్; తేది.21.08.2018 ప్రకారం 204 వ్యాధులను మెడికల్ రీయింబర్స్ మెంట్ పరిధి నుండి తొలగించి, హెల్త్‌కార్డులకే పరిమితం చేశారు. వాటిలో కాటరాక్ట్ కూడా ఉన్నందున మెడికల్ రీయింబర్స్ మెంట్ వర్తించదు.

## SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాస పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

- సంపాదకవర్గం

(18వ పేజీ తరువాయి)

బ్యాంకుల్లో పొదుపు చేయని దేశీయ, విదేశీయ కార్పొరేట్‌లకు ఉప యోగపడింది? దేశంలో 20కోట్లమంది ఆకలితో అలమటిస్తుంటే అదానీ, అంబానీ ఆస్తులు 500% పెరిగాయి. వ్యవసాయం మీద, వ్యవసాయ అనుబంధ పనులమీద ఆధారపడేవారు దేశంలో 60% వున్నారు. నయా ఉదారవాద విధానాల ఫలితం మన వ్యవసాయాన్ని ప్రపంచ మార్కెట్‌తో అనుసంధానం చేసి సాగు సంక్షోభానికి గురి అయ్యేటట్లు చేశారు. ఉపాధీ హామీ పథకాన్ని కొనసాగించలేము అని సాక్షాత్తు కేంద్రమంత్రి ప్రకటించారు. దేశ, విదేశీ కార్పొరేట్ శక్తులకు ప్రజాధనాన్ని దోచి పెడుతున్న ప్రభుత్వం కనీస వేతనం 18వేలు నుండి 9వేలకు తగ్గించింది.

ప్రపంచీకరణ ద్వారా విదేశీ సంస్థలను ఎలాంటి ఆంక్షలు లేకుండా అనుమతిస్తున్న ప్రభుత్వం, ఆర్థిక స్వావలంబనకు తిలోద కాలు ఇవ్వడమే కాకుండా విదేశీయులకు ఉపయోగపడే ఎగుమతి ఆధారిత ఉత్పత్తిని చేయడానికి వేలాది ఎకరాల భూమిన రొయ్యల సాగుకి అనుకూలంగా మార్చివేసింది.

### ప్రపంచీకరణ – భావాజాలరంగం

1991లో ప్రపంచీకరణ భారత దేశంలోకి ప్రవేశ పెట్టబడిన తరువాత ప్రజల హక్కులు హరించబడుతూ, కార్పొరేట్‌ల లాభాల కోసం దోపిడీని తీవ్రతరం చేస్తున్నకొద్దీ ప్రజలలో వస్తున్న అసంతృప్తులు సంఘటిత రూపాన్ని తీసుకోకుండా వ్యక్తివాదాన్ని ముందుకు తెచ్చి, కెరియరిజమ్, వినిమయతత్వాన్ని పెంచడం, సమిష్టి సమస్యల పరిష్కారంకంటే వ్యక్తిగత సమస్యల పరిష్కారంకు ప్రాధాన్యత ఇచ్చేలా “సంఘం” రూపాన్ని విచ్ఛిన్నం చేస్తుందీ ప్రపంచీ కరణ భావజాలం. మనుష్యులను కొనుగోలు యంత్రాలుగా మార్చడం. మనుష్యులు ప్రపంచంలో వస్తువులు కారు, వస్తువుల ప్రపంచంలో మనుష్యులుగా మార్చేస్తున్నారు. మనం ఎదుర్కొంటున్న సమస్యలకు కారణం మనమే. మనం మారితే సమాజం మారి పోతుంది. రాజకీయ, ఆర్థిక విషయాలమీద ఆసక్తి లేకుండా చేయడం ద్వారా ఆయా రంగాలలో వస్తున్న మార్పులను అర్థం కాకుండా చేస్తుంది.

దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి దోపిడీ చేస్తున్నా ప్రజల మనోభాల ప్రచారం హోరులో గమనించని పరిస్థితి. ప్రపంచబ్యాంకు ఋణం మన రాష్ట్రానికి రాకుండా ఆగిపోతే నీది బాధ్యత అంటే కాదు నీది బాధ్యత అని వాదులాడుకోవడం తప్ప, అసలు ప్రపంచబ్యాంకు అప్పులేకుండా దేశీయ వనరులను వినియోగించుకొందాం అనే ఆలోచన ప్రభుత్వం కాని, ప్రజలుకాని చేయకపోవడం ప్రపంచీకరణ బావ జాలంలో మునిగిపోవడమే.

టీవీ సీరియల్స్‌లో వస్తున్న కథనాలు గురించి ఆలోచించడం తప్ప నిత్య జీవితంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం, పోరాటం అంశాలు ఆలోచించడం మానివేస్తున్నాము. విదేశీ భావజాలం, విదేశీ వస్తువులు ఇబ్బడిముబ్బడిగా దేశంలోకి వచ్చిపడుతున్నా ఎలాంటి ప్రతిఘటన లేకుండా స్వాగతించే మానసిక ఆలోచనలను విజయ వంతంగా పెంపొందించింది. పోరాటం, సమిష్టితత్వం, లౌకికతత్వం ఏకత్వంలో భిన్నత్వం, సమానత్వం లాంటి మాటలు మాట్లాడేవారు అభివృద్ధి నిరోధకులు అనే స్థాయికి భావజాలాన్ని వంటపట్టించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిని చంపి కార్పొరేట్‌ల రక్షణే దేశ రక్షణగా భావజాలాన్ని మార్చివేశారు.

### క్విట్ ప్రపంచీకరణ

ప్రపంచీకరణ నదులనుసైతం ప్రైవేటీకరణ చేస్తుంది. లాటిన్ అమెరికాలో నదుల, ఆయిల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు జరిగాయి. విజయవంతం అయ్యారు. ఉద్యోగ, ఉపా ధ్యాయులకు పెన్షన్ అర్హత లేకుండా చేసిన నూతన పెన్షన్ విధానం ప్రపంచీకరణలో భాగమే. నూతన విద్యావిధానం 2019లో 4 సం॥ల డిగ్రీకోర్సు విదేశీ యూనివర్శిటీల ఉపయోగార్ధమే. 8వ తరగతి తరువాత రెండు రకాల విద్యను ప్రవేశపెట్టడం ప్రపంచీకరణే. ఉద్యోగ కల్పనను దెబ్బదీసి నిరుద్యోగ సైన్యాన్ని పెంచి శ్రమశక్తిని విదేశీ కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా అందించే ప్రక్రియ జరుగుతుంది.

ప్రపంచీకరణకు వ్యతిరేకంగా ఆయారంగాల్లో ప్రతిఘటన జరుగుతుంది. ఈ ప్రతిఘటన సంఘటితం అయితేనే ప్రపంచీకరణ ను తిప్పికొట్టగలం. ఈ పోరాట క్రమంలో ప్రజలు సంఘటితం కాకుండా కులం, మతం, దేశభక్తి, మనోభావాల ఉచ్చులో మనలను పడవేసి ప్రపంచీకరణ మనగలగడానికి దోహదపడే పాలకవర్గాల ఎత్తులపై జాగ్రత్త వహిస్తూ క్విట్ ప్రపంచీకరణని విజయవంతం చేద్దాం.

---

(పేజీ 17వ తరువాయి)

## విద్యా విధానం – సంస్కరణలా? సమూల మార్పులా?

ఇప్పటి విద్యా విధానంలో సంస్కరణల ద్వారా ఈ సమస్యా పరిష్కరణ సాధ్యమవుతుందా లేదా దీన్ని సమూలంగా మార్చాలా? సమూలమైన మార్పు రాజకీయ వ్యవస్థ మారందే సాధ్యం కాదు కాబట్టి అంతవరకు ప్రత్యామ్నాయమేమిటి? ఇక్కడ విద్యారంగంలో చాపకింద నీరులాగా కృషి జరుగుతున్న మత, అర్ధమత సంస్థలనూ, మత భావాలకు కట్టుబడిన కొన్ని రాజకీయ సంస్థలనూ గుర్తుకు తెచ్చుకుంటే మంచిది.

ప్రజా జీవితంలోనూ, ప్రజా సంస్కృతిలోనూ చూసే జాతీయ విద్యా లక్ష్యాలు ఇప్పుడు ఎక్కడ ఏ విధంగా ఫార్మల్ విద్యా విధానం లోనూ, నాన్ ఫార్మల్ విద్యా విధానంలోనూ చేపట్టాలన్నదే మనం ఆలోచించవలసిన అంశమని నా అభిప్రాయం. దీనిమీద విస్తృతంగా చర్చ జరిగి **ప్రగతిశీలమైన ఆధునిక తాత్విక ప్రాతిపదికన కలిగిన ఒక ఆచరణాత్మకమైన కార్యక్రమం, మానవుడే ఇల మహాను భావుడుగా రూపొందించే కార్యక్రమం పాఠశాల స్థాయినుండి పరిశోధనా, సమాజంలో మౌలికమైన మార్పుల కోసం జరిగే పోరాటంలో భాగంగానే రూపొందించుకోవాలి. దాన్ని అమలు జరిపించాలి. లేకపోతే మన విద్యా విధానంలో మధ్యయుగం కొత్త కొత్త రూపాల్లో ప్రవేశించి జాతిని ఇంకా నిర్వీర్యం చెయ్యటానికి ఎంతోకాలం పట్టదు. పెళ్ళికుదిరితేగాని పిచ్చి కుదరదు. పిచ్చి కుదిరితేగాని పెళ్ళి కుదరదు అన్న సామెతను యాంత్రికంగా పాటిస్తే పెళ్ళీ కుదరదు. పిచ్చీ కుదరదు.**

**ఈ వ్యాసం విద్యావికాస పుస్తకం నుండి తీసుకోబడింది.**

**పాఠశాలల, విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలపై విద్యాశాఖామంత్రికి యుటియఫ్ ప్రాతినిధ్యం**

ఆగస్టు 8న గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలతో జరప తలపెట్టిన సమావేశ ఎజెండాగా చేర్చవలసిన అంశాలపై యుటియఫ్ విద్యాశాఖామంత్రికి ప్రాతినిధ్యం చేసింది.

**డిఎస్‌సి -2018 ఉపాధ్యాయ నియామకాల్లో లోపాలను సవరించాలి - పాఠశాల విద్యాకమీషనర్‌కు ప్రాతినిధ్యం**

డిఎస్‌సి-2018 ఉపాధ్యాయ నియామకాల్లో పశ్చిమగోదావరి జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) పోస్టుల నియామకంలో ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా జరిగిన లోపాలను సవరించాలని పాఠశాల విద్యా కమీషనర్‌ను కోరడమైనది.

**మున్సిపల్ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి**

మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులలోని మార్గదర్శకాలలో మార్పులు చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

1. సర్‌ప్లస్ ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ కమీషనర్ పరిధిలోనే జరపాలి.
2. యుపి పాఠశాలలో ప్యాట్రన్ ప్రకారం సబ్జెక్ట్ టీచర్లు లేని చోట ఆ పోస్టులలో పనిచేస్తున్న ఎస్‌జిటిలను సర్‌ప్లస్ నుండి మినహాయించాలి.
3. మున్సిపాలిటీల్లో యుఎల్‌బి కో-ఆర్డినేటర్లు తదితర బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి.
4. సీనియార్టీ జాబితాలపై వచ్చిన అప్పీల్స్‌ను వెంటనే పరిష్కరించాలి.

**ప్రత్యేక డిఎస్‌సి నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలి**

2018 డిఎస్‌సిలో తక్కువ పోస్టులు ప్రకటించడం, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు రావడం, రిటైర్మెంట్స్ కలిపి 30వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వెంటనే ప్రత్యేక డిఎస్‌సి నిర్వహించి ఖాళీలు భర్తీ చేయాలని విద్యాశాఖామంత్రికి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి, పాఠశాల విద్య కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది..

**ఉపాధ్యాయుల డెప్యుటేషన్లు రద్దు చేయాలి**

ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెరగడం వలన వేలాది పోస్టులు ఖాళీగా ఉండటం వలన పాఠశాలలో తీవ్ర ఇబ్బందిగా ఉందని, గత డెప్యుటేషన్స్ అన్నీ రద్దుచేసి, విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని విద్యాశాఖ మంత్రి, పాఠశాల విద్య ముఖ్యకార్యదర్శికి, పాఠశాల విద్య కమీషనర్ కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**ఎస్ఎస్ఏ పిఓలుగా విద్యాశాఖ వారినే నియమించాలి**

రాష్ట్రంలో పలు జిల్లాలలో ఎస్ఎస్ఏ పిఓలుగా విద్యాశాఖకు సంబంధంలేని వివిధ శాఖలకు చెందిన వారు డెప్యుటేషన్‌పై పని చేస్తున్నారని, అలాంటివారిని ఎస్ఎస్ఏ పిఓలుగా నియమించాలని విద్యాశాఖామంత్రిని, పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శికి, పాఠశాల విద్య కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి**


పి.బాబురెడ్డి

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సంబంధించిన పలు సమస్యలు పరిష్కరించాలని విద్యాశాఖ మంత్రిని, పాఠశాల విద్య ముఖ్యకార్యదర్శికి, పాఠశాల విద్య కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

1. విద్యాశాఖ నిబంధనల మేరకు విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి పరిశీలించి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి.
2. ఉపాధ్యాయ సర్దుబాటు పూర్తి అయిన తరువాత ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి.
3. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలి.
4. ఎయిడెడ్ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంకు అనుమతి ఇవ్వాలి. వారికి ఉచిత పుస్తకాలు అందించాలి.
5. ఎయిడెడ్ పాఠశాలలోని విద్యార్థులకు కూడా షూస్ పంపిణీ చేయాలి.
6. ఎయిడెడ్ ఉపాధ్యాయుల ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం, అర్ధజీతపు సెలవులు మంజూరు తదితర ఉత్తర్వుల మంజూరు అధికారం ఎంఇఓలకు ఇవ్వాలి.

**ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో సిఆర్‌టిల 12 నెలల వేతనం ఇవ్వాలి**

ఇంటర్మీడియేట్, ఉన్నత విద్యాశాఖలో మాదిరిగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లోని సిఆర్‌టిలకు 12 నెలల వేతనం 10 రోజుల గ్యాస్ పీరియడ్‌తో అమలు చేయుటకు ఉత్తర్వులు ఇవ్వాలని ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**పెన్షనర్లకు మధ్యంతర భృతి ఇవ్వాలి**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన మాదిరిగానే పెన్షనర్లకు కూడా 27% మధ్యంతరభృతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**సీతంపేట ఐటిడిఏ పరిధిలో .....**

సీతంపేట ఐటిడిఏ పరిధిలో అర్హులకు గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించాలని, 10+2+3+ వివాదం తొలగించి అర్హులైన ఉపాధ్యాయులకు గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి కల్పించాలని, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శికి, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌ను కోరడమైనది.

**ఎస్‌టి అన్‌ట్రైన్డ్ టీచర్లను ఉద్యోగంలో చేరిన తేదీ నుండే సీనియార్టీ లెక్కించాలి**

ఎస్‌టి అన్‌ట్రైన్డ్ టీచర్ల సర్వీస్ అర్హతలు పొందు తేదీ నుండి కాకుండా, స్పెషల్ టీచర్ల మాదిరిగా ఉద్యోగంలో చేరిన తేదీ నుండే లెక్కించాలని పాఠశాల విద్య కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

# సదస్సులు - సమావేశాలు

**విజయనగరం జిల్లా**

## డిఎస్‌సి-2018 అభ్యర్థులను వెంటనే భర్తీ చేయాలి




యుటియఫ్ జిల్లాస్థాయి మధ్యంతర కౌన్సిల్ సమావేశం బొబ్బిలి సంస్థానం హైస్కూల్‌లో జిల్లా అధ్యక్షులు రమేష్ పట్నాయక్ అధ్యక్షతన ఆగష్టు 4న జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో గల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా పాఠశాలల మౌలిక వసతులు సమస్యలు పరిష్కారం చేయాలని, యాప్‌ల భారాన్ని తగ్గించాలని, 398 స్పెషల్ టీచర్లకు అందరికీ నోషనల్ ఇంక్రిమెంట్లు అమలు చేయాలని, అమ్మఒడి ప్రభుత్వ పాఠశాలలకు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరుగనున్న జిల్లా, రాష్ట్ర స్థాయి ధర్నాలను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అనంతరం పంచాయితీరాజ్, మున్సిపల్, ఐటిడిఏ, ఎయిడెడ్, మోడల్ స్కూల్సు, కెజిబివి టీచర్ల సమస్యలపై మహిళా టీచర్ల సమస్యలపై, టీచర్ల కొరతపై, సర్వీస్ రూల్సు సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర కార్యదర్శి డి.రాము, రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి, కె.శేషగిరి, టి.రమేష్, రాజామణి, ఎ.సత్యశ్రీనివాస్, జె.ఎ.ఆర్.కె.ఈశ్వరరాత్రి లపై విషయాలపై మాట్లాడారు. జిల్లా సహాధ్యక్షులు పి.మధుసూధన రావు పాల్గొన్నారు.

సమావేశంలో జిల్లా కార్యదర్శులు వి.ప్రసన్నకుమార్, బి.విజయ్ కుమార్, పి.లక్ష్మణ, ఎ.కుసుమన్న, ఎస్.నాగరాజు, కృష్ణం నాయుడు, ఉమామహేశ్వరరావు, వాసుదేవరావు, కృపానందు, భాస్కరరావు, కూర్మారావులు పాల్గొన్నారు. 34 మండలాల నుండి, 4 మున్సిపాల్టీల నుండి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

## యుటియఫ్ సామాజిక స్పృహకు నిలువెత్తు నిదర్శనం కుటుంబ సంక్షేమ పథకం

**సఖినేటిపల్లి :**



జులై 4వ తేదీన దివంగత నల్లి మనోహర్ కుటుంబ సభ్యులకు రూ.2,50,000/-లు సంఘీభావ విరాళ చెక్ కుటుంబ సంక్షేమ పథకం గౌరవాధ్యక్షులు గారా చిట్టిబాబు చేతులమీదుగా పంపిణీ జరిగింది. ఈ చెక్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.సురేష్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బేతినీడి శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్ నల్లి విశ్వనాథ్, యం.ఇ.ఓ. కెపిసిహెచ్ ప్రసాదరావు, సఖినేటిపల్లి మండల శాఖ బాధ్యులు జి.రాజబాబు, పి.సూర్యచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

**అంబాజీపేట :**



జులై 18వ తేదీన దివంగత కె.కరుణశ్రీ కుటుంబ సభ్యులకు రూ.2,50,000/-లు సంఘీభావ విరాళ చెక్ కుటుంబ సంక్షేమ పథకం గౌరవాధ్యక్షులు గారా చిట్టిబాబు చేతులమీదుగా పంపిణీ జరిగింది. ఈ చెక్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు పెంకే వెంకటేశ్వరరావు, జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, కుటుంబ సంక్షేమ పథకం జిల్లా కార్యదర్శి యస్.జ్యోతిబసు, జిహెచ్ఎం అంబాజీపేట మండల శాఖ బాధ్యులు పితాని శ్రీనివాసరావు, బి.ఆర్. ఎల్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్తిపాడు :**

జులై 24వ తేదీన దివంగత సిహెచ్.రామకృష్ణ కుటుంబ సభ్యులకు రూ.2,50,000/-లు సంఘీభావ విరాళ చెక్ కుటుంబ సంక్షేమ పథకం అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ చేతులమీదుగా పంపిణీ జరిగింది.



ఈ చెక్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యస్.వీరబాబు, ఐక్యఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ ఐ.ప్రసాదరావు, సీనియర్ నాయకులు బి.లచ్చారావు, ప్రత్తిపాడు మండల శాఖ బాధ్యులు యస్.శ్రీనివాస్, సిహెచ్.ఎల్. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**అయినవిల్లి :**



ఆగష్టు 5వ తేదీన దివంగత కొప్పిశెట్టి నరసింహాశెట్టి కుటుంబ సభ్యులకు రూ. 2,50,000/-లు సంఘీభావ విరాళం చెక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు చేతులమీదుగా పంపిణీ జరిగింది. ఈ చెక్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు టి.కామేశ్వరరావు, పెంకే వెంకటేశ్వరరావు, కుటుంబ సంక్షేమ పథకం జిల్లా కార్యదర్శి యస్.జ్యోతిబసు, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లు పి.మురుగేశ్వరరావు, బి.బి.ఆర్.ప్రసాద్, జి.హెచ్.యం.పుల్లయ్య శర్మ, అయినవిల్లి మండల శాఖ బాధ్యులు జి.బంగార్రాజు, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**జగ్గంపేట :**



ఆగష్టు 5వ తేదీన దివంగత సాగి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ. 2,50,000/-లు సంఘీభావ విరాళ చెక్ కుటుంబ సంక్షేమ పథకం జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ చేతులమీదుగా పంపిణీ జరిగింది. ఈ చెక్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యం.వి.సాయిరామ్, రాష్ట్ర కౌన్సిలర్ పి.వి.వి.సత్యనారాయణ, కుటుంబ సంక్షేమ పథకం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జె.సోమరాజు, జగ్గంపేట మండల శాఖ ప్రధానకార్యదర్శి జి.వి.సింగార్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ కార్యవర్గ సమావేశాలు

**అమలాపురం :**



జులై 11వ తేదీన అమలాపురం ఎంప్లాయిస్ హోంనందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బేతినీడి శ్రీనివాసరావు అధ్యక్షతన కోనసీమ శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను, చర్చాపత్రాన్ని ప్రవేశపెట్టారు. సమావేశంలో జిల్లా బాధ్యులు పెంకే వెంకటేశ్వరరావు, జి.వి.రమణ, కె.సురేష్ కుమార్, వై.మురళీ మోహన్, రాష్ట్ర కౌన్సిలర్లు యం.టి.వి.ఎ.యస్. సుబ్బారావు, పి.యస్.శిరోమణి తదితరులు హాజరైనారు.

**రామచంద్రపురం :**



జులై 10వ తేదీన ఇందిరా గాంధీ మున్సిపల్ హైస్కూల్, చాకలిపేట, రామచంద్రపురంనందు జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన రామచంద్రపురం ఏరియా శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి పి.సురేంద్ర కుమార్ నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను, చర్చాపత్రాన్ని ప్రవేశ పెట్టారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్. ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.నరసారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు యం.ఆర్.సి.మోహన్, కె.జి.కె. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రాజమండ్రి :**



జులై 11వ తేదీన రాజమండ్రి పి.బి.ముత్తారావు యుటియఫ్ ఆఫీస్ నందు జిల్లా సహాధ్యక్షురాలు యం.విజయగౌరి అధ్యక్షతన రాజమండ్రి ఏరియా శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి ఇ.వి.యస్.యస్.ఆర్.ప్రసాదరావు నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను, చర్చా పత్రాన్ని ప్రవేశ పెట్టారు.

రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా బాధ్యులు బి.ఆంజనేయు లు, టి.జి.వాషింగ్టన్, రాష్ట్ర కౌన్సిలర్లు ఎ.షరీఫ్, ఇ.చైతన్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**కాకినాడ :**



జులై 10వ తేదీన కాకినాడ యుటియఫ్ హోంనందు జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.వి.రమణ అధ్యక్షతన కాకినాడ ఏరియా శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి కె.వి.వి.నాగేశ్వరరావు నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను, చర్చా పత్రాన్ని ప్రవేశ పెట్టారు. రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా బాధ్యులు టి.వి.జి.జి.ఆర్. చక్రవర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జోగా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**జగ్గంపేట :** జులై 11వ తేదీన జగ్గంపేట యుటియఫ్ హోమ్ నందు జిల్లా సహాధ్యక్షులు టి.వి.జి.జి.ఆర్.చక్రవర్తి అధ్యక్షతన జగ్గం పేట ఏరియా శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి యం.వి.సాయిరామ్ నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను, చర్చా పత్రాన్ని ప్రవేశ పెట్టారు. రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా బాధ్యులు యస్.వీరబాబు, రాష్ట్ర కౌన్సిలర్ పి.వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**తుని :** జులై 10వ తేదీన తుని యుటియఫ్ ఆఫీస్ నందు రాష్ట్ర కౌన్సిలర్ జి.అప్పలనాయుడు అధ్యక్షతన తుని ఏరియా శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి ఆర్.వి. రమణమూర్తి నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను, చర్చా పత్రాన్ని ప్రవేశ పెట్టారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా బాధ్యులు యు.వి.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**రంపచోడవరం :** జులై 10వ తేదీన రంపచోడవరం యుటియఫ్ హోమ్‌నందు జిల్లా సహాధ్యక్షురాలు యం.విజయగౌరి అధ్యక్షతన రంపచోడవరం ఏరియా శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి ఇ.శ్రీమణి నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను, చర్చా పత్రాన్ని ప్రవేశ పెట్టారు. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.జి.వాషింగ్టన్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా బాధ్యులు కె.ఆదిరెడ్డి, కె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**చింతూరు :** జులై 10వ తేదీన రంపచోడవరం యుటియఫ్ హోమ్‌నందు రాష్ట్ర కౌన్సిలర్ పి.కిష్టయ్య అధ్యక్షతన చింతూరు ఏరియా శాఖల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి యస్.నాగేశ్వరరావు నివేదికలను, భవిష్యత్ కర్తవ్యాలను, చర్చాపత్రాన్ని ప్రవేశ పెట్టారు.

## విజయవంతమైన సర్వీస్ సంబంధించిన శిక్షణ



కార్యకర్తలు, నాయకులు సుశిక్షితులు కావాలని, అలా అయినప్పుడే ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేయగలరని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్ పిలుపునిచ్చారు. జులై 21వ తేదీన అమలాపురం ఎంప్లాయీస్ హోమ్‌నందు జరిగిన సర్వీస్ మేటర్స్ క్లాస్‌కు హాజరై ఆయన మాట్లాడారు. జిల్లా సహాధ్యక్షు రాలు యం.విజయగౌరి క్లాసులకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఉదయం సెషన్ నందు ఫండమెంటల్ రూల్స్ సంబంధించి రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, మధ్యాహ్నం సర్వీస్ రూల్స్ గురించి ఐక్యఉపాధ్యాయ పత్రిక సంపాదకులు టి.ఎస్.ఎల్. ఎన్.మల్లేశ్వరరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా, పూర్తి డిజిటల్ పద్ధతిలో బోధించారు. మల్లేశ్వరరావు మాట్లాడుతూ యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ క్లాసులు నిర్వహిస్తున్న తీరు అభినందనీయమన్నారు.

యస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా బాధ్యులు డి.వి.రాఘవులు, టి. కామేశ్వరరావు, పెంకె వెంకటేశ్వరరావు, కె.సురేష్‌కుమార్, యు.వి. సత్యనారాయణ, కె.ఆదిరెడ్డి, యస్.వీరబాబు, ఇ.వి.యస్.యస్.ఆర్. ప్రసాదరావు, ఇ.శ్రీమణి, పి.వి.ఎన్.గణేశ్వరరావు, టి.దుర్గాప్రసాద్, కె.కృష్ణ, వై.మురళీమోహన్, టి.జి.వాషింగ్టన్, యస్.జ్యోతిబసు, ఐ. ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫెడరల్ స్ఫూర్తికి అనుగుణమైన విద్యా విధానం ఉండాలి

నూతన విద్యా విధానం-2019 ముసాయిదా, అమ్మఒడి పథకం అమలుపై చర్చవంటి అంశాలపై జులై 29,30,31వ తేదీలలో అమలా పురం రూరల్, కాజులూరు, కరప, పెదపూడి, తాళ్ళరేవు, గోకవరం, మామిడికుదురు, ఉప్పలగుప్తం, అయినవిల్లి, గంగవరం (ఏ), మండపేట (రూ) & (టౌ), ముమ్మిడివరం, రావులపాలెం, పి. గన్నవరం, గొల్లప్రోలు, అడ్డతీగల, ఆంత్రేయపురం, రౌతులపూడి, రాజవొమ్మంగి, ఆలమూరు, కపిలేశ్వరపురం, యు.కొత్తపల్లి, అనపర్తి, బిక్కవోలు, రాయవరం, కె.గంగవరం కేంద్రాలలో స్టడీసర్కిల్స్ జరిగాయి. జిల్లా బాధ్యులు పెంకె వెంకటేశ్వరరావు, ఐ.ప్రసాదరావు, కె.వి.వి.నాగేశ్వరరావు, ఇ.శ్రీమణి, యం.వెంకటేశ్వరరావు, డి.వి. రాఘవులు, పి.సురేంద్రకుమార్, టి.దుర్గాప్రసాద్, యస్.జ్యోతిబసు, కె.సురేష్‌కుమార్, ఆర్.వి.రమణమూర్తి, పి.వి.ఎన్.గణేశ్వరరావు, ఇ.వి.యస్.యస్.ఆర్.ప్రసాదరావు, కె.కృష్ణ, సిహెచ్.సూరిబాబు, సిహెచ్ కేశవరావు, వై.గవర్రాజు, యస్.రాజబాబు, యస్.వి.వి.యస్. ఎన్.ప్రసాద్ తదితరులు నిర్వహించారు.

### ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నయుటియఫ్ శ్రేణులు

జిల్లాలోని అన్ని మండల / పట్టణ / నగర శాఖలు ఒక పాఠశాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న కర్తవ్యాన్ని కంకణబద్ధులై యుటియఫ్ శ్రేణులు నిర్వర్తిస్తున్నాయి. జులై 15వ తేదీన కొత్తపేట మండల దత్తత పాఠశాల మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, మోడే కుర్రునకు సుమారు ఐదువేలు విలువచేసే మైక్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల శాఖ అధ్యక్షులు యం.వి.వి.సత్య నారాయణ బహుకరించారు. జిల్లా కార్యదర్శి వై.మురళీమోహన్ హాజరైనారు. జులై 17వ తేదీన మండల ప్రజాపరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల, కొమరాజులంక, రావులపాలెంనందు సావిత్రీ బాయి పేరిట సాయంత్రం పాఠశాలను ప్రారంభించారు.


ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు డి.వి.రాఘవులు, యస్.జ్యోతి బసు, రాష్ట్ర కౌన్సిలర్ ఇ.చైతన్యకిరణ్, పాఠశాల సిబ్బంది, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వై.వి.యస్.ఎన్.బాలాజీ, రావులపాలెం మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి శ్రీనివాస్, జెవివి రాష్ట్ర నాయకులు డా॥ చల్లా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఆగష్టు 5వ తేదీన తొండంగి దత్తత పాఠశాల మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, ఒంటిమామిడినకు ఎర్రమిల్లి ట్రస్ట్ వారి సౌజన్యంతో పాఠశాలలోని 139మంది విద్యార్థులకు బ్యాగ్స్, బుక్స్, పెన్స్ బహుకరించారు. మండల శాఖ ప్రధానకార్యదర్శి డి.వి.శివబాబు తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక స్పృహతో కూడిన ప్రత్యేక కార్యక్రమాలు

**రంపచోడవరం :** జులై 22వ తేదీన రంపచోడవరం మండల శాఖ రాజమండ్రి గౌతమీ నేత్రాలయ వారి సౌజన్యంతో రంపచోడ వరం యుటియఫ్ హోమ్‌నందు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో డా॥ ఎ.అనిల్, ప్రతాప్, ప్రోగ్రామ్ మేనేజర్ కమలేష్, యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఇ.శ్రీమణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.విల్సన్‌బాబు, కుటుంబ సంక్షేమ పథకం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విశ్వరాజ్, రంపచోడవరం మండల శాఖ బాధ్యులు కారెం సూరిబాబు, టి.టాల్ స్టాయ్‌బాబు, డి.పి.లింగన్న, తాతబ్బాయి, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

**గంగవరం :** జులై 23వ తేదీన గంగవరం (ఏజెన్సీ) మండల శాఖ రాజమండ్రి గౌతమీ నేత్రాలయ వారి సౌజన్యంతో గంగవరం మండల పరిషత్ కార్యాలయంనందు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర శర్మ శిబిరాన్ని ప్రారంభిస్తూ గంగవరం మండల శాఖను అభినందించారు. ఈ శిబిరంలో డా॥ ఎ.అనిల్, ప్రతాప్, ప్రోగ్రామ్ మేనేజర్ కమలేష్, యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.కృష్ణ, గంగవరం మండల శాఖ బాధ్యులు రాంబాబు, రామకృష్ణా రెడ్డి, కె.లక్ష్మి, పి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలను సమాజంలో భాగస్వామ్యం చేయాలి



**కాకినాడ:** కాకినాడ యుటియఫ్ హోంనందు కాజులూరు, కరప, పెదపూడి మండల కార్యకర్తలతో జులై 30న జిల్లా కార్యదర్శి నగేష్ అధ్యక్షతన 'స్టడీసర్కిల్' నిర్వహించడమైనది. ఈ సమావేశానికి జిల్లా ఐక్య ఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ ఐ.ప్రసాదరావు హాజరై మాట్లాడుతూ మన పాఠశాలలను సమాజంలో భాగస్వామ్యం చేస్తేనే 'మనుగడ' సాగించగలమని తెలిపారు. ఉపాధ్యాయుల పనితీరు మార్చుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో మమేకం కావాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీరాములు, శ్రీనివాస్, రాజబాబు, పెద్ది రాజు, నాగప్రసాద్, సత్తిబాబు, సోమేశ్వరరావు సుమారు 20మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

### డిఇవోపూల్ ఉపాధ్యాయులకు అన్ని ఖాళీలు చూపించాలి




జిల్లాలో డిఇవోపూల్‌లో పనిచేస్తున ఉపాధ్యాయులకు నిర్వహించ బోయే కౌన్సిలింగ్‌లో జిల్లాలోని అన్ని ఖాళీలను ప్రదర్శించాలని యుటిఎఫ్ కృష్ణాజిల్లాశాఖ డిమాండ్ చేసింది. జులై 28న విజయవాడ యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జిల్లాశాఖ అధ్యక్షులు జె.లెనిన్‌బాబుగారి అధ్యక్షతన జరిగిన యుటిఎఫ్ కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి తీర్మానిం చడం జరిగింది.

రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు మాట్లాడుచూ తక్షణమే ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించాలని, జిల్లాలో జరగుతున్న అక్రమ డిప్యుటేషన్లను వెంటనే రద్దుచేయాలని,ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్‌ను జిల్లాస్థాయిలో ఆన్‌లైన్ చేయాలని, ఎస్ఎ తెలుగు మరియు హిందీ ప్రమోషన్లు కామన్ సీనియారిటీ ద్వారా భర్తీ చేయాలని, నెలవారీ ప్రమోషన్లు జులై నెలాఖరినాటికి ఖాళీ అయిన పోస్టులతో కలిపి డియస్సీ –2018 ఉపాధ్యాయుల నియామకం కంటే ముందే ఆగష్టు మొదటివారంలో నిర్వహించాలని డిమాండ్ చేసారు.

యుటిఎఫ్ కృష్ణాజిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఐఆర్ 27% ను ఏప్రిల్ 2019 నుంచి అమలు చేయాలని, పిఆర్‌సి కమిటీ రిపోర్టును వెంటనే తెప్పించుకొని 01.7.2018నుండి 11వవేతన సవరణను అమలుచేయాలని, బకాయిఉన్న 3డిఎలను విడుదల చేయాలని, రెడ్డిగూడెం మండల విద్యాశాఖాధికారి అవినీతిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా నేటికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని, పెనుగంచి

ప్రోలు మండలవిద్యాశాఖాధికారి ఉపాధ్యాయుల సెలవుల మంజూరుకు పెడుతున్న ఇబ్బందులను జిల్లాశాఖ తీవ్రంగా ఖండించింది. జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖాధికారి వారి ఉత్తర్వులను బేఖాతరుచేసి నేటికీ ఉపాధ్యాయ సంఘాల కోఆర్డినేషన్ సమావేశం నేటికీ నిర్వహించని మైలవరం, చాట్రాయి, జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు, నూజివీడు, ముసునూరు తదితర మండల విద్యాశాఖాధికారులపై చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ డిమాండ్ చేసింది.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు డి.శ్రీనివాసరెడ్డి, సహాధ్యక్షులు కె.భగీరధి, కోశాధికారి మరీదు వరప్రసాద్, జిల్లా కార్యదర్శులు జి.వెంకటేశ్వరరావు, పి.ఎస్.హారనాధరెడ్డి, ఎ.సుందరయ్య, కె.గంగరాజు, పులి శ్రీనివాసరావు, శాంతకుమారి, సి.హెచ్.వరలక్ష్మీ, రాష్ట్రకార్యవర్గసభ్యులు కె.సంజీవరెడ్డి, కె.ఎ.ఉమా మహేశ్వరరావు, పి.లీల, జి.రమేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాయిరున్నీసాబేగం,కె.లక్ష్మీనారాయణ, షౌకత్ హుస్సేన్ తదితరులు హాజరయ్యారు.

### సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి



**మైలవరం :** సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. జులై 23న యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావుకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్.జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ విధానాన్ని కాలయాపన చేయకుండా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఒక లక్షా ఇరవై వేల పోస్టులు ఖాళీగా ఉంటే, గత ప్రభుత్వం పదివేల పోస్టులు మాత్రమే భర్తీ చేసిందన్నారు. మిగతవాటిని పూర్తి స్థాయిలో కొత్త ప్రభుత్వం భర్తీ చేయాలన్నారు. రాష్ట్రంలో ఇరవై వేలకుపైగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కృష్ణ సుందరరావు, జిల్లా అధ్యక్షులు పాల్ బాబూరావు, జిల్లా కార్యదర్శి కె.గంగరాజు, మండల శాఖ కార్యదర్శి పి.రవిబాబు, కోశాధికారి పవన్ పాల్గొన్నారు. అనంతరం పలు సంఘాల సభ్యులు లక్ష్మణరావును ఘనంగా సత్కరించారు.

## ప్రకాశం జిల్లా

### ఉపాధ్యాయుల బదిలీలు వెంటనే చేపట్టాలి



**ఒంగోలు టౌన్ :** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదిలీలు వెంటనే చేపట్టాలని యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు కోరారు. రాష్ట్రంలోని అన్ని క్యాడర్లకు చెందిన ఎన్‌జిఒల బదిలీలకు అవకాశం కల్పించి ఉపాధ్యాయులకు కల్పించకపోవడం సరికాదన్నారు. ఒంగోలులో జులై 21న జరిగిన ఒంగోలు ప్రాంతీయ మండలాల సమావేశంలో ఆయన మాట్లాడారు. పండితులు, పీడిల పదోన్నతుల ప్రక్రియ వెంటనే చేపట్టాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర నాయకుడు మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి మధ్యంతరభృతి 27% అమలయ్యేలా ఉత్తర్వులు సవరించాలన్నారు. లక్షలాదిమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు సిపిఎస్ రద్దుకోసం ఎదురు చూస్తున్నారని, వెంటనే ఈ ప్రక్రియ చేపట్టాలన్నారు. జిల్లాలోని అప్‌గ్రేడెడ్ ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలని కోరారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.చిన్నస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కోశాధికారి కె.లక్ష్మీ నారాయణ, నాయకులు వై.వెంకట్రావు, ఈ శ్రీనివాసరావు, రమణ మూర్తి, రాఘవరావు, రంగారెడ్డి, రాజశేఖరరెడ్డి, గంగాధర్, ప్రభాకర రెడ్డి, కొండారెడ్డి, మురళి, బి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా

### ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలి



**సూళ్లూరుపేట :** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యార్థుల తల్లులకు రూ.15వేలు ఇస్తామని ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా 1,52,506మంది విద్యార్థులు ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.బాబురెడ్డి వెల్లడించారు. ఇంత పెద్ద ఎత్తున ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం ఆహ్వానించబడినదైనా దానికి తగ్గట్టు పాఠశాలలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందన్నారు. జులై 31న సూళ్లూరుపేటలో జరిగిన యుటియఫ్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనల మేరకు పదోన్నతులు ఇచ్చి పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఘణనీయంగా పెరిగిన విద్యార్థులకు తగట్టు ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి ప్రత్యేక డిఎస్సిని ప్రకటించాలని కోరారు.

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సిపిఎస్ రద్దు చేస్తామన్న హామీని వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ వాడకాన్ని నిషేధించడం ఆహ్వానించదగినదని, అయితే అందులో భాగంగానే ఆన్‌లైన్ యాప్‌లను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్, జిల్లా గౌరవాధ్యక్షుడు జిజే రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కె.శేఖర్, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

**పాఠశాలల మౌలిక వసతులకు నిధులు పెంచాలి**



యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం చిత్తూరు యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జులై 14న సహాధ్యక్షులు డి.నిర్మల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 'అమ్మఒడి' కింద 4500 కోట్లు కేటాయించి పాఠశాలల మౌలిక వసతులకు 1500 కోట్లు కేటాయించటంవలన పాఠశాల అభివృద్ధి చెందదని అన్నారు. దశలవారీగా పాఠశాలల మౌలిక వసతులపై దృష్టిపెట్టాలని అన్నారు. యూనిఫాం కుట్టుకూలీగా జతకు రూ.40/- కేటాయించటం సమంజసం కాదని దానిని పెంచాలని అన్నారు. జిల్లాలో ప్రమోషన్స్ వలన ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయటానికి ప్రత్యామ్నాయం ఆలోచించాలని అన్నారు. ఐ.ఆర్. ఏప్రిల్ నుండి అమలు చేయాలని అన్నారు. డిఇఓ పూల్‌లో వుండే అదనపు టీచర్లకు కౌన్సిల్ నిర్వహించి శాశ్వత ప్రాతిపదికన బదిలీలు చేపట్టాలని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణ హడావుడిగా ప్రమోషన్స్ పెట్టుటవలన ఉపాధ్యాయులు కొంత ఇబ్బందికి గురాకావల్సి వచ్చిందని అన్నారు. ఖాళీ పోస్టులలో విద్యావాలంటీర్లను నియమించాలని త్వరలో డిఎస్సి పెట్టాలని కోరారు. జెడ్‌పిపిఎఫ్ సిబ్బంది సమస్యలపై వెంటనే స్పందించి ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

ఈ సమావేశంలో కోశాధికారి పి.రమేష్‌నాయుడు, ఎన్.చంద్రా రెడ్డి, సోమశేఖర్‌నాయుడు, జి.శ్రీనివాసులు, పి.సుధాకరరెడ్డి, ఎన్.శేఖర్, హేమలత, సాంబశివన్, సదాశివారెడ్డి, శివారెడ్డి, మధు, దామోదరశెట్టి, రఘుపతి రెడ్డి, శేకర్, భాస్కర్‌రెడ్డి, సుధాకర్ నాయుడు, యువరాణి, జ్ఞానప్రసూనదేవి, ఎస్‌పి బాషా, ప్రసాద్ పాల్గొన్నారు.

**పాఠశాలల్లో ఖాళీలు భర్తీ చేయాలి**




రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 25వేలకు పైగా ఖాళీలు వున్నాయని, వాటిని తక్షణం భర్తీచేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబు రెడ్డి డిమాండ్ చేశారు. పుత్తూరు ప్రధాన పాఠశాలలో యుటియఫ్ కార్యవర్గ సభ్యులు ఎన్.సోమశేఖర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన డివిజన్ స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం విద్యారంగానికి సంబంధించి ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ముందుకు రావడం అభినందనీయమైన విద్యా వ్యవస్థలో అనేక సమస్యలున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ తగిన స్థాయిలో ఉపాధ్యాయులు లేరని భవనాలతో పాటు మౌలిక వసతులు అందుబాటులో లేవని, కనీసం పర్యవేక్షణ అధికారులు కూడా లేరని, ఈ క్రమంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ఉద్యోగులు ఎదురుచూసిన మధ్యంతరభృతిని ఏప్రిల్ నుంచే అమలు చేయాలని బాబురెడ్డి కోరారు.

సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా బదిలీలకు అవకాశం కల్పించాలని, బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను తప్పించాలని, పాఠశాల స్కావెంజర్స్‌కు ఇవ్వాల్సిన జీతాలను వెంటనే చెల్లించాలని, అలాగే పదోన్నతుల ద్వారా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయాలని, అంతవరకు విద్యావాలంటీర్లను నియమించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ముత్యాలరెడ్డి, జి.వి.రమణ, జిల్లా గౌరవాధ్యక్షులు జి.రాధాకృష్ణ, సహాధ్యక్షులు డి.నిర్మల అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దాసరి మునెయ్య, పి.ఆర్.మునిరత్నం, కందల శ్రీదేవి, శేఖర్, మణిగండన్, నరేష్, దశరథన్ జ్యోతి, ప్రతాప్, బాలాజి, వాసు, రాజేంద్ర, మునిస్వామి, వేణుగోపాల్, కుప్పరాజు, శ్రీనివాసులు, జయరాజ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

## 'అమ్మఒడి' అమ్మల జీవితాలను మార్చదు



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో ఆనందవేదిక నో బ్యాగ్ డే అమలు చేయాలని ఉత్తర్వులిచ్చిన ప్రభుత్వం అందులో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో అమలు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ డిమాండ్ చేశారు. జిల్లా కార్యాలయంలో ముఖ్యకార్యర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

ఎయిడెడ్, మున్సిపల్ పాఠశాలల, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. స్పెషల్ టీచర్ల కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు పనిచేసేవారికి పదవీ విరమణ పొందిన వారికి వర్తంచేటట్లు జిఓ 28ని సవరించాలని తెలిపారు. భాషా పండితులు, పిఇటి అప్‌గ్రేడేషన్ పోస్టులకు అర్హతగల క్యాటగిరీ -3 ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.సుబ్బరాజు సహాధ్యక్షులు బి.హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్స్ ఎం.విజయ్‌కుమార్, గంగన్న, జిల్లా కార్యదర్శులు పి.మహేష్‌బాబు, మస్తానయ్య, రామాంజనేయులు, సిపిఎస్ జిల్లా కన్వీనర్ టి.మురళి, నాయకులు బాబు, సుజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

## జీవితానికి, దేశానికి ఉపయోగపడే విద్యా విధానం కావాలి



"కోటి విద్యలు కూటి కొరకే" అన్నట్లు జీవితానికి భరోసా ఇచ్చే విద్య కావాలి, సంపన్నులు, ధనవంతులకు విలువలు నేర్పే విద్య సరిపోవచ్చుకాని సామాన్యులకు, మధ్యతరగతి ప్రజలకు బతుకు నిచ్చే విద్యే ప్రధానమని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్ అన్నారు. స్థానిక వైష్ణవి డిగ్రీ కళాశాలలో "జాతీయ విద్యా విధానం ముసాయిదా-2019" అంశంపై సదస్సు కె.లక్ష్మన్న అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో అమలౌతున్న విద్యా విధానం మూడు దశాబ్దాల క్రితం రూపొందించినవి. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశానికి అవసరమైన నూతన విద్యా విధానాన్ని ఆవిష్కరిస్తున్నామని ప్రకటించారు. కాని ముసాయిదా నివేదిక విడుదల చేయడానికే ఇన్నేండ్లు పట్టింది. ఈ ముసాయిదా విద్యా విధానాన్ని 4 విభాలుగా విభజించారన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యన్.నాగమణి, జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప, కార్యదర్శులు బి.రాఘవేంద్ర, ఎం.నాగరాజు, దేవపాల్, నరసింహుడు, రవికుమార్, ఎం.రాజు, ప్రసాద్, యు.రాజు, కౌలన్న, సుధాకర్, పెద్దారెడ్డి, రామాంజనేయులు, పద్మ, అనూరాధ, జయమ్మ మరియు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు వెంటనే జరిపించాలి



**ప్యాపిలి :** యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో మండలం లోని హుస్సేనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు యూటీఎఫ్ ప్యాపిలి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించబడినది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కార్యదర్శులు లతీఫ్, శాంతి ప్రియ హాజరయ్యారు. కార్యక్రమానికి అధ్యక్షులుగా మండల శాఖ అధ్యక్షులు రఘు నాయక్ వ్యహరించారు.

అధ్యక్ష ఉపన్యాసం తర్వాత ముఖ్య అతిథిగా విచ్చేసిన యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేశ్ కుమార్ నూతన విద్యా విధానం ముసాయిదా-2019 లోని అంశాలు కూలంకషంగా వివరించారు.

ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యాన్ని విడనాడాలని కోరారు. అన్ని శాఖల వారికి బదిలీలు నిర్వహిస్తూ ఉపాధ్యాయులకు నిర్వహించకపోవడం దారుణమన్నారు. ఐ ఆర్ 27% ఏప్రిల్ నుండి చెల్లించాలని కోరారు.

సెమినార్ అనంతరం మండల శాఖ ప్రధానకార్యదర్శి నరసింహారెడ్డి, ప్రధానకార్యదర్శి నివేదిక మరియు కోశాధికారి ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం జిల్లా కార్యదర్శి శాంతి ప్రియ మాట్లాడుతూ సభ్యత్వ క్యాంపెయిన్ గురించి వివరించారు.

అనంతరం హుస్సేనాపురం కాంప్లెక్సు మరియు పి ఆర్ పల్లి హైస్కూల్ శాఖ మరియు హుస్సేనాపురం హైస్కూల్ శాఖలు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో మండలం నలుమూలల నుండి 50 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా

### నూతన డిఇఓను కలిసిన యుటియఫ్ నాయకులు



అనంతపురం జిల్లాకు నూతన జిల్లా విద్యాశాఖాధికారిగా శ్యాముల్ నియమితులైనారు. వీరిని అనంతపురం జిల్లా యుటియఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి 1) నేర్చుకుంటూ నేర్పుతూ 2) గిజుభాయ్ పుస్తకాలను ఇవ్వడమైనది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్యలు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖాధికారిగా శ్యాముల్ నియమితులైనందుకు స్వాగతం చెబుతూ జిల్లాలో అనేక రకాల ఉపాధ్యాయ సమస్యలు వున్నాయని, వాటిని పరిష్కరించాలన్నారు. 2003 సం॥ నుంచి సర్వీస్ రెగ్యులరైజ్ చేయలేదని, అప్పటి నుండి 2014 డిఎస్‌ఇ వారి వరకు సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని, అలాగే కొన్ని పాఠశాలలకు 100% ఉచిత పాఠ్య పుస్తకాలు అందలేదని, అలాగే షూస్ సైజుల వారీగా ఇవ్వలేదని, చాలామంది షూస్ వాడడం లేదని, దీని మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం వారికి బకాయిలు తక్షణమే విడుదల చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ఆడిట్ కన్వీనర్ అనిల్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ కోటేశ్వరప్ప నాయకులు లింగమయ్య, రామకృష్ణ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ విద్యా విధానం ముసాయిదా-19లో సమూల మార్పులు చేయాలి

జులై 26న ఉపాధ్యాయ భవన్ అనంతపురంనందు జిల్లా అధ్యక్షులు జె.సుధాకర్ అధ్యక్షతన ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులు తదితరులు పాల్గొన్న "రౌండ్‌టేబుల్" సమావేశంలో "జాతీయ విద్యా విధానము ముసాయిదా"పై తమ యొక్క అభిప్రాయాలు, మార్పులను తమ యొక్క ప్రసంగంలో సూచించారు.

మాజీ శాసనమండలి సభ్యులు డా॥ ఎం.గేయానంద్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానంలో సమగ్రమైన, హేతుబద్ధమైన, సార్వత్రికమైన, సమానమైన ప్రభుత్వ విద్య కావాలన్నది జాతీయోద్యమం నాటి డిమాండ్ అని నేటికి నెరవేరలేదని, నూతన ముసాయిదాలో ఆ డిమాండ్ సాకారానికి ఎటువంటి ప్రతిపాదనలు చేయలేదు సరికదా దానికి ప్రతికూలమైన ప్రతిపాదనలు చేసిందన్నారు. విద్యాహక్కు చట్టానికి ఇది తూట్లు పొడుస్తుందని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ కామన్ స్కూల్ విధానం గూర్చి ఇందులో పేర్కొనలేదని, వాలంటీర్ వ్యవస్థను ప్రతిపాదించడం సరైనదికాదన్నారు. జెవివి నాయకులు డా॥ వీరభద్రయ్య మాట్లాడుతూ జాతీయ విద్యావిధానంలో సమూల మార్పు చేయకపోతే విద్యావ్యవస్థ, విద్యా ప్రగతి కుంటుపడుతుందన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వాన్ని విద్యా బాధ్యతనుండి తప్పించి ఫలితాలకు విద్యార్థులను బాధ్యులను చేయడమే. ఇది విద్యార్థుల విద్యాహక్కు కుదించడమే. ఈ సమావేశంలో వివిధ సంఘాల నేతలు సూర్యుడు, నారాయణస్వామి, రఫీ, గోవిందరెడ్డి, తులసీరెడ్డి, జయరాం నాయక్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులు సూర్యచంద్ర, రామన్న, చంద్ర, రత్నం, శంకరమూర్తి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మనోహర్, రమణయ్య, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు నాగేంద్ర, అనిల్ కుమార్, దేవేంద్రమ్మ, ప్రమీళ, సాయినాథ్‌బాబు, లింగమయ్య తదితరులు జాతీయ విద్యావిధానంపై మాట్లాడుతూ ముసాయిదాలో అనేక మార్పులుచేసి చట్టాలను చేయాలని తెలిపారు.

### ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్‌మెంట్ కౌన్సిలింగ్ బహిష్కరణ

రాజమండ్రి : ఉపాధ్యాయుల పని సర్దుబాటులో ఉపాధ్యాయులు పనిచేసే స్కూల్‌కి భిన్నంగా వేరు వేరు పాఠశాలల్లో చూపించి పాఠశాల సర్వీస్‌ను లెక్కించుట ద్వారా తప్పుడు తడకలుగా ఇచ్చిన జూనియర్స్ సీనియార్టీపై అభ్యంతరం తెలియజేస్తూ ఉపాధ్యాయులు వర్క్ అడ్జస్ట్ మెంట్ కౌన్సిలింగ్‌ను యుటియఫ్ ఆధ్వర్యంలో బహిష్కరించారు. సీనియార్టీ జాబితా సరిచేసిన తర్వాతే కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆర్‌డికి యుటియఫ్ జిల్లా కార్యదర్శి బక్కి ఆంజనేయులు, రాజమండ్రి నగర యుటియఫ్ ప్రధాన కార్యదర్శి బాలు స్పష్టం చేశారు.

అనంతరం యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.వి. రమణ జిల్లా సహాధ్యక్షురాలు యం.విజయగౌరి, కార్యదర్శులు ఇవిఎస్ఎస్ఆర్ ప్రసాదరావు, బక్కి ఆంజనేయులు, రాజమండ్రి సిటీ యూనిట్ ప్రధాన కార్యదర్శి ఈ.బాలసుంకయ్య, రాష్ట్ర కౌన్సిలర్ ఎ.షరీఫ్, జెవివి సుబ్బారావు, సిబిఎస్ ఇమ్మానుయేల్, రాజమండ్రి నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకొని కమీషనర్‌తో స్కూల్ సీనియార్టీపై చర్చించారు. జూన్ 1,2016 నుండి జరిగిన డెప్యుటేషన్స్ జాబితాను బహిరంగ పరచి-ఉపాధ్యాయుడి వాస్తవ మదర్ స్కూల్‌ని గుర్తించడం ద్వారా జూనియర్స్‌ను లిస్ట్ అవుట్ చేయవలసిందిగా కోరడం జరిగింది.

కమీషనర్ స్పందించి 2016 జూన్ 1వ తేదీ నుండి పరిశీలించిన జాబితాను 24వ తేదీనే బహిరంగపరిచి స్కూల్ గ్రూప్‌ల ద్వారా పంపిస్తామని అదే రోజు అభ్యంతరాలు స్వీకరించి సరిచేసి ఫైనల్ జాబితా రిలీజ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు చర్చలలో పాల్గొన్న అడిషనల్ కమీషనర్‌కి, కార్పొరేషన్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఆనంద్‌కి సత్వర చర్యలకు ఆదేశాలిచ్చారు. జాబితా సరిచేసి రెండు రోజుల తరువాత కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆందోళన విజయ వంతమైనది.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

## విజయనగరం జిల్లా

### వనంమనం పాఠశాల సమయంలోనే నిర్వహిస్తాం

"మనం వనం"లో భాగంగా ఉ॥ 6 గం॥ల నుండి 7 గం॥ల వరకు మొక్కలు నాటాలని ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం విద్యార్థులందరిని సమీకరించడం కష్టంతో కూడిన పని అని, ఉపాధ్యాయులు పనివేళల్లో మొక్కలు నాటిస్తామని జులై 26న జిల్లా కలెక్టర్‌కు ప్రాతినిధ్యం ఇవ్వగా అంగీకరించారు. కలెక్టర్ అంగీకరించిన ప్రాతినిధ్యంను యుటియఫ్ జిల్లా శాఖ డిఇఓకి అందించింది. కలెక్టర్‌ను కలిసిన వారిలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.శేషగిరి, జిల్లా అధ్యక్షులు జె.రమేష్ చంద్ర పట్నాయక్, కోశాధికారి ఈశ్వరరావులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ప్రత్యక్ష చర్య నోటీస్ ఫలితంగా పిఎఫ్ స్లిప్పులు సమస్య పరిష్కారం

జులై 2వ తేదీన జిల్లా బాధ్యులు టివిజిజిఆర్ఆర్ చక్రవర్తి, కె.వి.వి.నాగేశ్వరరావు, పి.వి.ఎన్.గణేశ్వరరావుల ఆధ్వర్యంలో పిఎఫ్ స్లిప్పుల విడుదల కొరకు నోటీస్ అందజేయగా అదే రోజు రాత్రి 2016-17 పిఎఫ్ స్లిప్పులను వెబ్‌సైట్ నందుంచారు. 2017-18 & 2018-19 పిఎఫ్ స్లిప్పులను ఆగష్టు 31వ తేదీలోపున వెబ్‌సైట్‌లో పెడతామని లిఖిత పూర్వక హామీ ఇచ్చారు. 2015-16 పిఎఫ్ స్లిప్పులు కూడా యుటియఫ్ ప్రత్యక్ష చర్య చేయడం వల్ల విడుదలైన విషయం విధితమే.

జులై 18వ తేదీన రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు ఆధ్వర్యంలో పిఎఫ్ క్లెయిమ్స్ పరిష్కారంలో జాప్యానికి నిరసనగా ప్రత్యక్ష చర్య నోటీస్ అందజేశారు. పెండింగ్‌లో ఉన్న పిఎఫ్ క్లెయిమ్స్‌నన్నింటినీ పరిష్కరించి స్వయంగా సిఇఓ ఫోన్ చేసి ధర్నాను వాయిదా వేయమని కోరారు.

### నోటీస్ ద్వారా సమస్యలను పరిష్కరించుకున్న కడియం

కడియం మండలశాఖ పరిధిలో ఉపాధ్యాయుల సమస్యలపై ప్రత్యక్ష చర్య నోటీస్ ఇచ్చి సమస్యలను పరిష్కరించుకున్న కడియం మండల శాఖకు అభినందనలు. జులై 22వ తేదీన మండల విద్యాశాఖాధికారి వారితో జరిగిన చర్చలలో జిల్లా బాధ్యులు యస్.జ్యోతిబసు, ఇవిఎస్ఎస్ఆర్ ప్రసాదరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.వి.రత్నకుమారి, రాష్ట్ర కౌన్సిలర్ ఇ.చైతన్య కిరణ్, మండలశాఖ బాధ్యులు సిహెచ్.బాలాజీ వరప్రసాద్, ఎన్.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సెలవు / ఐచ్ఛిక సెలవు విషయంలో విద్యాశాఖాధికారుల వైఖరిపై నిరసనలు

జులై 11వ తేదీన ఉప్పలగుప్తం, రావులపాలెం, అనపర్తి, రాజమండ్రి రూరల్, రాజమండ్రి సిటీ, కొత్తపేట, గోకవరం, జగ్గంపేట, కిర్లంపూడి, అల్లవరం, అమలాపురం రూరల్, అమలాపురం టౌన్, వి.ఆర్.పురం, కాకినాడ సిటీ, అయినవిల్లి, బిక్కవోలు, రాయవరం, కాకినాడ రూరల్, రంగంపే, సీతానగరం, గొల్లప్రోలు, పి.గన్నవరం, సామర్లకోట రూరల్, సామర్లకోట టౌన్, ప్రత్తిపాడు, కడియం, తుని రూరల్, కోరుకొండ, కె.గంగవరం, మామిడికుదురు ఆత్రేయపురం, యు.కొత్తపల్లి, గంగవరం(ఏ), అడ్డతీగల, రంపచోడవరం, ఏలేశ్వరం, రౌతులపూడి, రాజానగరం, పెద్దాపురం రూరల్ శాఖలు; జులై 12వ తేదీన కాట్రేనికోన, దేవీపట్నం, కరప, మండలపేట రూరల్, మండపేట టౌన్, తాళ్ళరేవు శాఖలు స్థానిక సెలవు, ఐచ్ఛిక సెలవు మంజూరు అధికారం ప్రధానోపాధ్యాయులదే అని తెలియజేస్తూ, దీనికి భిన్నమైన విద్యాశాఖాధికారుల ఆదేశాలకు నిరసన తెలియజేసి యం.ఇ.ఓ.లకు వినతిపత్రాలు సమర్పించారు. స్పష్టమైన హామీ రావడంతో డివైఇఓ కార్యాలయాల వద్ద నిర్వహించాలని తలపెట్టిన రెండవ దశ పోరాట కార్యక్రమాన్ని వాయిదా వేయడమైది.

### రేషనలైజేషన్ ప్రక్రియ నిలుపుదల

ఐటిడిఏ పాఠశాలల రేషనలైజేషన్ చేయడానికి పూనుకున్న ఐటిడిఏ అధికారులకు రేషనలైజేషన్‌కు (కొన్ని పాఠశాలల అప్‌గ్రేడ్, కొన్ని పాఠశాల డౌన్ గ్రేడ్) యుటియఫ్ వ్యతిరేకమని, అంగీకరించబోమని యుటియఫ్ ఐటిడిఏ సబ్ కమిటీ తెగేసి చెప్పడం జరిగింది. ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర సంఘం నాయకులు గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా దృష్టికి తీసుకువెళ్ళడంతో రేషనలైజే షన్ ప్రక్రియను నిలుపుదల చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు 10 ద్వారా ఏజెన్సీకి మంజూరైన పోస్టులను సబ్ ప్లాన్ మరియు మైదాన ప్రాంతానికి తరలించడానికి చేసిన ప్రయత్నాలను మానుకోకపోతే యుటియఫ్ ఐటిడిఏ సబ్ కమిటీ ప్రత్యక్ష చర్య చేపడతామని తెలియ జేసింది.

జులై 16వ తేదీన రంపచోడవరం పిఎంఆర్‌సి నందు జరిగిన పదోన్నతుల కౌన్సిలింగ్‌కు జిల్లా బాధ్యులు ఇ.శ్రీమణి, కె.ఆదిరెడ్డి, కె.కృష్ణ, యస్.నాగేశ్వరరావు, ఐటిడిఏ సబ్‌కమిటీ కో-కన్వీనర్లు మహేష్, యు.వెంకటరమణ తదితరులు హాజరైనారు. పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించడంతో సబ్ కమిటీ విశేష కృషి చేసింది.

### మున్సిపల్ పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

జులై 19వ తేదీన కాకినాడ యుటియఫ్ హోమ్‌నందు మున్సిపల్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర బాధ్యులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, జి.ప్రభాకరవర్మ, కె.సత్తిరాజు, జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.వి.రమణ, జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు తదితరులు హాజరైనారు. సబ్ కమిటీ సమావేశానికి హాజరైన పట్టణ / నగర శాఖల బాధ్యుల నుండి క్రోడికరించిన సమస్యలను జులై 20వ తేదీన జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు, రాజమండ్రి నగరశాఖ బాధ్యులు ఇ.బాల సుంకయ్య, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రాతినిధ్యం చేశారు. జులై 23వ తేదీన యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.వి.రమణ, జిల్లా కార్యదర్శి బక్కి ఆంజనేయులు, సిబిఎస్ ఇమ్మానుయేల్ (కాకినాడ), బాల సుంకయ్యల (రాజమండ్రి) ఆధ్వర్యంలో మరొకసారి ప్రాతినిధ్యం చేశారు. ఆర్‌డి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### ప్రమోషన్స్ ద్వారా ఖాళీ అయిన పోస్టులు భర్తీ చేయాలి

విద్యాశాఖలో జూలై మొదటి వారంలో నిర్వహించిన ప్రమోషన్స్ కౌన్సిలింగ్ వలన 431 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్స్‌గాను, 76 మంది స్కూల్ అసిస్టెంటులు గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులుగాను ప్రమోషన్ పొందియున్నారని, దీనివలన చాలా ప్రాధమిక పాఠశాలల్లోను, ప్రాధమికోన్నత పాఠశాలల్లోను ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నందున గత సంవత్సరం చేసిన వర్క్ ఎడ్జస్ట్‌మెంటులు రద్దు చేసి ఇంకనూ అవసరం అయిన పాఠశాలల్లో సర్వ శిక్షాభియాన్ ద్వారా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్‌ను నియమించాలని కోరుతూ ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, మరియు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, జిల్లా అధ్యక్షులు పి.జయకర్‌లు జిల్లా కలెక్టర్ రేవు ముత్యాల రాజుని కలిసి వినతిపత్రాన్ని అందించారు.

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



దీర్ఘకాలంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జులై 30న జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక కి యుటియఫ్ జిల్లా కమిటి పక్షాన ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ప్రాతినిధ్యం చేసిన సమస్యలుల్లో జిల్లాలోని అన్ని కేడర్ల సీనియారిటీ లిస్టులు తయారు చేసి జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్‌లో పొందుపర్చాలి, జెడ్‌పి ప్యానల్ నెంబరులేని ఉపాధ్యాయులకు ప్యానల్ నంబరు కేటాయించాలి. మెడికల్ రియంబర్స్‌మెంట్ మంజూరులో జరుగుచున్న జాప్యాన్ని నివారించి పెండింగులో ఉన్న అన్ని బిల్లులు వెంటనే మంజూరు చేయాలి. పాఠశాలలకు ఇచ్చుకునే ఆప్షన్ హాలిడేస్ ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం సంబంధిత ప్రధానోపాధ్యాయుడికే ఇవ్వాలి వాటిపై ఆంక్షలు విధించరాదు. సమైక్యాంధ్ర సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఉత్తర్వులను డిడివోలకు సర్క్యులేట్ చేయాలి. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అంతర్గత మూల్యాంకన మార్కులు తొలగించిన కారణంగా ఫార్మెటివ్, సమ్మెటివ్ పరీక్షా విధానంను తెలియజేయాలి.

పండిట్, పిఇటి పోస్టులకు అప్‌గ్రేడ్ అయిన 30% పోస్టులలో కోర్టు ఉత్తర్వులు ప్రకారం 9 మందికి మాత్రమే ఇచ్చారు. ఇంకా అర్హత కలిగిన వారు ఉన్నారు. కావున మిగిలిన పోస్టులను కామన్ సీనియారిటీ ప్రకారం ఇవ్వవలెను. 2008 ఎస్సీ, ఎస్టీ, బిసిలకు అన్‌ట్రైన్డ్ వారికి డిఎస్సీ నిర్వహించారు. వారి సమస్యలు పరిష్కరించాలని ప్రాతినిధ్యం చేశారు. ప్రాతినిధ్యం చేసిన వారిలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తిలు ఉన్నారు.

సమస్యలపై డిఈవో శ్రీమతి రేణుక సానుకూలంగా స్పందించారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళన చేస్తామని తెలిపారు.

### పిఎఫ్ లోన్స్ & తుది చెల్లింపులు జాప్యాన్ని నివారించాలి



జిల్లా పరిషత్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలని మరియు తుది చెల్లింపులు సత్వరమే చెల్లించాలని కోరుతూ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వారికి యుటియఫ్ జిల్లా కమిటి పక్షాన ప్రాతినిధ్యం చేసినట్లు యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ పి.జయకర్, శ్రీ బి.గోపీమూర్తిలు ఒక ప్రకటనలో తెలిపారు. సదరు విషయాలపై సిఈవో గారు స్పందిస్తూ ఆయా సెక్షన్స్ సూపరిండెంట్స్‌కి వెంటనే పి.ఎఫ్ లోన్స్ మరియు తుది చెల్లింపులల్లో జాప్యాన్ని పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.

ప్రాతినిధ్యం చేసిన వారిలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తిలు మరియు జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు అప్పారావులు ఉన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**భీమవరం :** యుటియఫ్ భీమవరం మండలశాఖ మండల విద్యాశాఖాధికారి కలిసి వివిధ సమస్యలపై జులై 17న వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా భీమవరం రూరల్ మండలంలోని ఉపాధ్యాయుల జీతం బిల్లునందు వచ్చిన పొరపాట్లు, రిటైర్ అయిన టీచర్స్‌కు సంబంధించి పిఆర్‌సి అరియర్స్, డెత్ టీచర్స్‌కు సంబంధించి పిఆర్‌సి అరియర్స్, జిఐఎస్ బిల్లులు మరియు రిటైర్మెంట్ అయ్యే టీచర్స్‌కు రిటైర్మెంట్ నోటీసులు వెంటనే ఇవ్వాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభి రామయ్య, మండలశాఖ అధ్యక్షుడు జి.అబ్రహం, ప్రధానకార్యదర్శి కె.శ్రీరామకృష్ణప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అక్కినపల్లి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

### మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



నగరపాలక సంస్థకు బదిలీపై అదనపు కమీషనర్ (జనరల్)గా విచ్చేసిన కె.శకుంతలకు జులై 29న యుటియఫ్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో మున్సిపల్ స్కూల్స్ పరిస్థితులు, ఉపాధ్యాయుల సమస్యలను ఈ సందర్భంగా నాయకులు ఏసిజికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "అమ్మఒడి" పథకం ద్వారా మున్సిపల్ స్కూల్‌లో విద్యార్థులు ఈ యేడాది అధిక సంఖ్యలో చేరారని, వారి సంఖ్యకనుగుణంగా తరగతి గదులు, ఉపాధ్యాయులు లేరని యుటియఫ్ నాయకులు వివరించారు. తక్షణం అదనపు తరగతుల నిర్మాణానికి ప్రభుత్వానికి నగర కమీషనర్ ద్వారా ప్రతిపాదన పంపించాలని కోరారు.

9 నెలల నుంచి పేరుకుపోయి ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ చెల్లించాలన్నారు. రిటైర్డ్ అయిన వారికి ఏళ్ళు గడిచినప్పటికీ వారికి రావాల్సిన గ్రూపు ఇన్సూరెన్స్ (జిఐఎస్) లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బిల్లులు, గత పిఆర్‌సి ఎరియర్స్ తక్షణం చెల్లించాలని కోరారు.

ఏసిజి శకుంతల స్పందిస్తూ సాధ్యమైన మేరకు పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీనిచ్చినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమం లో యుటియఫ్ కృష్ణా జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్, నగర ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాసరావు, అధ్యక్షులు సైదా సాహెబ్, కార్యదర్శి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా విద్యాశాఖాధికారితో చర్చలు



ఆగస్టు 1న జిల్లా విద్యాశాఖాధికారి యం.వి. రాజ్యలక్ష్మిని యుటిఎఫ్ కృష్ణా జిల్లా శాఖ కలిసి వివిధ సమస్యల పరిష్కారం కొరకు ప్రాతినిధ్యం చేయడం జరిగింది

జిల్లాలో జరుగుతున్న అక్రమ డిప్యుటేషన్‌లను వెంటనే రద్దు చేయాలని, 2.మెడికల్ రీయింబర్స్మెంట్ మంజూరులో జాప్యాన్ని నివారించాలి.త్వరితగతిన మంజూరు చేయాలని, 3.అన్ని కేడర్ల ప్రమోషన్ ప్యానెల్ లిస్టులు వెంటనే.విడుదల చేయాలని, 4.అవినీతి కి పాల్పడుతున్న రెడ్డిగూడెం,పామర్రు, జి.కొండూరు ఎంఇఓలపై చర్యలు తీసుకోవాలని, 5. 2018-19 అకడమిక్ సంవత్సరంలో పదవతరగతి విద్యార్థులకు ఆదివారాలు మరియు సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సిసిఎల్‌లు మంజూరు చేయాలని తదితర అంశాలపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జె.లెనిన్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ఎ. ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు డి.వెంకటేశ్వరరావు, పి.రవివరప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆగస్టిన్‌లు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### పాఠశాలల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా వర్క్ అడ్జస్ట్‌మెంట్ జరపాలి

మున్సిపల్ పాఠశాలల్లో జరుపుతున్న వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఆ పాఠశాలల్లో పిల్లలకు న్యాయం జరిగే విధంగా ఉండాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అన్నారు. నూతనంగా వచ్చిన డిఎంఏకు అభినందనలు తెలిపారు.

వర్క్అడ్జస్ట్‌మెంట్‌లో ఎదురవుతున్న అసంబద్ధతలను డిఎంఏ ప్రాతినిధ్యం చేశారు. వర్క్అడ్జస్ట్‌మెంట్ కౌన్సిలింగ్ అనేది యుఎల్‌బి స్థాయిలోనే జరపాల్సి ఉండగా అందరినీ పిలిచి ప్రాంతీయ సంచాలకుల కార్యాలయంలో జరుపుతామనడం సరికాదన్నారు. యుపి పాఠశాల మొత్తానికి సరిపోయినంత మంది టీచర్లను ఉంచి మిగిలిన వారిని మాత్రమే సర్దుబాటు చేయాలన్నారు.

హైస్కూల్స్‌లో తెలుగు, ఇంగ్లీషు మీడియం సెక్షన్‌లకు వేరు వేరుగా ఉపాధ్యాయులను కేటాయించాలని అందరినీ కలిపి ఒకటిగా కేటాయించడం తగదు అని సూచించడం జరిగింది.

డిఎంఏ సానుకూలంగా స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. డిఎంఏను కలిసిన వారిలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.డి.గౌస్, కె.నాగమల్లేశ్వరరావు వున్నారు.

### నగరపాలక సంస్థ పాఠశాలలను బలోపేతం చేయాలి

గుంటూరు నగరపాలక సంస్థ యాజమాన్యంలో నడుస్తున్న పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణ రావు, యుటియఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ అదనపు కమీషనర్ భాగ్యలక్ష్మిని కలిసి మెమోరాండం అందజేశారు.

జీతాలు, ఎరియర్ బిల్లులు చేయడానికి, తక్షణం గుమస్తాలను కేటాయించాలని, కార్పొరేషన్‌లో విద్యాశాఖాధికారిని నియమించా లని, ఎంసిఓలకు పూర్తిస్థాయిలో జాబ్‌చార్టు ఇవ్వాలని, అప్‌గ్రేడ్ చేయబడిన ప్రాథమికోన్నత పాఠశాలలకు జిల్లా విద్యాశాఖ నుండి గుర్తింపు తెప్పించాలని, పాఠశాలలు నష్టపోకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు వర్క్ అడ్జస్ట్‌మెంట్‌ను చేయాలని కోరారు.

ఏసిని కలిసిన వారిలో ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, యుటియఫ్

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎండి గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, కోశాధికారి ఎన్.వి.జగదీష్‌కుమార్, మున్సిపల్ నాయకులు కొండపల్లి వెంకటేశ్వరరావు, ఎం.చిన్నయ్య, బి.ప్రసాద్, ఎన్.వెంకటేశ్వరావు, బురాన్ అలి, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా

### పిల్లలవైపు ఆలోచించండి ! డిఇఓ పూల్ ఎస్‌జిటి టీచర్లను శాశ్వత ప్రాతిపదికన నియమించండి

జిల్లాలో అవసరమగు పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన టీచర్లను వర్క్అడ్జస్ట్‌మెంట్ పేరుతో నియమిస్తున్నారని దీంతో బోధన సజావుగా సాగడం లేదని ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతినే పరిస్థితి వుందని, కావున డిఇఓ పూల్ ఎస్‌జిటి టీచర్లను కూడా శాశ్వత ప్రాతిపదికన ఆయా స్కూళ్ళలో నియమించాలని జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.మస్తానయ్య, ఎన్.నవకోటేశ్వరరావు డిఇఓకి ప్రాతినిధ్యం చేశారు.

ఇటీవలి ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం రాష్ట్రం అంతటా అదనంగా డిఇఓ పూల్‌లో వున్న ఉపాధ్యాయులను శాశ్వత ప్రాతిపదికన సర్దుబాటు చేస్తున్నారని, ఈ జిల్లాలో కూడా డిఇఓ పూల్ ఉపాధ్యాయులను అందరినీ ఎస్‌జిటిలతో సహా వెంటనే సర్దుబాటు చేయాలని కోరారు. పిల్లలవైపు నుండి ఆలోచించి డిఇఓ కార్యాలయం తగు నిర్ణయం తీసుకొని డిఇఓ పూల్‌లో వున్న ఎస్‌జిటి టీచర్లను కూడా శాశ్వత ప్రాతిపదికన అవసరమగు స్కూళ్ళలో నియమించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. డిఇఓను కలిసినవారిలో రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.శ్రీహరి, రాష్ట్ర కౌన్సిలర్ డి.గోపాల్ తదితరులు వున్నారు.

## చిత్తూరు జిల్లా

### హెచ్ఆర్‌లపై అనుబంధ గెజిట్ విడుదల చేయాలి

యుటియఫ్ జిల్లాశాఖ పక్షాన జులై 16న జిల్లా కలెక్టర్‌ను పలు సమస్యలపై ప్రాతినిధ్యం చేశారు. పలమనేరు, పుంగనూరు, పుత్తూరు, నగరి పురపాలక పరిధిని గుర్తిస్తూ ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌లో చాలా గ్రామాలను పొందుపరచలేదని, ఆ గ్రామాలను చేరుస్తూ అనుబంధ గెజిట్ ఇవ్వాలని కోరారు. ప్రత్యేక డిఎస్‌సి నిర్వహించి ప్రాథమిక పాఠశాలలోని ఎస్‌జిటి పోస్టులను భర్తీ చేయాలని కోరినట్లు జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణ తెలియజేశార.

## కడప జిల్లా

### పిఎఫ్ ఫైనల్ పేమెంట్ వెంటనే చెల్లించాలి

జులై 2018 సం॥లో పెండింగ్‌లో ఉన్న పదవీ విరమణ పొందిన, మృతిచెందిన ఉపాధ్యాయుల జడ్‌పి పిఎఫ్ ఫైనల్ పేమెంట్ వెంటనే చెల్లించాలని, 2018-19 ఆర్థిక సం॥కు సంబంధించిన పిఎఫ్ స్లిప్పులను వెంటనే ఇవ్వాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ నాగిరెడ్డికి జులై 17న ప్రాతినిధ్యం చేయగా స్పష్టమైన హామీ ఇచ్చారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజ తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యస్.వి.సుబ్బరాజు, యస్.జాబీర్, జిల్లా కార్యదర్శులు పి.మహేష్ బాబు, దావుద్దీన్‌లు పాల్గొన్నారు.

### ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేయాలి



కడప ఆర్‌జెడిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకట కృష్ణారెడ్డికి యుటియఫ్ కడప జిల్లా నాయకులు అభినందనలు తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కోరగా ఆ దిశలో పనిచేస్తానని చెప్పారని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి.సుబ్బరాజు, షేక్ జాబీర్, రాష్ట్ర కౌన్సిలర్ గంగన్న, జిల్లా కార్యదర్శులు పి.మహేష్‌బాబు, వై.మస్తాన్‌రెడ్డి, వై.రవికుమార్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.వి.రమణ, నాగరాజు, సుజిత్‌కుమార్, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలి

మున్సిపల్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సబ్జెక్టు ఉపాధ్యాయ పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలనీ, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మున్సిపల్, కార్పొరేషన్ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలనీ యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వి.సుబ్బరాజు, షేక్ జాబీర్ డిమాండ్ చేశారు. జులై 23న కడప కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ ఆర్‌డిని కలిసి వినతి పత్రము సమర్పిస్తూ కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీ పాఠశాలల కేడర్ సంఖ్యలో ఉన్న తేడాలను సవరించాలనీ కోరారు. కేడర్ సంఖ్యను సవరించిన వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలనీ కోరారు. పని సర్దుబాటు ప్రక్రియను నిబంధనల ప్రకారం జరపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి రవీంద్రుడు, ప్రొద్దుటూరు మున్సిపల్‌శాఖ యుటియఫ్ అధ్యక్షుడు సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### అర్హులకు పదోన్నతులు కల్పించాలి

అర్హులకు పదోన్నతులు కల్పించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిఇఓ తాహెరా సుల్తానాను కె.సురేష్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్, సహాధ్యక్షులు ఎస్.ఎం.జయరాజు, కార్యవర్గ సభ్యులు కాంతారావులు కలిసి జులై 18న వినతిపత్రం అందజేశారు. పిఎస్ హెచ్ఎం పదోన్నతులకు ఎవరు అర్హులో తేల్చేందుకై డిఇఓ ఉన్నతాధికారులను వివరణ కోరడంతో కౌన్సిలింగ్ ఆగిపోయిందన్నారు. స్కూల్ అసిస్టెంట్, భాష, వ్యాయామ విద్య విషయంలోనూ ఇలాంటి సమస్యకే పాఠశాల విద్యా కమీషనర్ సరైన వివరణ ఇచ్చారని తెలిపారు. తత్సమాన పిఎస్ హెచ్ఎం పదోన్నతులకు కూడా ఇదే వివరణను వర్తింపజేసి, వెంటనే అర్హులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. డిఇఓ సానుకూలంగా స్పందిస్తూ బహుశా రేపే సానుకూల వివరణ రావచ్చని, త్వరలో పదోన్నతులు జరుగుతాయని తెలిపారు.

## ఆర్థిక సహాయం



చేజర్ల : యుటియఫ్ మూల సూత్రాలైన అధ్యయనం, అధ్యాపనం మరియు సామాజికస్పృలో భాగంగా చేజర్ల మండలం, పుట్టుపల్లి గ్రామంలో పెన్నానది ఒడ్డున నివశిస్తున్న శీనయ్య, కృష్ణ వేణి దంపతులు మరియు వారి కవల పిల్లలకు అవసరమైన రూ.15000/-లు విలువైన వస్తువులు, రూ.1000/- ఆర్థిక సహాయం యుటియఫ్ చేజర్ల మండల శాఖ తరపున అందజేయడం జరిగింది. భవిష్యత్‌లో కూడా వారికి అవసరమైన వస్తువులను అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మాదాల రవిబాబు మాట్లాడుతూ సామాజిక స్పృహలో యుటియఫ్ చేజర్ల మండల ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందుంటారు. వీరికి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ చేజర్ల మండల అధ్యక్షులు ఎ.సుబ్రహ్మణ్యం, ప్రధానకార్యదర్శి ఆర్.వెంకటకృష్ణా రెడ్డి, కోశాధికారి ఎన్.భుజ్జయ్య, కార్యకర్తలు నరహరి, శ్రీను, సాధిక్, హనుమాన్బఆబు, రాజేష్, మస్తాన్‌భాష, కె.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొంపెల్ల మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

సీనియర్ నాయకులు కొంపెల్ల సూర్యనారాయణ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి అన్నారు. జులై 21వ తేదీన అమలాపురం ఎంప్లాయీస్ హోమ్‌నందు జరిగిన కొంపెల్ల సంస్మరణ సభలో ఆమె మాట్లాడారు. జిల్లా సహాధ్యక్షురాలు యం.విజయగౌరి అధ్యక్షత వహించిన ఈ సభలో రాష్ట్ర బాధ్యులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, జి.ప్రభాకరవర్మ, జిల్లా బాధ్యులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. జులై 12వ తేదీన సీనియర్ నాయకులు కొంపెల్ల సూర్యనారాయణ అమలాపురం మండలం భట్నవిల్లి గ్రామంలో మరణించారు. జిల్లా బాధ్యులు టి.కామేశ్వర రావు, పెంకే వెంకటేశ్వరరావు, బి.ఎన్.వెంకటేశ్వరరావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. జులై 13వ తేదీన జరిగిన అంత్యక్రియలకు ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు, పి.పుల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ హాజరైనారు. యుటియఫ్ ఉద్యమానికి ఎనలేని సేవలు అందించిన కొంపెల్ల రిటైరైన తరువాత అనేక ప్రజా సంఘాలతో పనిచేశారు. వారి మృతికి యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఘనమైన నివాళులర్పిస్తోంది.

## ప్రభుత్వ ఉత్తర్వులు

**1.** విద్యార్థులకు 3 జతల యూనిఫాం పంపిణీపై ఉత్తర్వులు
ఇఎస్ఇ02-17030/3/2019-పిఎస్-1 సిఎస్ఇ; తేది.05.07.2019

**2.** డిఎస్ఇ 2008 హామీపత్రాల ఉపాధ్యాయులకు నోషనల్ సీనియార్టీ మరియు ఆర్థిక లాభం గురించి ఉత్తర్వులు
ఆర్‌సి నం.294/ఇఎస్‌టిటి-111/2018 సిఎస్ఇ; తేది.11.07.2019

**3.** ఏపి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల ఉన్నత చదువులకై నిరభ్యంతర పత్రం ఇచ్చే అధికారం బదలాయింపు ఉత్తర్వులు
ఆర్‌సి నం.983/ఏపిఎంఎస్/2018 సిఎస్ఇ;తేది. 13.07.2019

**4.** మధ్యాహ్న భోజన పథకంలో కందిపప్పు స్థానికంగా సమకూర్చుకోవాలి.
ఆర్‌సి నం.ఇఎస్ఇ02-27021/25/2019- ఎమ్‌డిఎం, సిఎస్; తేది.13.07.2019

**5.** మున్సిపల్ పాఠశాలలో ఉపాధ్యాయుల పని సర్దుబాటుపై ఉత్తర్వులు
ఆర్‌ఓసి నం.11021/102/2019/జె1 డిఎంఏ; తేది. 16.07.2019

**6.** పెన్షనర్లకు మధ్యంతర భృతి ఉత్తర్వులు
జిఓ ఎంఎస్ నం.61 ఆర్థిక; తేది.18.07.2019

**7.** రెండుసార్లు పదోన్నతిని నిరాకరిస్తే శాశ్వతంగా పదోన్నతి కోల్పోవుట
ఆర్‌సి నం.2237/ఇఎస్‌టిటి-4/2017 సిఎస్ఇ; తేది. 19.07.2019.

**8.** మున్సిపల్ ఉపాధ్యాయుల వేతనాల హెడ్ ఆఫ్ అక్కౌంట్ మార్పు
ఆర్‌సి నం.2237/ఇఎస్‌టిటి-4/2017 సిఎస్ఇ; 19.07.2019

**9.** ప్రత్యేక విద్య స్కూల్ అసిస్టెంట్ పదోన్నతుల అర్హతపై వివరణ ఉత్తర్వులు
ఆర్‌సి నం.13025/56/2019-ఇఎస్‌టి-3 సిఎస్ఇ; తేది. 19.07.2019

**10.** ప్రత్యేక విద్య స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పాఠశాలలకు కేటాయింపు
ఇఎస్ఇ02-34/149/2019 సిఎస్ఇ

**11.** డిఇఓ పూల్‌లో ఉన్న ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ నిర్వహణ, మార్గదర్శకాలు
ఆర్‌సి నం.13/బి/2019-ఇఎస్‌టిటి-3-సిఎస్ఇ; తేది.26.07.2019

**12.** పెన్షనర్లకు ఐ.ఆర్., డి.ఆర్. వర్తింపుపై వివరణ ఉత్తర్వులు
సంఖ్య మెమో నం.డి4/1380/2019 డిటిఏ; తేది.26.07.2019

**13.** ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉన్నత విద్యా సంస్థలో ప్రవేశానికి 10% రిజర్వేషన్లు వర్తింపుపై మార్గదర్శకాలు
జిఓ ఎంఎస్ నం.60 బిసి వెల్ఫేర్ డిపార్టుమెంట్; తేది.27.07.2019

**14.** ఉపాధ్యాయుల పని సర్దుబాటుపై మార్గదర్శకాలు
ఆర్‌సి నం.13/15/2019-ఇఎస్‌టి-3-సిఎస్ఇ; తేది.05.08.2019

**15.** హెచ్ఎం; ఎస్ఏ కేడర్‌కు నెలవారీ పదోన్నతులు
ఆర్‌సి నం.13021/7/2019-ఇఎస్‌టి-3-సిఎస్ఇ; తేది.05.08.2019

**16.** 2019-20 సం॥లో 6 నుండి 8 తరగతి వరకు ఆంగ్ల మాధ్యమం ప్రారంభంపై వివరణ ఉత్తర్వులు
ఫైల్ నం.ఇఎస్ఇ02-180206/4/2019- సిఎస్ఇ; తేది.05.08.2019

# జిల్లాలలో జరిగిన సమావేశాలు


గుంటూరులో


అనంతపురంలో


చిత్తూరులో


కర్నూలులో


విజయనగరంలో 'అమ్మఒడి'పై జిల్లా స్థాయి సమావేశం


విజయనగరం జిల్లా మధ్యంతర కౌన్సిల్


విజయనగరంలో పాఠశాలల సందర్శన


కడపలో ముఖ్య కార్యకర్తల సమావేశం



శ్రీ యరమాటి సాయిరామ్, వేట్లపాలెం, సామర్లకోట (మం) తూర్పుగోదావరి జిల్లా. ఉద్యోగ విరమణ సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి రూ.2000/- విరాళం


శ్రీ యం.మల్లిఖార్జునరావు, సీతానగరం (మం) తూర్పుగోదావరి జిల్లా. ఉద్యోగ విరమణ సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి రూ.2000/- విరాళం


శ్రీ తురగా సూర్యనారాయణ మూర్తి, దివిలి పెద్దాపురం (మం), తూర్పుగోదావరి జిల్లా. ఉద్యోగ విరమణ సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి రూ.2000/- విరాళం


RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub: 08/08/2019 Dt. of Posting 11,12/08/2019 No.of Pages : 36 Licence No. D/VJ/159/2018-20

# వివిధ జిల్లాల సమస్యలపై ప్రాతినిధ్యాలు


పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌తో



కడప జిల్లా సిఇఓతో పిఎఫ్ సమస్యలపై



కర్నూలు డిఇఓతో


నెల్లూరులో


విశాఖ డిఇఓతో


అనంతపురంలో


గుంటూరు మున్సిపల్ అధికారులతో


తూర్పుగోదావరి జిల్లా సిఇఓ కు ధర్నా నోటీస్


నెల్లూరు జిల్లా స్కూల్స్ పర్యటనలో పి.బాబురెడ్డి

To

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao